



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 25 మార్చి 2024 | హైదరాబాద్






సంపుటి 17 | సంచిక 150

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


ఆనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం శుద్ధ పౌర్ణమి ఉ.11.37, ఉత్తరా ఉ.10.05 వ్యర్జం రా.7.17 నుంచి 9.03 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం మ.12.32 నుంచి 1.20 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.43 వరకు

# రాష్ట్రపతిపై సుప్రీంకోర్టుకు

# సుప్రీంలో కేరళ సర్కార్ పిటిషన్

- కేరళ సర్కార్ సంచలన నిర్ణయం
- సభ ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి పరిశీలనకు పంపిన గవర్నర్
- కారణాలు లేకుండా బిల్లులను రాష్ట్రపతి జాప్యం చేస్తున్నారని ఆరోపణలు
- పలు బిల్లులను నిలుపుదల చేయడంపై విజయన్ సర్కార్ అభ్యంతరం
- కేంద్ర-రాష్ట్ర సంబంధాలతో ముడి పడక పోయినా రాజ్యాంగ విరుద్ధ చర్యలు

కేరళ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. బిల్లులను ఆమోదించకుండా జాప్యం చేస్తున్నారంటూ పినరయి విజయన్ సర్కార్ ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ క్రమంలో గవర్నర్ అరిఫ్ మహ్మద్ఖాన్, రాష్ట్రపతి ముర్ముపై సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను ఆమోదించకుండా తమ వద్ద పెట్టుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని అందులో ప్రస్తావించారు. ఇది ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధ చర్యగా ప్రకటించాలని అందులో కోరింది.



6లో

# ద్విముఖ వ్యూహం

- ప్రచార వ్యూహాలకు పదును
- బీఆర్ఎస్ విధానాలను మరోసారి ఎండగట్టడానికి ముఖ్యమంత్రి కసరత్తు
- కొత్త అస్త్రాలతో కేసిఆర్ టార్గెట్‌గా ఎన్నికల్లో ఎదురు దాడికి సన్నద్ధం
- బిజెపిపై విమర్శనాస్త్రాలు సంధించనున్న కాంగ్రెస్ జాతీయ నేతలు
- ఆ దిశగానే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారానికి రేవంత్ రెడ్డి సమాయత్తం



3లో

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ కన్నా భారత రాష్ట్ర సమితి పార్టీపై అస్త్రాలు ఎక్కుపెట్టే దిశగా ముఖ్యమంత్రి మరియు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా రేవంత్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హోదాలో కేసీఆర్ విధానాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజల మెప్పుని పొందారు. అదే ఒరవడిని కొనసాగించే దిశగా ముఖ్యమంత్రి ఇప్పటికే సమాలోచనలు జరిపారు.

## రాంలీలా మైదాన్‌లో ఇండియా కూటమి ర్యాలీ



- కేజ్రీవాల్‌కు మద్దతుగా నిలవనున్న నేతలు
- ఇండియా కూటమి ప్రతిపక్షాల ఐక్యత, బలాన్ని ప్రదర్శించే లక్ష్యం
- మార్చి 31న 'మహా ర్యాలీ' నిర్వహిస్తామని ఢిల్లీ మంత్రి గోపాల్ రాయ్ ప్రకటన

వివరాలు-6లో

## సికింద్రాబాద్ ఎంపీ సీటు ఏ పార్టీది?

- కిషన్‌రెడ్డి ఓడిపోతే మరో ఉప ఎన్నిక ఖాయం
- ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్న పద్మారావు, దానం నాగేందర్‌లు
- ఇద్దరిలో ఎవరు గెలిచినా మరో ఉప ఎన్నిక ఖాయం

వివరాలు-6లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# ప్రసారాలు కుట్రపూరితం

- అసత్యాలను ప్రచారం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన యూట్యూబ్ ఛానళ్లు కొన్ని, ఎలాంటి ఆధారాలు లేకుండా అడ్డగోలుగా, అసత్యాలను పదేపదే ప్రసారం చేస్తున్నాయనీ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఇలాంటి యూట్యూబ్ ఛానళ్లపైన కఠినమైన న్యాయపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.



3లో

## సాక్షిపై పురందేశ్వరి పరువు నష్టం నోటీసులు




2లో

- విశాఖ తీరంలో డ్రగ్స్ కంటైనర్ కలకలం
- సంధ్యా ఎక్స్‌పోర్ట్స్‌తో తమకు సంబంధం లేదన్న పురందేశ్వరి
- సాక్షి మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం
- రూ.20 కోట్లకు పరువునష్టం దావా వేస్తున్నమన్న బిజెపి అధినేత్రి

# 27 నుంచి చంద్రబాబు 'ప్రజాగళం'

- రోజుకు 3 నుంచి 4 నియోజకవర్గాల్లో సభలు, రోడ్ షోలు
- ఇతర రాష్ట్రాలతో పోటీ పడేలా ఏపీని అభివృద్ధి చేస్తామని సంకేతాలు
- టీడీపీ - బీజేపీ - జనసేన కూటమిదే కచ్చితంగా విజయమన్న జనసేనాని

ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ప్రధాన పార్టీలన్నీ ప్రచార ప్రణాళికలు ముమ్మరం చేశాయి. టీడీపీ అధినేత చంద్రబాబు 27 నుంచి 'ప్రజాగళం' పేరిట ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.



7లో

## అంతా ఇంతే!



రాజకీయ నాయకులకు అప్పుడే హోలీ వచ్చేసింది

# జనం మనసు గెలిచేందుకే మంగళగిరిలో పోటీ



2లో

- అవకాశమిస్తే అభివృద్ధికి కేరాఫ్‌గా మార్చి చూపిస్తా
- ముఖ్యమంత్రి ఇంటి సమీపంలోనే గంజాయి ముఠాలు
- తాడేపల్లి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్

## ఎన్నాళ్లీ వెట్టి చాకిరి



- కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

వివరాలు-6లో

## టీడీపీతోనే మాదిగల సంక్షేమం



2లో

- తెలుగుదేశం పార్టీతో మాదిగలది శాశ్వత బంధం
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
- ఉండవల్లిలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ భేటీ



## యువత రాజకీయాల్లోకి రావాలి : పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : స్వచ్ఛ రాజకీయాల కోసం యువత రాజకీయాల్లోకి రావాలని, రానున్న ఎన్నికల్లో గుంటూరు జిల్లా పరిధిలో ఎంపి అభ్యర్థితో పాటు 7 శాసనసభ సెగ్మెంట్ల అభ్యర్థుల గెలుపు కోసం తెలుగుయువత సైనికుల మాదిరిగా శ్రమించి చారిత్రక విజయం దిశగా అడుగులు వేయాలని గుంటూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి పిలుపునిచ్చారు. గుంటూరు పార్లమెంట్ టిడిపి జనసేన బిజెపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారితో గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో మీట్ గ్రీట్ పేరుతో జిల్లా స్థాయిలో తెలుగుయువత ఆత్మీయ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ గారు,గుంటూరు పశ్చిమ టిడిపి జనసేన బిజెపి అభ్యర్థి గళ్ళా (పిడుగురాళ్ల) మాధవి గారు,కోవెలమూడి రవీంద్ర (నాని) గారు ముఖ్య అతిధులుగా హాజరయ్యి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాల పైన తెలుగుయువత కు దిశానిర్దేశం చేశారు. అనంతరం మాజి ఎంపి జయదేవ్ గల్లా జన్మదినం సందర్భంగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఏర్పాటు చేసిన కేకును గుంటూరు పార్లమెంట్ టిడిపి జనసేన బిజెపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కట్ చేసి జయదేవ్ గల్లా కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# టీడీపీతోనే మాదిగల సంక్షేమం

● తెలుగుదేశం పార్టీతో మాదిగలది శాశ్వత బంధం ● టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ● ఉండవల్లిలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ భేటీ ● మాదిగల సమస్యలపై చర్చ ● ఎన్డీయేకు మద్దతు ప్రకటించిన మంద కృష్ణ మాదిగ ● దళితులకు వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన పథకాలు తిరిగి ప్రారంభించాలని కోరిన మందకృష్ణ



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీతో మాదిగలది శాశ్వత బంధం అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మాదిగ వర్గ ప్రజల అభ్యున్నతికి మొదటి నుంచీ పనిచేసిన పార్టీ తెలుగుదేశం అని చంద్రబాబు అన్నారు. తెలుగుదేశం విజయంలో మాదిగలు కీలక పాత్ర పోషించాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆదివారం ఉండవల్లిలో టీడీపీ అధినేతతో మందకృష్ణ మాదిగ, ఎంఆర్పిఎస్ నేతలు భేటీ అయ్యారు. చంద్రబాబు నాయుడుకు పలు అంశాలపై వినతిపత్రం ఇచ్చారు. రేపు కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్ట మొదటి సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేయాలని మందకృష్ణ కోరారు. రాజ్యాంగ బద్ధ సంస్థల్లో మాదిగ వర్గానికి తగు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అలాగే అన్ని కార్పొరేషన్ లలో, నామినేటెడ్ పదవుల్లో మాదిగ వర్గానికి పెద్ద ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం ఎస్సీలకు రద్దు చేసిన అన్ని పథకాలు తిరిగి ప్రారంభించాలని విన్నవించారు. ఎన్డీయేకు తమ మద్దతు ఉంటుందని మంద కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ 40 ఏళ్లుగా పార్టీని మాదిగ సామాజికవర్గం ఆదరిస్తోందని అన్నారు. అలాంటి మాదిగ వర్గాన్ని పైకి తెచ్చేందుకు తాను ఎప్పుడూ ప్రాధాన్యం ఇస్తానని చెప్పారు. తెలుగుదేశం గెలుపు మాదిగల గెలుపు అవుతుందని అన్నారు. ప్రభుత్వంపై తెలుగు దేశం ఎంత గట్టిగా పోరాడుతుందో అంతకంటే గట్టిగా ఎంఆర్పిఎస్ పోరాటం చేస్తోందని అన్నారు. మాదిగ సామాజికవర్గాన్ని అధికారంలో భాగస్వాములు చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాదిగ సమస్యలపై చంద్రబాబుతో మందకృష్ణ ప్రత్యేకంగా చర్చించారు. అధికారంలోకి వచ్చిన తరవాత మాదిగ వర్గానికి న్యాయంచేయాలని కోరారు. దళితులపై వైసీపీ ప్రభుత్వ దమనకాండను ఎదుర్కోవడంలో మందకృష్ణ చేస్తున్న పోరాటాన్ని చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు.

# జనం మనసు గెలిచేందుకే మంగళగిరిలో పోటీ

● అవకాశమిస్తే అభివృద్ధికి కేరాఫ్‌గా మార్చి చూపిస్తా ● ముఖ్యమంత్రి ఇంటి సమీపంలోనే గంజాయి ముఠాలు
● తాడేపల్లి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : గత ఎన్నికల సమయంలో 21రోజుల ముందు మంగళగిరిలో పోటీచేసి ఓడిపోయా, ఇక్కడి ప్రజల మనసులను గెలవాలనే ఉద్దేశంతోనే ఓడినా నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని సేవలందిస్తున్నానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి వజ్ర రెసిడెన్సీ వాసులతో యువనేత ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... అయిదేళ్లుగా సొంతగా 29సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నా. తనను గెలిపిస్తే మంగళగిరిని అభివృద్ధి, సంక్షేమం పేరు చెబితే మంగళగిరి గుర్తుకువచ్చేలా పనిచేస్తా. అయిదేళ్లలో ప్రణాళికాబద్ధంగా కృషిచేసి అన్ని సమస్యలను పరిష్కరిస్తా. అవాంతరాలు సృష్టించడం ద్వారా పోలింగ్ ప్రక్రియను జాప్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నారు. మంగళగిరి ప్రజలు అప్రమత్తంగా ఉండి ఈ ఎన్నికల్లో ఓర్పు, సహనంతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.

వందరోజుల్లో గంజాయి ముఠాలకు చెక్ : ముఖ్యమంత్రి ఇంటి సమీపంలో గంజాయి ముఠాలు పేట్రేగిపోతున్నా స్పందన లేదు. ఒక వ్యక్తి హత్యకుకూడా గురయ్యాడు. తాడేపల్లి ఎన్టీఆర్ కట్ట వద్ద ఓతల్లి తమ బిడ్డలు గంజాయికి బానిసలయ్యారని తెలిపింది. యువగళం పాదయాత్ర సందర్భంగా చిత్తూరుజిల్లా చంద్రగిరిలో కూడా ఓ తల్లి తమ బిడ్డ గంజాయి బానిసగా మారారని చెప్పింది. గంజాయి కారణంగా ఒక తరం నాశనమవుతుంది. అందుకే అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో గంజాయిని సమూలంగా నిర్మూలించాలని నిర్ణయించాం. చంద్రబాబుగారు సిఎంగా ఉన్నపుడు పత్రికల్లో ప్రతిరోజూ పరిశ్రమలు వస్తున్నట్లు వార్తలు వచ్చేవి. జగన్ ప్రభుత్వం వచ్చాక మర్డర్లు, డ్రగ్స్,గంజాయి, ఆత్మహత్యల వార్తలు వస్తున్నాయి. ఈ పరిస్థితిని సమూలంగా మార్చేసి రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడతాం.

కరకట్ట కమల్ సినీ హీరోలను మించిపోయారు : మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే నటించడంలో బాలయ్య, పవన్ లను మించిపోయారు. అందుకే ఆయనకు కరకట్ట కమలహాసన్ అని పేరుపెట్టా. ఆరునెలల క్రితం జగన్ మంగళగిరి అభివృద్ధికి నిధులు ఇవ్వలేదు, ఇళ్లు కట్టలేదు, అందుకే రాజీనామా చేస్తున్నానని చెప్పారు. ప్యాకేజి కుదరగానే మళ్లీ నటన మొదలుపెట్టారు. పదేళ్లుగా మంగళగిరిలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు. కృష్ణానది పక్కనే ఉన్నా ఇక్కడి ప్రజలకు తాగునీరు లేకపోవడం సిగ్గుచేటు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో డ్రైనేజీలు లేక మూసీకాల్వల్లా తయారవుతున్నాయి. తాను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత రాబోయే 20సంవత్సరాలకు సరిపడా ప్రణాళికలను సిద్ధంచేసి తాగునీరు, భూగర్భ డ్రైనేజి, పార్కులు, రోడ్లు, శ్మశానవాటికలను నిర్మిస్తాం. బ్లాక్ డెవలప్ మెంట్ మోడల్ తో అభివృద్ధి పనులు చేపడతాం. అందరితో చర్చించి మంగళగిరి,తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పై సముచితమైన నిర్ణయం తీసుకుంటాం. తాడేపల్లి మున్సిపాలిటీలో విపరీతంగా మోపిన పన్నుల భారాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటాం. 30వేలకు పైగా ఉన్న స్వర్ణకారుల ఉపాధి కల్పించేందుకు ఈ ప్రాంతంలో ప్రత్యేక సెజ్ ఏర్పాటుచేసి గోల్డెన్ హబ్ గా తీర్చిదిద్దుతాం. అధునాతన డిజైన్లకు అవసరమైన శిక్షణ, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి చేనేతలను చేయూతనిస్తాం. ఆటోనగర్ లో పరిశ్రమలు రప్పించి ఉద్యోగావకాశాలు కల్పిస్తాం.

కేవలం డబ్బు కోసమే అయితే తనకు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం లేదని లోకేష్ చెప్పారు. స్టాన్ ఫోర్డ్ లో చదివిన నేను వరల్డ్ బ్యాంకులో ఉద్యోగం చేశా. హెరిటేజ్ ఈడి గా వ్యవహరించిన సమయంలో 600కోట్లు ఉన్న టర్నోవర్ ను 1500 కోట్లకు పెంచాను. అనునిత్యం రాష్ట్రం కోసం తపన పడే చంద్రబాబు గారికి తప్పుడు ఆరోపణలకు 53రోజులు జైలులో పెట్టారు. రాష్ట్రానికి పరిశ్రమలు, ఉద్యోగాలు తేవడమే ఆయన చేసిన తప్పా? ఆ సమయంలో మనకు రాజకీయాలు అవసరమా అని బ్రాహ్మణి అడిగింది. అయితే చంద్రబాబు అరెస్టు తర్వాత ప్రపంచవ్యాప్తంగా వచ్చిన స్పందన చూశాక ప్రజలు మా వెంటే ఉన్నారని అర్థమైంది. జైలుకెళ్లినా 5కోట్ల మంది ప్రజల బలమే ఆయనకు, మాకు కొండంత ధైర్యాన్నిచ్చింది.

రాక్షసపాలన వల్లే మంగళగిరి ప్రాంతం నాశనం : వైసిపి రాక్షస పాలన వల్లే మంగళగిరి ప్రాంతం నాశనమైందని మంగళగిరి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తంచేశారు. విధ్వంసక పాలన కారణంగా ఒకతరం దెబ్బతింది, బిడ్డల భవిష్యత్తు ఛిద్రమైంది. 2014లో రాష్ట్రవిభజన సమయంలో రాష్ట్రభవిష్యత్తు కోసం పవన్ కళ్యాణ్ చంద్రబాబును బలపర్చారు. చంద్రబాబుపై నమ్మకంతోనే రైతులు 32వేల ఎకరాలు త్యాగంచేశారు. రేయింబవళ్లు శ్రమించి వివిధ దేశాల్లో పర్యటించి రాష్ట్రానికి పరిశ్రమలు రప్పించారు. ఒక్క ఛాన్స్ పేరుతో జగన్ నట్టేట ముంచారు. 5ఏళ్ల పాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లిపోయింది. భావితరాల భవిష్యత్తు కోసమే లోకేష్ ఆరాటపడుతున్నారు. ఎన్నికల సమయంలో ఓట్లకోసం కాకుండా సమస్యలు తెలుసుకోవడానికి వచ్చారు, ఇలాంటి నాయకులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని శ్రీనివాసరావు అన్నారు.

సమస్యలపై అపార్ట్ మెంట్ వాసుల విన్నపాలు : వజ్ర అపార్ట్ మెంట్ వాసులు సమస్యలను చెబుతూ.... రోడ్డుకన్నా తమ అపార్ట్ మెంటు 2అడుగుల దిగువన ఉండటంవల్ల మురుగునీటి ప్రత్యేకంగా మోటార్లు ఏర్పాటుచేసి సంప్ కు పంపాల్సి వస్తోంది. దీనివల్ల ప్రతినెలా అపార్ట్ మెంట్ వాసులపై రూ.15వేల అదనపు భారం పడుతోందన్నారు. సంప్ కారణంగా దోమల బెడద కూడా ఎక్కువగానే ఉందన్నారు. పిల్లలు ఆడుకోవడానికి సరైన ప్లేగ్రౌండ్ లేదు, శ్మశాన వాటిక సమీపంలో లేదు. తాడేపల్లిలో రైతుబజారు లేకపోవడం వల్ల కూరగాయల కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సివస్తోంది. మణిపాల్ హాస్పటల్ వద్ద బస్టాప్ సౌకర్యం కల్పించాలి. వేసవికాలం రావడంతో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది, ట్యాంకర్ ఏర్పాటుచేయాలి. సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేయాలి. మంగళగిరిలో ఐటి కారిడార్ ఏర్పాటుచేసి ఉద్యోగావకాశాలు కల్పించాలి. మాజీ సైనికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి. గతంలో రూ.వెయ్యి ఉన్న ఇళ్లకు ఇప్పుడు 6,500 ఇంటిపన్ను వస్తోంది, విజయవాడలో కూడా ఇంత భారీగా పన్నులులేవు. పన్నులు తగ్గించాలని కోరారు. రెండునెలల్లో అధికారంలోకి వచ్చాక అన్ని సమస్యలు పరిష్కరిస్తా, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని లోకేష్ కోరారు.

## సాక్షిపై పురందేశ్వరి పరువు నష్టం నోటీసులు



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదివారం సాక్షి పత్రికకు పరువు నష్టం దావా నోటీసులు పంపించారు. ఆధార రహిత వార్తలు ప్రచురించారని రూ.20కోట్లకు పరువు నష్టం దావా వేయనున్నట్టు నోటీసులో పేర్కొన్నారు. సంధ్య ఎక్స్‌పోర్ట్స్‌లో తాము భాగస్వాములన్న వార్తపై పురందేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె తరపు న్యాయవాది సతీష్ సాక్షి యాజమాన్యానికి నోటీసులు పంపారు.

## బీజేపీలో చేరిన వైసీపీ ఎమ్మెల్యే వరప్రసాద్




విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీకి మరో షాక్ తగిలింది. తిరుపతి జిల్లా గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ బీజేపీలో చేరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ థావడే సమక్షంలో ఆయన కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ ఎన్నికల్లో వరప్రసాద్‌కు వైసీపీ టికెట్ నిరాకరించింది. ఆయన స్థానంలో మేరిగ మురళీధర్‌కు అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో వరప్రసాద్ బీజేపీలో చేరారు. 2014 ఎన్నికల్లో తిరుపతి లోక్‌సభ స్థానం నుంచి ఆయన విజయం సాధించారు. 2019లో గూడూరు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. బీజేపీలో చేరిన అనంతరం వరప్రసాద్ మాట్లాడారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం ప్రధాని నరేంద్ర మోడీ కే సాధ్యమన్నారు. ఆయన సారథ్యంలో పనిచేయడం సంతోషంగా ఉందని చెప్పారు. మరోసారి తిరుపతి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో తిరుపతి లోక్‌సభ స్థానం నుంచి వరప్రసాద్ పోటీ చేసే అవకాశముంది.

## కాంగ్రెస్ గూటికి చింతలపూడి ఎమ్మెల్యే



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : మరో ఎమ్మెల్యే వైసీపీని వీడారు. ఏలూరు జిల్లా చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా ఆదివారం వైసీపీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో పీసీసీ అధ్యక్షు రాలు షర్మిల కాంగ్రెస్ కండువా కప్పి ఎలీజాను పార్టీలోకి ఆహ్వానించారు. ఆదివారం ఉదయం తిరుపతి జిల్లా గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ బీజేపీ లో చేరిన విషయం తెలిసిందే. సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన ఎలీజాకు టికెట్ దక్కకపోవడంతో గత కొంతకాలంగా పార్టీపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. చింతలపూడి అభ్యర్థిగా కంభం విజయరాజును ఆ పార్టీ అధినేత జగన్ ప్రకటించారు. దీంతో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

# మైనారిటీ సోదరులను గుండెల్లో పెట్టుకుంటాం

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ ఐదేళ్ల పాలనలో ఏనాడూ మైనార్టీలపై దాడులు జరగలేదు, వారి సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేశాం, మైనార్టీలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. మైనార్టీల విషయంలో వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో యువనేత లోకేష్ సమక్షంలో 115 కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటిగా మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్న విషయాన్ని ముస్లిం సోదరులంతా గుర్తించాలన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఏనాడూ మైనారిటీలపై దాడులు జరలేదన్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటుచేసి పేద ముస్లింలను ఆదుకుంటామని చెప్పారు. మంగళగిరి 13వ వార్డు ఇస్లాంపేటకు చెందిన 50 కుటుంబాలు మాజీ కౌన్సిలర్ వైసిపి నేత షేక్ బీబీ జాన్ , వైసిపి సీనియర్ నేత షేక్ మహబూబ్, షేక్ తాజుద్దీన్, షేక్ షబ్బీర్, షేక్ బాబా, షేక్ జానీ బాషా, షేక్ అలీ బాషా నేతృత్వంలో టిడిపిలో చేరాయి. అదేవిధంగా ఖాజా గ్రామానికి చెందిన కుక్కమళ్ళ సాంబయ్య ఆధ్వర్యంలో 20 కుటుంబాలు, చినకాకాని గ్రామానికి చెందిన గండికోట శివ శంకర రావు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు, బళ్ళా విజయ్ బాబు, కుక్కమళ్ళ మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో 10 కుటుంబాలు, టిడిపి గ్రామ అధ్యక్షుడు గుమ్మా హరిబాబు ఆధ్వర్యంలో 15 కుటుంబాలు పార్టీలో చేరాయి. వారందరికీ లోకేష్ పసుపుకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

IIFL FINANCE
CIN: L67100MH1995PLC093797
Regd. Office: IIFL House, Sun Infotech Park, Road No. 16V, Plot No.B-23, Thane Industrial Area, Wagle Estate, Thane - 400604
Tel: (91-22) 41035000 • Fax: (91-22) 25806654
E-mail: reach@iifl.com • Website: www.iifl.com

బంగారు ఆభరణాల వేలం యొక్క పబ్లిక్ నోటీసు

మేము, IIFL ఫైనాన్స్ లిమిటెడ్ ("IIFL") డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారు ఆభరణాలను వేలం వేస్తున్నామని, వారి రుణాలను క్రమబద్ధీకరించడం లేదా నమోదిత వేలం నోటీసులు మరియు పునరావృత రిమైండర్ల ద్వారా వారికి తెలియజేయబడినప్పటికీ బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించడం వంటివి చేయలేదని, సంబంధిత రుణగ్రహీతలందరికీ నిర్దిష్టంగా మరియు సాధారణ ప్రజలకు తెలియజేయబడుతోంది. క్రింది ఋణఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం ఆన్‌లైన్ ద్వారా ఇ-ప్రొక్యూర్మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ వారి ఆన్‌లైన్ వేలం ప్లాట్‌ఫారమ్ https://egold.auctiontiger.netలో 26.03.2024 న నిర్వహించబడుతుంది. వేదిక లేదా తేదీలో మార్పు (ఏదైనా ఉంటే) వేలం కేంద్రంలో ప్రదర్శించబడుతుంది. ఏ కారణం చేతనైనా ఇక్కడ పేర్కొన్న తేదీలో ఇ-వేలం నిర్వహించలేకపోతే లేదా అదే రోజున వేలం పూర్తి కాకపోతే, వేలం ప్లాట్‌ఫారమ్‌లో మరియు/ లేదా వేలం కేంద్రంలో అదే నిబంధనలు మరియు షరతులపై సంబంధిత జిల్లాలోని సంబంధిత తాలూకాలలో తదుపరి ఏదైనా తేదీలో ఈ వేలాన్ని నిర్వహించే లేదా కొనసాగించే హక్కు IIFLకి ఉంది. మిగిలిన వస్తువులను సంబంధిత జిల్లాలోని సంబంధిత తాలూకాలలో ఉన్న వేలం వేదిక మరియు/లేదా వేలం కేంద్రంలో వివరాలను ప్రదర్శించిన తర్వాత తదుపరి పనిదినాలలో వేలం వేయబడుతుంది. కస్టమర్ మరణించినట్లయితే, వేలానికి సంబంధించిన అన్ని షరతులు నామినీ/చట్టపరమైన వారసుడికి వర్తిస్తాయి.

**Branch Name: MEDAK-MEDAK GL. Gold Loan A/C No.:** GL22812297, GL26891661.
**Branch Name: NARSAPUR-NARSAPUR GL. Gold Loan A/C No.:** GL24545484, GL24979323, GL26269598, GL26475766, GL26978906, GL26997694, GL27147763, GL27147810.
**Branch Name: RAMAYAMPET-SIDDIPET GL. Gold Loan A/C No.:** GL19579070, GL19893114, GL19974811, GL20116496, GL20402587, GL21704095, GL21777340, GL21999844, GL22316652, GL23109581, GL23216462, GL24786928, GL24848905, GL25348392, GL26018106, GL26036931, GL26047800, GL26176059, GL26468332, GL26812152, GL26826446, GL27041782, GL27051134, GL27349153, GL27801375, GL28098869, GL28680889, GL28862176, GL28933505, GL28959844, GL29196230.

ఈ-వేలం "ఎక్కడ ఎలా ఉందో అలాగే", "ఏది ఎలా ఉందో అలాగే" మరియు "ఏది ఉంటే అది" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు IIFL నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా వాల్యుయేషన్‌కు సంబంధించి ఎలాంటి ప్రాతినిధ్యం లేదా హామీలు ఇవ్వదు. బంగారు ఆభరణాలు. ఈ-వేలం ప్రక్రియ మరియు అటువంటి ఈ-వేలం ప్రకారం అమ్మకం (ఏదైనా ఉంటే) IIFL తన స్వంత అభీష్టానుసారం విధించడానికి తగినదిగా భావించే నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది. IIFL, దాని స్వంత అభీష్టానుసారం, వేలం జాబితా నుండి ఏవైనా ఖాతాలను వాయిదా వేయవచ్చు లేదా తీసివేయవచ్చు మరియు ముందస్తు నోటీసు లేకుండా మరియు ఎటువంటి కారణాలను కేటాయించకుండా మరియు ఏవైనా లేదా అన్ని బిడ్‌లు లేదా ఆఫర్‌లను తిరస్కరించవచ్చు. డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతల వివరాలు, తాకట్టు పెట్టిన ఆభరణాలు మరియు ఇతర వివరాలు సంబంధిత శాఖలో ప్రదర్శించబడ్డాయి. డిఫాల్టర్ ఋణగ్రహీత(లు) ఈ నోటీసును ప్రచురించిన తర్వాత కూడా అంతవరకు అయిన వడ్డీ మరియు వర్తించే అన్ని ఛార్జీలతో సహా మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి మరియు వారి ఋణ ఖాతాను మూసివేయడానికి లేదా క్రమబద్ధీకరించడానికి ఒక అవకాశాన్ని కలిగి ఉంటారు, అయితే ఏ సందర్భంలోనైనా వేలం తేదీ వరకు, అలా చేయని పక్షంలో బంగారు ఆభరణాలు విక్రయించబడతాయి మరియు బ్యాలెన్స్ బకాయిలు (ఏదైనా ఉంటే) వడ్డీ మరియు ఖర్చులతో సహా రికవర్ చేయబడతాయి. అయితే ఈ పబ్లికేషన్ తర్వాత లేదా తర్వాత మూసివేయబడిన లేదా క్రమబద్ధీకరించబడిన డిఫాల్టర్ లోన్‌లు అనుపాత పబ్లికేషన్ ఛార్జీని భరించవలసి ఉంటుంది. రుణగ్రహీతలు తమ తాజా బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించి/అప్‌డేట్ చేసి, అదనపు వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని వాపసు చేయవలసి ఉంటుంది.
**సంపూర్ణ సమాచారం, నియమ నిబంధనల కోసం IIFL ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంబంధిత బ్రాంచ్ ఆఫీసుని సంప్రదించండి.**
తేదీ: 25.03.2024
వేదిక: Medak
సదరు/-
అధీకృత సంతకం
IIFL ఫైనాన్స్ లిమిటెడ్

IIFL FINANCE
CIN: L67100MH1995PLC093797
Regd. Office: IIFL House, Sun Infotech Park, Road No. 16V, Plot No.B-23, Thane Industrial Area, Wagle Estate, Thane - 400604
Tel: (91-22) 41035000 • Fax: (91-22) 25806654
E-mail: reach@iifl.com • Website: www.iifl.com

బంగారు ఆభరణాల వేలం యొక్క పబ్లిక్ నోటీసు

మేము, IIFL ఫైనాన్స్ లిమిటెడ్ ("IIFL") డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారు ఆభరణాలను వేలం వేస్తున్నామని, వారి రుణాలను క్రమబద్ధీకరించడం లేదా నమోదిత వేలం నోటీసులు మరియు పునరావృత రిమైండర్ల ద్వారా వారికి తెలియజేయబడినప్పటికీ బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించడం వంటివి చేయలేదని, సంబంధిత రుణగ్రహీతలందరికీ నిర్దిష్టంగా మరియు సాధారణ ప్రజలకు తెలియజేయబడుతోంది. క్రింది ఋణఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం ఆన్‌లైన్ ద్వారా ఇ-ప్రొక్యూర్మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ వారి ఆన్‌లైన్ వేలం ప్లాట్‌ఫారమ్ https://egold.auctiontiger.netలో 26.03.2024 న నిర్వహించబడుతుంది. వేదిక లేదా తేదీలో మార్పు (ఏదైనా ఉంటే) వేలం కేంద్రంలో ప్రదర్శించబడుతుంది. ఏ కారణం చేతనైనా ఇక్కడ పేర్కొన్న తేదీలో ఇ-వేలం నిర్వహించలేకపోతే లేదా అదే రోజున వేలం పూర్తి కాకపోతే, వేలం ప్లాట్‌ఫారమ్‌లో మరియు/ లేదా వేలం కేంద్రంలో అదే నిబంధనలు మరియు షరతులపై సంబంధిత జిల్లాలోని సంబంధిత తాలూకాలలో తదుపరి ఏదైనా తేదీలో ఈ వేలాన్ని నిర్వహించే లేదా కొనసాగించే హక్కు IIFLకి ఉంది. మిగిలిన వస్తువులను సంబంధిత జిల్లాలోని సంబంధిత తాలూకాలలో ఉన్న వేలం వేదిక మరియు/లేదా వేలం కేంద్రంలో వివరాలను ప్రదర్శించిన తర్వాత తదుపరి పనిదినాలలో వేలం వేయబడుతుంది. కస్టమర్ మరణించినట్లయితే, వేలానికి సంబంధించిన అన్ని షరతులు నామినీ/చట్టపరమైన వారసుడికి వర్తిస్తాయి.

**Branch Name: GAJWEL-MAIN ROAD NEW GL. Gold Loan A/C No.:** GL19571470, GL19885255, GL21791434, GL24946292, GL24957540, GL25558265, GL25576641, GL25916773, GL25942267, GL25981213, GL26006449, GL26205683, GL26223815, GL26315016, GL26334781, GL26341846, GL26359749, GL26501808, GL26506976, GL26579800, GL26606280, GL26980473, GL26998291, GL27065606, GL28486437, GL28714857, GL28880935, GL28981197, GL29086069, GL29198829, GL29211996, GL29216151, GL30811366, GL30811475, GL30811575, GL30811727, GL30817326, GL30833533, GL31912901.
**Branch Name: HUSNABAD-AKKANNAPET GL. Gold Loan A/C No.:** GL18275575, GL19825908, GL20939141, GL21770370, GL24963896, GL24975042, GL24978288, GL24992411, GL25236463, GL25250640, GL25656153, GL25678656, GL25759560, GL25777615, GL25831486, GL25844299, GL25896608, GL26043633, GL26054315, GL26187350, GL26190443, GL26755535, GL26759682, GL26855018, GL26866799, GL26906443, GL27187975, GL27229310, GL27244867, GL28047938, GL28608168, GL28797179, GL28801704, GL28827661, GL28997241, GL29037211, GL29195168, GL29197784, GL30804733, GL30920310, GL31001948, GL31016236, GL31037551.
**Branch Name: SIDDIPET-OLD BUS STAND. Gold Loan A/C No.:** GL24326211, GL25246547, GL25897288, GL26625038, GL26807500, GL26827939, GL27038852, GL27052192, GL27063221, GL28714353, GL28718629, GL30722050, GL30812267, GL31259134.

ఈ-వేలం "ఎక్కడ ఎలా ఉందో అలాగే", "ఏది ఎలా ఉందో అలాగే" మరియు "ఏది ఉంటే అది" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు IIFL నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా వాల్యుయేషన్‌కు సంబంధించి ఎలాంటి ప్రాతినిధ్యం లేదా హామీలు ఇవ్వదు. బంగారు ఆభరణాలు. ఈ-వేలం ప్రక్రియ మరియు అటువంటి ఈ-వేలం ప్రకారం అమ్మకం (ఏదైనా ఉంటే) IIFL తన స్వంత అభీష్టానుసారం విధించడానికి తగినదిగా భావించే నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది. IIFL, దాని స్వంత అభీష్టానుసారం, వేలం జాబితా నుండి ఏవైనా ఖాతాలను వాయిదా వేయవచ్చు లేదా తీసివేయవచ్చు మరియు ముందస్తు నోటీసు లేకుండా మరియు ఎటువంటి కారణాలను కేటాయించకుండా మరియు ఏవైనా లేదా అన్ని బిడ్‌లు లేదా ఆఫర్‌లను తిరస్కరించవచ్చు. డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతల వివరాలు, తాకట్టు పెట్టిన ఆభరణాలు మరియు ఇతర వివరాలు సంబంధిత శాఖలో ప్రదర్శించబడ్డాయి. డిఫాల్టర్ ఋణగ్రహీత(లు) ఈ నోటీసును ప్రచురించిన తర్వాత కూడా అంతవరకు అయిన వడ్డీ మరియు వర్తించే అన్ని ఛార్జీలతో సహా మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి మరియు వారి ఋణ ఖాతాను మూసివేయడానికి లేదా క్రమబద్ధీకరించడానికి ఒక అవకాశాన్ని కలిగి ఉంటారు, అయితే ఏ సందర్భంలోనైనా వేలం తేదీ వరకు, అలా చేయని పక్షంలో బంగారు ఆభరణాలు విక్రయించబడతాయి మరియు బ్యాలెన్స్ బకాయిలు (ఏదైనా ఉంటే) వడ్డీ మరియు ఖర్చులతో సహా రికవర్ చేయబడతాయి. అయితే ఈ పబ్లికేషన్ తర్వాత లేదా తర్వాత మూసివేయబడిన లేదా క్రమబద్ధీకరించబడిన డిఫాల్టర్ లోన్‌లు అనుపాత పబ్లికేషన్ ఛార్జీని భరించవలసి ఉంటుంది. రుణగ్రహీతలు తమ తాజా బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించి/అప్‌డేట్ చేసి, అదనపు వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని వాపసు చేయవలసి ఉంటుంది.
**సంపూర్ణ సమాచారం, నియమ నిబంధనల కోసం IIFL ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంబంధిత బ్రాంచ్ ఆఫీసుని సంప్రదించండి.**
తేదీ: 25.03.2024
వేదిక: Siddipet
సదరు/-
అధీకృత సంతకం
IIFL ఫైనాన్స్ లిమిటెడ్

IIFL FINANCE
CIN: L67100MH1995PLC093797
Regd. Office: IIFL House, Sun Infotech Park, Road No. 16V, Plot No.B-23, Thane Industrial Area, Wagle Estate, Thane - 400604
Tel: (91-22) 41035000 • Fax: (91-22) 25806654
E-mail: reach@iifl.com • Website: www.iifl.com

బంగారు ఆభరణాల వేలం యొక్క పబ్లిక్ నోటీసు

మేము, IIFL ఫైనాన్స్ లిమిటెడ్ ("IIFL") డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారు ఆభరణాలను వేలం వేస్తున్నామని, వారి రుణాలను క్రమబద్ధీకరించడం లేదా నమోదిత వేలం నోటీసులు మరియు పునరావృత రిమైండర్ల ద్వారా వారికి తెలియజేయబడినప్పటికీ బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించడం వంటివి చేయలేదని, సంబంధిత రుణగ్రహీతలందరికీ నిర్దిష్టంగా మరియు సాధారణ ప్రజలకు తెలియజేయబడుతోంది. క్రింది ఋణఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం ఆన్‌లైన్ ద్వారా ఇ-ప్రొక్యూర్మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ వారి ఆన్‌లైన్ వేలం ప్లాట్‌ఫారమ్ https://egold.auctiontiger.netలో 26.03.2024 న నిర్వహించబడుతుంది. వేదిక లేదా తేదీలో మార్పు (ఏదైనా ఉంటే) వేలం కేంద్రంలో ప్రదర్శించబడుతుంది. ఏ కారణం చేతనైనా ఇక్కడ పేర్కొన్న తేదీలో ఇ-వేలం నిర్వహించలేకపోతే లేదా అదే రోజున వేలం పూర్తి కాకపోతే, వేలం ప్లాట్‌ఫారమ్‌లో మరియు/ లేదా వేలం కేంద్రంలో అదే నిబంధనలు మరియు షరతులపై సంబంధిత జిల్లాలోని సంబంధిత తాలూకాలలో తదుపరి ఏదైనా తేదీలో ఈ వేలాన్ని నిర్వహించే లేదా కొనసాగించే హక్కు IIFLకి ఉంది. మిగిలిన వస్తువులను సంబంధిత జిల్లాలోని సంబంధిత తాలూకాలలో ఉన్న వేలం వేదిక మరియు/లేదా వేలం కేంద్రంలో వివరాలను ప్రదర్శించిన తర్వాత తదుపరి పనిదినాలలో వేలం వేయబడుతుంది. కస్టమర్ మరణించినట్లయితే, వేలానికి సంబంధించిన అన్ని షరతులు నామినీ/చట్టపరమైన వారసుడికి వర్తిస్తాయి.

**Branch Name: HYDERABAD NM-BEERAMGUDA GL. Gold Loan A/C No.:** GL19632013, GL21590656, GL23461844, GL24639128, GL24773739, GL25008858, GL25129365, GL25257532, GL25763087, GL25768036, GL26033778, GL26035139, GL26099516, GL26263741, GL26288467, GL26405720, GL26420014, GL26465325, GL26468837, GL26684240, GL26690135, GL26739711, GL26742651, GL26759922, GL26761962, GL26911700, GL26915737, GL27148942, GL27160068, GL30287433, GL30287478, GL30651003.
**Branch Name: HYDERABAD-HYD-PATANCHERU. Gold Loan A/C No.:** GL19133164, GL19793581, GL19795819, GL19810657, GL21648687, GL24595305, GL24607667, GL24638932, GL24648833, GL24795302, GL24800512, GL24973299, GL25779182, GL26057824, GL26299934, GL26468701, GL26478958, GL26501437, GL26531840, GL26891619, GL26958310, GL26972372, GL27063983, GL27069331, GL27085180, GL27089918, GL27493867, GL28994395, GL29358599, GL29934097.
**Branch Name: HYDERABAD-RAMACHANDRAPURAM. Gold Loan A/C No.:** GL19856410, GL20675766, GL21803331, GL21829368, GL21851643, GL21864626, GL21879370, GL21879446, GL21909297, GL21924235, GL21961028, GL21977552, GL22018832, GL22303736, GL22571811, GL23533774, GL24149113, GL24156943, GL25066225, GL25316186, GL25509904, GL25525336, GL25578343, GL25718613, GL25737076, GL25979874, GL26366481, GL26470002, GL26660759, GL26672951, GL27711674, GL27757700, GL27801462, GL28024868, GL28059211, GL28635900, GL28863411, GL29437071, GL30330932.
**Branch Name: NARAYANKHED-NARAYANKHED GL. Gold Loan A/C No.:** GL24963492, GL24974916, GL25448494, GL25994648, GL26062391, GL26537190, GL26908898, GL26915454, GL27025987, GL27031498, GL27040750, GL27048668, GL27049200, GL27050789, GL27080981, GL27150941, GL27160526, GL28864969, GL28933439.
**Branch Name: SANGAREDDY-VEERABHADRA NAGAR GL. Gold Loan A/C No.:** GL19886822, GL22763606, GL23526124, GL24760156, GL24780467, GL25171460, GL25285012, GL25329179, GL25426343, GL25466597, GL25477686, GL25546859, GL26154859, GL26368306, GL26631279, GL26939536, GL27145729, GL27873821, GL28922222, GL29092169.
**Branch Name: ZAHEERABAD-GL. Gold Loan A/C No.:** GL18240386, GL19304964, GL19773666, GL19779764, GL19807223, GL19808234, GL19843735, GL19874549, GL20940894, GL22003807, GL22189414, GL22189998, GL22707733, GL23113512, GL23322775, GL23574868, GL23950361, GL24580928, GL24657075, GL25007930, GL25121635, GL25168784, GL25377679, GL25498860, GL25787439, GL25829659, GL25920976, GL26027709, GL26132226, GL26159416, GL26324631, GL26528454, GL26531734, GL26561995, GL26563039, GL26563273, GL26577821, GL26683696, GL26684043, GL26939451, GL26944921, GL26992195, GL26998117, GL27033540, GL27052066, GL27055947, GL27079110, GL27312522, GL27434796, GL27545261, GL27936458, GL28597096, GL28705778, GL28810891, GL28811813, GL28833186, GL28917622, GL29247410, GL30667866, GL30727642, GL30859925, GL31261432.

ఈ-వేలం "ఎక్కడ ఎలా ఉందో అలాగే", "ఏది ఎలా ఉందో అలాగే" మరియు "ఏది ఉంటే అది" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు IIFL నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా వాల్యుయేషన్‌కు సంబంధించి ఎలాంటి ప్రాతినిధ్యం లేదా హామీలు ఇవ్వదు. బంగారు ఆభరణాలు. ఈ-వేలం ప్రక్రియ మరియు అటువంటి ఈ-వేలం ప్రకారం అమ్మకం (ఏదైనా ఉంటే) IIFL తన స్వంత అభీష్టానుసారం విధించడానికి తగినదిగా భావించే నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది. IIFL, దాని స్వంత అభీష్టానుసారం, వేలం జాబితా నుండి ఏవైనా ఖాతాలను వాయిదా వేయవచ్చు లేదా తీసివేయవచ్చు మరియు ముందస్తు నోటీసు లేకుండా మరియు ఎటువంటి కారణాలను కేటాయించకుండా మరియు ఏవైనా లేదా అన్ని బిడ్‌లు లేదా ఆఫర్‌లను తిరస్కరించవచ్చు. డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతల వివరాలు, తాకట్టు పెట్టిన ఆభరణాలు మరియు ఇతర వివరాలు సంబంధిత శాఖలో ప్రదర్శించబడ్డాయి. డిఫాల్టర్ ఋణగ్రహీత(లు) ఈ నోటీసును ప్రచురించిన తర్వాత కూడా అంతవరకు అయిన వడ్డీ మరియు వర్తించే అన్ని ఛార్జీలతో సహా మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి మరియు వారి ఋణ ఖాతాను మూసివేయడానికి లేదా క్రమబద్ధీకరించడానికి ఒక అవకాశాన్ని కలిగి ఉంటారు, అయితే ఏ సందర్భంలోనైనా వేలం తేదీ వరకు, అలా చేయని పక్షంలో బంగారు ఆభరణాలు విక్రయించబడతాయి మరియు బ్యాలెన్స్ బకాయిలు (ఏదైనా ఉంటే) వడ్డీ మరియు ఖర్చులతో సహా రికవర్ చేయబడతాయి. అయితే ఈ పబ్లికేషన్ తర్వాత లేదా తర్వాత మూసివేయబడిన లేదా క్రమబద్ధీకరించబడిన డిఫాల్టర్ లోన్‌లు అనుపాత పబ్లికేషన్ ఛార్జీని భరించవలసి ఉంటుంది. రుణగ్రహీతలు తమ తాజా బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించి/అప్‌డేట్ చేసి, అదనపు వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని వాపసు చేయవలసి ఉంటుంది.
**సంపూర్ణ సమాచారం, నియమ నిబంధనల కోసం IIFL ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంబంధిత బ్రాంచ్ ఆఫీసుని సంప్రదించండి.**
తేదీ: 25.03.2024
వేదిక: Sangareddy
సదరు/-
అధీకృత సంతకం
IIFL ఫైనాన్స్ లిమిటెడ్

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
అక్షరం
4 సోమవారం 25 మార్చి 2024
suryaeditpage@gmail.com

# బృహత్పలాయన, శాలంకాయన, ఆనందగోత్రిక

## (బ్రాహ్మణ రాజులు 6, 7 , 8)



వనం జ్వాలా నరసింహారావు
80081 37012

### బృహత్పలాయన వంశం

ఇక్ష్వాకుల అనంతరం ఆంధ్ర దేశంలోని కొన్ని ప్రాంతాలను పాలించినవారు బృహత్పలాయన వంశీయులు. మూడవ శతాబ్ది ఉత్తరార్థంలో కృష్ణా నదికి ఉత్తరాన వున్న భాగాలను ఈ వంశీయులు తమ అధీనంలోకి తెచ్చుకున్నారు. జయవర్మ మహారాజు ఇక్ష్వాకుల సామంతుడు. ఇక్ష్వాకుల అనంతరం ఆంధ్ర దేశ భూభాగాలను ఆక్రమించిన పల్లవ రాజులను యుద్ధంలో ఓడించి, ఆంధ్ర దేశం నుండి తరిమి వేసి, జయవర్మ మహారాజు బృహత్పలాయన వంశాన్ని స్థాపించి సుమారు 15 సంవత్సరాలు ఆంధ్ర దేశాన్ని పాలించాడు. ఆయన ఆ తరువాత ఆ వంశం వారు ఇంకెవరైనా పాలించారో లేదో ఆధారాలు లేవు. అతడితోనే బృహత్పలాయన వంశం అంతరించిందనాలి.

జయవర్మ మహారాజు పల్లవ రాజులతో యుద్ధం చేసి, రాజ్యంలో శాంతి భద్రతలను నెలకొల్పి, చక్కటి పరిపాలన చేశాడు. జయవర్మ మహారాజు నిరంకుశుడు. కాకపోతే ప్రజాభీష్టాన్ని అనుసరించి, మంత్రుల సలహాలను పాటించి పరిపాలన చేశాడు. ఇతడి పాలనలో వేదం విదులైన విప్రులు గౌరవాదరాలు పొందారు. జయవర్మ మహారాజు స్వతంత్రుడు కావడానికి ముందర శాతవాహనులకు, తరువాత ఇక్ష్వాకులకు సామంతుడిగా వుంది, కృష్ణా నదీ దక్షిణ భాగాన్ని పాలించాడు. ఈ వంశీయులు బ్రాహ్మణులు. పల్లవులతో జరిగిన ఒకానొక యుద్ధంలో జయవర్మ మరణించి ఉండవచ్చని చరిత్ర చెప్తున్నది.

బృహత్పలాయనులు కృష్ణానదీ ముఖద్వారం దాకా తమ రాజ్యాన్ని విస్తరింప చేసి కూదూరును రాజధానిగా చేసుకొని ఆంధ్ర దేశాన్ని పాలించారు. కంటక శైలం, కోడూరు, అల్లోసైని మొదలైన పట్టణాలు బృహత్పలాయన రాజ్యంలో వుండేవి. బృహత్పలాయనుల కాలంలో ఆంధ్ర దేశంలో బౌద్ధ మతం రాజాదరణ లేక విదేశాలలో వ్యాపించింది. బృహత్పలాయన జయవర్మ పాలించిన కాలంలో ప్రజలు ప్రశాంతమైన జీవనం గడిపారు. ఆనాడు శైవ మతం ఆదరించబడి పోషించబడింది. బౌద్ధ, జైన మతాలు క్షీణించాయి. ఇక్ష్వాకు వంశ పతనానంతరం ఆంధ్ర దేశం పల్లవుల బారిన పడకుండా ఆంధ్ర ప్రజలను ఆదుకున్నది బృహత్పలయానుల వంశం.

### శాలంకాయన వంశం

ఆంధ్రదేశాన్ని శాతవాహనుల అనంతరం పాలించిన రాజ వంశాలలో శాలంకాయన వంశం పేర్కొనదగినది. ఈ వంశీయులు గోత్ర నామాన్నే వంశ నామంగా ధరించారు. శాలంకాయనుడు వేదర్షి, విశ్వామిత్ర సంతతి వాడు. ఈ వంశీయుల నామాంత్యంలో వర్మ పదం వుండడం వల్ల వీరు బృహత్పలాయన, ఆనంద గోత్రిక, కదంబ, విష్ణుకుండిన, పల్లవ రాజన్యుల లాగా బ్రాహ్మణులు. శాలంకాయనులు ప్రాచీనాంధ్ర గణాలలోని వారు. శాలంకాయన అంటే నంది అని అర్థం. వీరిది వృషభ లాంఛనం. శాలంకాయన రాజులు వరుసగా, విజయదేవ వర్మ, హస్తి వర్మ, నంది వర్మ, చండ వర్మ, విజయనంది వర్మ, విజయస్కంద వర్మలు. శాలంకాయనులు క్రీస్తుశకం 300 నుండి 440 వరకు పాలించారు.

ఆంధ్రదేశ ప్రాక్తీర ప్రాంతాన్ని ఆక్రమించి వేంగీ నగరం రాజధానిగా శాలంకాయన వంశీయులు పాలించారు. వీరు శాతవాహనుల సామంతులు. వీరు కృష్ణా నదీ పరీవాహక ప్రాంత పాలకులుగా నియమించబడి, శాతవాహనుల తరువాత ఇక్ష్వాకుల సామంతులై, స్వతంత్రులై, బృహత్పలాయన జయవర్మ మరణానంతరం రాజ్యాన్ని విస్తృతపరచుకున్నారు.



శాలంకాయన రాజ్య స్థాపకుడు విజయదేవ వర్మ. ఇతడు క్రీస్తుశకం 300 నుండి క్రీస్తుశకం 335 వరకు శాలంకాయన రాజ్యాన్ని పాలించాడు. ఇతడు ఇక్ష్వాకుల రాజ్య పతనానంతరం పల్లవులను ఎదిరించి, బృహత్పలాయన జయవర్మ మరణానంతరం వేంగిని ఆక్రమించి, స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. ఆంధ్రదేశం పల్లవాక్రాంతం కాకుండా తెలుగువారి స్వాతంత్ర్య పరిరక్షణ కొరకు ఇతడు శాలంకాయన వంశాన్ని స్థాపించాడు. ఇతడు అసహాయశూరుడు. అపరిమిత బలపరాక్రమ సంపన్నుడు.

విజయదేవ వర్మ తరువాత హస్తి వర్మ సింహాసనాన్ని అధిష్టించి సుమారు 15 సంవత్సరాలు (క్రీస్తుశకం 335-350) శాలంకాయన రాజ్యాన్ని పాలించాడు. ఇతడు వేంగి చుట్టుపక్కల వున్న అనేక సామంత రాజ్యాలను గెలిచి శాలంకాయన రాజ్యాన్ని విస్తరించాడు. హస్తి వర్మ అనంతరం ఆయన కుమారుడు నందివర్మ రాజై సుమారు 30 సంవత్సరాలు (క్రీస్తుశకం 350-380) పాలించాడు. ఇతడు పరాక్రమవంతుడు. సముద్రగుప్తుడి దండయాత్ర నేపథ్యంలో సామంతుల తిరుగుబాటును అణచి, కృష్ణా నదికి దక్షిణాన వున్న భూభాగాలను ఆక్రమించి, రాజ్య విస్తరణ చేశాడు. ఇతడు ధర్మ చింతన కలవాడు.

నందివర్మ సోదరుడు దేవవర్మ ఆ తరువాత రాజ్య పీఠాన్ని అలంకరించాడు. సుమారు 15 సంవత్సరాలు (క్రీస్తుశకం 380-395) పాలించాడు. ఇతడు అనేక యుద్ధాలలో విజయం సాధించి అశ్వమేధ యాగం చేశాడు. ఇతడి పాలనాకాలంలో అన్నగారి కుమారుడు, యువరాజుగా వున్న అచండ వర్మతో యుద్ధాలు చేయాల్సి వచ్చింది. ఈ జ్ఞాతుల పోరాటాన్ని చూసి సామంతులు స్వతంత్రులయ్యే ప్రయత్నం చేశారు. ఈ పరిస్థితులలో పినతండ్రి మీద యుద్ధం చేసి అచండవర్మ విజయం సాధించి రాజ్య పీఠాన్ని ఆక్రమించాడు. అచండవర్మ పాలన కొద్ది కాలం (క్రీస్తుశకం 395-398) మాత్రమే కొనసాగింది. అచండవర్మ సోదరుడు రెండవ హస్తివర్మ జాజ్ పుర ప్రాంతంలో రాజ ప్రతినిధిగా వుండి స్వాతంత్ర్యాన్ని ప్రకటించి శాలంకాయన భూభాగాలను ఆక్రమించి పాలించసాగాడు.

**హస్తివర్మ పాలనా కాలం క్రీస్తుశకం 395-405.**

హస్తివర్మ కాలంలోనే అచండవర్మ రెండవ కుమారుడు విజయనంది వర్మ పినతండ్రితో కలహిస్తూ, రాజ్యాన్ని ఆక్రమించుకునే ప్రయత్నాలు చేశాడు. ఫలితంగా శాలంకాయన రాజ్యం రెండుగా చీలింది. విజయనంది వర్మ వేంగి ప్రాంతాన్ని ఏలుతుండగా విజయస్కంద వర్మ తూర్పు తీర ప్రాంతాన్ని ఆక్రమించి జాజపురం రాజధానిగా పాలించ సాగాడు. నందివర్మ విజయ-స్కంద వర్మతో చేసిన యుద్ధాలలో తాత్కాలిక విజయాలను సాధించిన ప్పటికీ, అన్య రాజ వంశీయులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆ రాజన్యులు శాలంకాయన రాజ్య భాగాలను ఆక్రమించారు. విజయనంది వర్మ పరమ భాగవతోత్తముడు. ఇతడి పాలనా కాలం క్రీస్తుశకం 405-415.

రెండవ హస్తివర్మ కొడుకైన విజయస్కంద వర్మ తండ్రి అనంతరం రాజ్యాన్ని సాధించడానికి రెండవ విజయనంది వర్మను ఎదుర్కోవాల్సి వచ్చింది. విజయస్కంద వర్మ విష్ణుకుండినుల సామంతుడిగా కొంతకాలం పాలించాడు. విష్ణుకుండినులు సర్వాంధ్ర భూభాగాలనే కాకుండా యావత్ దక్షిణా పథాన్ని, దక్షిణ భారతాన్ని తమ ఏలుబడిలోకి తెచ్చుకోవాలనుకుని శాలంకాయన వంశాన్ని అంతరింప చేశారు. విజయస్కంద వర్మ పాలనాకాలం క్రీస్తుశకం 415-440. ఇంతటితో శాలంకాయన వంశం అంతరించింది.

### ఆనందగోత్రిక వంశం

బృహత్పలాయన జయవర్మ అనంతరం పల్లవులు ఆంధ్రదేశంలోని కొన్ని ప్రాంతాలను ఆక్రమించారు. కృష్ణానదికి దక్షిణాన వున్న చేజెర్లను లేదా కపోత కందరపురం రాజధానిగా చేసుకొని తీరాంధ్రాన్ని, కృష్ణా, గుంటూరు మండలాలను ఆనందగోత్రికులు ఆక్రమించి పాలించారు. వీరు గోత్ర నామాన్ని వంశ నామంగా ధరించారు. ఆనంద మహర్షి వంశానికి చంద్రుని లాంటి వాడు కందర రాజు. స్వశక్తితో రాజ్యాన్ని స్థాపించి పల్లవ రాజులకు సామంతుడిగా ఆంధ్ర భూభాగాలను పాలించాడు. ధాన్యకటక యుద్ధంలో ఇతడు శత్రువులను, ముఖ్యంగా శాలంకాయన నందివర్మను ఓడించి దాన్ని ఆక్రమించుకున్నాడు. ఇతడి రాజ్యం త్రికూట పర్వతం నుండి కృష్ణానది వరకు వ్యాపించినది. ఇతడి రాజధాని దాన్యవాటి అని అంటారు. తరువాత ఇతడు తన పేరుమీద కందరపుర నిర్మాణం చేశాడు. ఆ తరువాత ఇతడి వారసులకు అదే రాజధాని అయింది. పల్లవ శివస్కంద వర్మ ఇతడిని ఓడించి సామంతుడిగా చేసుకున్నాడు. ఇతడు 35 సంవత్సరాలు (క్రీస్తుశకం 290-325) పాలించాడు.

కందర రాజు తరువాత అత్తివర్మ రాజయ్యాడు. ఇతడు యమ నియమవంతుడు. ఆపస్తంబ సూత్రుడు. ఋగ్యజుస్సామ వేదవిదుడు. ఈ మహారాజు శైవుడు, వైదిక మతోద్ధారకుడు. ఇతడి కాలంలో బౌద్ధం క్షీణించినది. అత్తివర్మ శక్తియుతుడు. అనేక రాజుల స్వాతంత్ర్యాన్ని హరించినవాడు. విజేత. పల్లవ, శాలంకాయన రాజన్యులు ఆక్రమించిన రాజ్య భాగాలను అత్తివర్మ తిరిగి సాధించాడు. అత్తివర్మ పాలనాకాలం 45 సంవత్సరాలు (క్రీస్తుశకం 335-380).

అత్తివర్మ తరువాత అతడి తనయుడు దామోదర వర్మ పాలనా పగ్గాలను చేపట్టాడు. ఇతడు ఆంధ్రదేశ భూభాగాలను పాలించినప్పటికీ, పల్లవ, శాలంకాయన, విష్ణుకుండిన వంశీయులతో యుద్ధాలు చేయాల్సి వచ్చింది. విష్ణుకుండినులతో జరిగిన యుద్ధంలో ఓటమి పాలై, ఆనందగోత్రికులు త్రికూట మలయాన్ని కోల్పోవాల్సి వచ్చింది.

దామోదర వర్మ అనంతరం రాజ్యానికి వచ్చిన ఆనందగోత్రికులు అతి బలహీనులు కావడం వల్ల విష్ణుకుండినులు విజృంభించి వారి రాజ్యాన్ని జయించి తమ సామంతులుగా చేసుకున్నారు. దామోదర వర్మ పాలనా కాలం 45 సంవత్సరాలు (క్రీస్తుశకం 380-425).

ఆనంద గోత్రికుల పాలనాకాలంలో ఆంధ్రదేశంలో కరువుకాటకాలు లేవు. దేశం సుభిక్షంగా వున్నది. ఆనంద గోత్రికులు శిల్ప కళను పోషించి అభివృద్ధి చేశారు.

**(స్వర్గీయ బిఎన్ శాస్త్రి గారి బ్రాహ్మణ రాజ్య సర్వస్వం ఆధారంగా)**

# నువ్వూ నేనూ

నువ్వూ నేనూ
నేలా,నింగీ.
మబ్బు తునకై పలకరిస్తావు
వాన చినుకై ముద్దిడతాను
హరితమై హసిస్తావు
వెలుతురై వికసిస్తాను
నీకూ నాకూ మధ్య
ఎడతెగని ఎద బాసలు
రవళిస్తూ, ప్రవహిస్తూ
కఠిన కాలాల్ని కరిగిస్తూ
నడుమ దూరాల్ని తొలగిస్తూ.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
9440836931.

# వసంత గమనం హెూళీ పండుగ

వసంత గమనములో ప్రకృతి శోభ
సప్త వర్ణ సింగారపు ప్రతిమ
రంగులు నింపే త్రిగుణాల జీవితంలో
సంతోషానికై రంగులు వేసిన పొదరిల్లు.
రంగులన్నీ వేరుగా కనిపించినా
అన్నీ కలిస్తేనే కళ్లకు నిండైన పర్వము
జాతులంతా కలిస్తేనే భారతీయం
భరతమాతకు అదే నిజమైన ఆనందం...
సుఖదుఃఖాల రంగుల మయం జీవితం
దేని ప్రత్యేకత దానిదే జీవిత సంబరంలో
ఆకాశం హరివిల్లు అందుకు నిదర్శనం
మేఘాల చాటు వర్షమే మనకు ఆదర్శం..
హెూళీ నింపుతుంది ఆనందపు పరిమళం
సౌభాగ్యాల రంగులో కేళీ విలాసం
సుఖశాంతుల భావోద్వేకాల గమనం
చూపుతూ
హృదయములో నిలిచిపోతుంది రంగుల
జ్ఞాపకం..
భూమాత శోభాయమాలంగా విరాజిల్లే
నింగిలో ఇంద్రధనస్సు మెరిసే
ఇంటి ముందర సంతోషాలు విరబూసే
సప్తవర్ణములు నేలపై వికసించే...
భారతీయ సంస్కృతికి నిలువుటద్దం పర్వం
ప్రకృతిలో జరిగే మార్పులకు ఇదే ప్రత్యక్షం
కులమతాలకతీతంగా జరుపుకుందాం
దేశ సంస్కృతిని నలుదిశలా చాటుకుందాం..
చెడుపై మంచి సాధిస్తుంది ఎప్పటికైనా
విజయం
విజయాల గుర్తుగా ఈ పండుగలు
అందించే కేళీ వినోదాల భోగ భాగ్యముల
ఫలాలు
సకల ఐశ్వర్యాలను శోభాయమానంగా
తీర్చిదిద్దె..
ప్రతి భారతీయుడు జరుపుకునే రంగుల
వసంతం
ఐకమత్య చిహ్నంగా చాటే ప్రపంచ వీధుల్లో
రంగుల దేశములో రంగురంగుల పరవళ్ళతో
భరతమాత చేతిలో త్రివర్ణం
రెపరెపలాడుతుంది..

కొప్పుల ప్రసాద్
9885066235

# ఆడపిల్ల ఆస్థికాదు

జన్మ ఎత్తిన దగ్గర్నుంచి
ఆడపిల్లలంటే చులకనభావం
ఎప్పుడు చిన్నచూపు చూడటం
ఆడపిల్లంటే ఈడపిల్లకాదు
ఆడపిల్లంటే ఆడుకోకూడదు
ఆడపిల్లంటే పాడుకో కూడదు
ఎప్పుడు ఒకే మాట అన్నీ దండగ
ఇంటెడు చాకిరీ తలపైన రుద్దడం
చదువెందుకు అనడం
చదివి ఏమి సాధిస్తావు అనడం
ఆడపిల్లకు మనసు ఉండకూడదు
ఆమెకు ఆలోచన ఉండకూడదు
తల్లిదండ్రులు పైన ప్రేమ ఉండకూడదు
వయసు ఎదగలేదు
మనసు ఎదగలేదు
శరీరం ఎదగలేదు
పెళ్లి అంటే ఏమిటో తెలీదు
అది బొమ్మల పెళ్ళి కాదు
నిజమైనపెళ్లి
బలవంతంగా పెళ్లి పీటలెక్కించడం
ఎదురు తిరిగితే నోరు మూయించడం
మతిలేని పెద్ద మనుషుల
సహకారంతో జరిగే ఒక గ్రహచారం
అదే బాల్యవివాహం అదొక దురాచారం
ఆనాడొక వీరేశలింగం పంతులు
ఈనాడు అడిగేవాడు ఎవరు
ఆడపిల్లలు ఆస్తులు కాదు
అమ్ముకోవడానికి
పసితనం పోని పెళ్లికూతురు
వయసు మళ్లిన పెళ్లికొడుకు
ఈడుజోడు కాదు
మనసు మమత లేదు
బలవంతపు పెళ్లిలో సంతోషం లేదు
సుఖం కానరాదు
దురాచారం ఎంతకాలం
చెయ్యని తప్పుకు శిక్షలు ఎంతకాలం
ఆడపిల్లలను చదివించండి
ఆడపిల్లలను స్వేచ్ఛగా ఎదగనివ్వండి
ఒక ఇందిరాగాంధీ కాగలదు
ఒక ఝాన్సీరాణి కాగలదు
ఒక మదర్ థెరీసా కాగలదు
చేయూత నివ్వండి

అరుణ డేనియల్
9000606889

# ఉగాది బాలల కథల పోటీ -2014 ఫలితాలు

బాలలలో సాహిత్యాభిరుచిని పెంపొందించడానికి , వారిలో దాగివున్న సృజనాత్మకత ను వెలికితీయడానికి సుగుణ సాహితి సమితి సిద్దిపేట ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఉగాది బాలల కథల పోటీలు -2024 ఫలితాలను సుగుణ సాహితి సమితి అధ్యక్షులు మొసర్ల మాధవరెడ్డి,కన్వీనర్ భైతి దుర్గయ్యలు సిద్దిపేట లో విడుదల చేసారు.. జిల్లా వ్యాప్తంగా మొత్తంగా 270 కథలు రాగా ,కథల పోటీకి న్యాయనిర్ణేతగా ప్రముఖ రచయిత్రి బాలసాహితీవేత్త డా.నీరజ అమరవాది వ్యవహరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు మర్పడగ చెన్నకృష్ణా రెడ్డి సౌజన్యంతో ఏప్రిల్ మొదటి వారం లో నిర్వహించనున్న సమావేశంలో విజేతలైన బాల కథకులకు బహుమతి ప్రధానోత్సవము ఉంటుందని కన్వీనర్ తెలిపారు.

**బహుమతి పొందిన కథల వివరాలు :**
**(మొత్తం బహుమతులు -20 )**

ప్రథమబహుమతి ( 1500 / - నగదు ) : "ఉచితం " ఉచితం కాదు -పి.అభిలాష్ (ప్రా.ఉ.పా. చందాపూర్ ) ,ద్వితీయ బహుమతులు (1000/- నగదు ) ప్లాస్టిక్ వలన నష్టాలు - జి.నిహారిక (జి.ప. ఉ.పా.ఘణపురం), పట్టుదల - పి.ఆసీఫా (జి.ప.ఉ.పా .ముబారస్ పూర్ ),తృతీయ బహుమతులు (500/- నగదు) సమానత్వం -పి.వైష్ణవి ( జి.వ.ఉ.పా.జక్కాపూర్ ) ,బుద్ధి బలం- జి.ప్రణయ్ చంద్ర ( జి.ప. ఉ..పా.చిన్నకోడూర్ ),ఏది ముఖ్యం - జే. నిరీక్షిత ( జి.ప.ఉ.పా.వెంకట్రావుపేట). ప్రోత్సాహక బహుమతులు ( 300 / - నగదు ) 1.చరవాణి మహిమ -వై.శ్రావణి (ఆదర్శ పాఠశాల, బెజ్జంకి) ,2.అనాథ బాలుడు -యు. మాధురి( జ.ప. ఉ.పా.ఖమ్మం పల్లి),3.లక్ష్యం- పి.అభిరామ్ ( జి.వ.ఉ. పా.రామంచ ),4.అనుభవంతో విద్య - వై.సహస్ర (శ్రీ చైతన్య టెక్నో స్కూలు సిద్దిపేట)5.నిర్లక్ష్యం - ఎ. శృతి ( జి.ప ఉ.పా.శనిగరం ) ,6.మీరు కూర్చోండి -బి.దివ్య ( జి.ప.ఉ.పా.కుకునూరు పల్లి ) 7.మంచి మలుపు - బి.రుచిత్ ( జి.ప ఉ.పా గుర్రాలగొంది) ,8.ధైర్యమే జీవితం- యం. వరుణ్ తేజ్ ( మెరిడియన్ హైస్కూలు సిద్దిపేట),9.ఐకమత్యం- ఎన్. ప్రణీత( జి.ప.ఉ.పా.చిన్నకోడూరు ),10.- ఫోన్ తో జాగ్రత్త -జి.ఆనంది ( జి.ప. ఉ.పా.ఇందిరానగర్),11.వేపచెట్టు - జి.మధుప్రియ ( జి.ప. ఉ .పా.ముబారస్ పూర్ ) 12.ప్లాస్టిక్ నిషేధం - యం. హారిక ( జి.ప.ఉ.పా.లక్ష్మీదేవి పల్లి ),13.జీవనోపాధి -(జి.ప.ఉ.పా.జక్కాపూర్) 14.కష్టానికి తగిన ఫలితం -పి.సంజన( జి.ప.ఉ.పా.లక్ష్మిదేవిపల్లి).

# గడచిన కాలపు ప్రతినిధులు - విజయ మహల్ సెంటర్ కథలు




తెలుగు కథా సీమలో అందాల లోగిళ్లు ఆనాటి అమరావతి కథలు, అయితే.. నేటి ఆధునిక తెలుగు కథా వీధిలోకి తరలివచ్చిన సుందరమైన సింహపురి సొంత భాష కథలు "విజయమహల్ సెంటర్ కథలు", ఒకే ప్రాంతపు ఇతివృత్తంతో అందమైన సామాజిక బంధాలతో వెలువడిన అమరావతి కథలు చదివితే ఎంతటి మధురానుభూతి పొందుతామో..! అచ్చంగా అంతే అక్షరానుభూతి కలిగిస్తాయి "రోహిణి వంజారి" వ్రాసిన ఈ కథలు కూడా.. అర్ధ శతాబ్ద కాలపు, స్వీయ అనుభవాలు అనుభూతుల అక్షర సమ్మేళనంకు తోడు పసిడికి పన్నీరు పులిమిన చందంగా ఎంచక్కని నెల్లూరు ప్రాంత మాండలిక భాషకు కొనసాగింపుగా చక్కని శైలి కథాకథన పద్ధతులు, కథారచయిత్రి రోహిణి సహజ శైలి అయిన సవ్యసాచికత్వం ప్రతి కథలో మనకు కనిపిస్తాయి.

ఈ కథారచయిత్రి రాశిలో వర్ధమానం అయిన శైలిలో ప్రవర్ధమానురాలు, చక్కని శైలి ఎంచక్కని చదివించే గుణం రోహిణి కథల ప్రత్యేకత. మృతి లేని స్మృతి అయిన బాల్యం వేదికగా అందునా రచయిత్రి స్వీయ అనుభవాలు అనుభూతుల సంగమంగా సాగిన ఈ కథా స్రవంతిలోని ప్రతి కథకు రచయిత్రి "బుజ్జమ్మ" రూపంలో పాత్రధారి కావడం ఒక విశేషం.

ప్రతి కథ ప్రారంభం సాదాసీదాగా ఓ తలపోతగా ప్రారంభమై పాఠకులను చేయి పట్టుకుని నెల్లూరు వీధుల గుండా నడిపించి గుండెను తాకే ముగింపుతో గుండె గదుల్లో నిలిచిపోతుంది, ఈ కథలన్నీ చదివి వదిలేసే కథలు కావు కలకాలం గుర్తుండిపోయే ఉత్తమ కథలు అనడంలో అతిశయోక్తి ఎంత మాత్రం లేదు.

మొత్తం 21 కథలు గల ఈ సంపుటిలోని ప్రతి కథ ఒక కరుణరసాత్మక రసగుల్లనే..!! ఇతివృత్తం చిన్నది అయినా కథ కథనంలో చక్కని సామాజిక అంశం కలిగి, ప్రతి కథ ఓ బృహత్తర మణిలా మారిపోతుంది,

"వొజ్రం ఇలువ" మొదలు "ఓరిడమ్మ బడవ ఇదేందిర? నేనేడా చూడాలా" వరకు సాగిన ఈ కథజావళిలో ప్రతి కథ పేరు ఓ వినూత్నం,

సైన్స్ రికార్డు - కొబ్బరి చట్నీ, కుడుముల స్వామి, ఒక బాలనాగమ్మ నలుగురు మాయల పకీర్లు, సాంబమూర్తి హరికథ శైలజమ్మ పాట, వంటి కథలు ఈ వరుసలో చేరుతాయి.

ప్రతి కథలో అర్ధ శతాబ్ది క్రితం నాటి మన సామాజిక పరిస్థితులు, కుటుంబ జీవనం, విద్యా విధానం, గ్రామీణ వాతావరణం, మానవ సంబంధాలు, మనం గమనించవచ్చు.

తల్లిదండ్రులు పిల్లలకు నీతులు చెప్పడం కన్నా ఆచరించి చూపడం వల్లే సరైన ఫలితాలు ఉంటాయి అనే మంచి సందేశాన్ని కరుణరసాత్మకంగా పంచిన కథ "వొజ్రం విలువ" జుగుత్సాకరమైన బురద కాలువలో పడ్డ పావలా కాసు కోసం బుజ్జమ్మ తండ్రి పడ్డ యాతన మాత్రమే కాక తన వెతుకులాట విజయానికి సహకరించిన రిక్షా చలమయ్యను ఇంటికి వచ్చి భోజనం చేయమని ఆహ్వానించడంలో నాటి మానవ సంబంధాలు, కృతజ్ఞతా భావాలు వెల్లడవుతాయి.

బాల్యంలోని అమాయకత్వం ఇష్టమైన దానిని సాధించాలనే తపన సాధన ఎలా ఉంటాయో వివరిస్తూ అవసరం చేయించే కృషిని చెబుతూ ఇలాంటి కృషిని ఉపయోగకరమైన భవితకు పనికి వచ్చే పనుల కోసం వినియోగించాలని చక్కని సూచనలు అందించే కథ "చిరంజీవే నా మొగుడు"

ఆనాటి సమాజంలోని కుల వివక్షత కళ్ళకు కడుతూ ఆకలి రుచెరగదు అన్న అసలు సామెతను ఆకలి కులం కూడా ఎరగదు అని నిరూపించిన కథ "లలితమ్మ హెూటల్" కాగా. కులాంతర వివాహాలు వల్ల సుఖం , సామరస్యం కలిసి వస్తాయని ఆ దిశగా ఆనాడే చైతన్యం కలిగించిన కథ, తన కూతురు యానాదుల అబ్బాయిని ప్రేమించి పెళ్లి చేసుకోగా దానిని మెచ్చని జనాన్నే వెలేస్తాను అని చైతన్యపు ధైర్యంతో కొత్తజంటకు సత్యనారాయణ స్వామి వ్రతం చేయించిన లక్ష్మయ్య పాత్ర గల "బాపనోళ్ళ పిల్ల......" కథతో పాటు, "షిర్ ఖుర్మా" కథ, ఆనాటి గ్రామీణ జీవితాల్లోని మతసామరస్య తీరును వివరిస్తూ భారతదేశంలోని భిన్నత్వంలోని ఏకత్వం సూత్రం గ్రామీణ ప్రాంతాల్లో ఎలా ఆచరించబడేదో ఆవిష్కరిస్తాయి.

ప్రతికూల ప్రారంభాన్ని అనుకూల ముగింపుతో కథను పూర్తి చేయడం అనే అత్యుత్తమ కథా లక్షణాలుగల కథలు ఇందులో ఎక్కువగానే ఉన్నాయి. అందులో ముందు వరుసలో ఉండేవి, కర్పూర దీపం, విజయ్ మహల్ సెంటర్ కథలు, అలనాటి పారిశుద్ధ్య విధానం చెప్పిన కర్పూర దీపం, కథ కరుణ రసాత్మకంగా సాగి అన్ని తరాల వారిని ఆలోచింపజేస్తుంది.

ఊరివారి అందరి మలమూత్ర దొడ్లను శుభ్రం చేసే సత్తెమ్మ పాత్రను పసివారైన బిడ్డల మలమూత్రాలు శుభ్రపరిచే తల్లితో పోల్చి ఆమె అంతిమ సంస్కారాలు పూర్తి చేయడంతో అన్ని వర్గాల వారు ముందుకు రావడం ద్వారా గ్రామీణ జనాభాలోని మానవత్వాన్ని ముందుచూపును ఆవిష్కరింపజేసిన రచయిత్రి రోహిణి, తాగుబోతుల్లో కూడా మానవత్వం ఆవిష్కరణ చేసి, తనదైన ఉత్తమ కథా గుణం మరోసారి నిరూపించారు, విజయ మహల్ రిక్షా సెంటర్ కథలో. గ్రామీణ జనావళి..లో మరుగున పడని మానవత్వం తీరును చాటిన మరొకథ ," సునీల్ ఏమయ్యాడో? బాల్యంలో పిల్లల్లో ఉండే పరస్పర సహకార భావం అన్ని వయసుల వారిలో అన్ని కాలాల్లో అత్యవసరం.

అనే గొప్ప సందేశం చెప్పడంతో రచయిత్రి చేసిన కృషి, పడ్డ శ్రమ మనకు ప్రత్యక్షంగా అర్థం కావాలి అంటే "సైన్స్ రికార్డు - కొబ్బరి చెట్ని" కథ విధిగా చదివి తీరాల్సిందే మరి!

నాడు నేడు రాజకీయ నాయకుల్లో నరనరాన జీర్ణించుకుపోయి ఉన్న. పొద్దు తిరుగుడు పువ్వు తత్వం స్వార్థపు ఆలోచనలు వీడాలి అనే విషయాన్ని వ్యంగంగా వివరించిన కథ "ఓరిడమ్మ బడవ........"

విద్యార్థులలోనే కాక ఎవరిలో అయినా ప్రోత్సాహం ద్వారా లభించే శక్తి గురించి ఆలోచింపజేసిన కథ "సాంబమూర్తి హరికథ శైలజమ్మ పాట"


ఇవి అన్ని మచ్చుకు కొన్ని మాత్రమే! కానీ ఆ అక్షరాల దారుల్లో నయనాల నడకలు సాగుతూ. రచయిత్రి దృశ్యమాన శైలి చత్రాలు, చేబూని. చేసే ఈ కథా ప్రయాణంలో ఎదురయ్యే అనుకూలాలన్నీ మధురమైన ఆస్వాదనలే.

సామాన్య విషయాన్ని అసమాన్య అంశంగా తీర్చిదిద్దాలి అనుకునే వారితో పాటు, మంచి తెలుగు కథా ప్రేమికులు విధిగ (కొని) చదవాల్సిన నేటికాలపు మంచి కథా సంపుటి ఇది.

పుస్తకం పేరు:- విజయ్ మహల్ సెంటర్,
పేజీలు: -144, వెల:-200/రి
ప్రతులకు:- రోహిణి వంజారి, సెల్:-99594 88088.

**సమీక్షకుడు:- డా: అమ్మిన శ్రీనివాసరాజు, ☎ 77298 83223.**

# చరిత్రకు అద్దం "మూడు దారులు"




జర్నలిజం లో నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవంతో దేవులపల్లి అమర్ రాసిన 'మూడు దారులు' పుస్తకం తెలుగునాట చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలకు ఒక గైడ్ లాంటిది. ముగ్గురు రాజకీయ నాయకులు- చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్ గురించి సాధికారి కం గా, ఉన్నట్లు ఉన్నట్లు, కుండబద్దలు కొట్టినట్లు అమర్ ఈ పుస్తకంలో తనదైన శైలితో విడమరచి చెప్పారు. ఆంధ్ర రాష్ట్రం.. ఆ తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు గురించి తెలుసుకోవాలంటే ఈ తరం యువత ఈ పుస్తకా న్ని ఎంచుకోవచ్చు. అలాగే ఎన్టీఆర్ కు 1984లో నాదెండ్ల భాస్కరరావు, 1995లో చంద్రబాబు వెన్నుపోటు పొడిచిన ఉదంతాల గురించి విపులంగా తెలుసుకోవాలన్నా ఈ పుస్తకాన్ని చదవవచ్చు. రచయిత సమగ్రంగా, సాధికారికంగా ఈ సంఘటనల గురించి రాయడం అభినందనీయం.

రాజకీయాలు ఇప్పుడు భ్రష్టుపోయాయని కొందరు అనుకుంటూ ఉండవచ్చు. కానీ ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా పనిచేసిన ప్రకాశం పంతులు అర్థంతరంగా పదవినుంచి దిగిపోవడానికి కూడా కాంగ్రెస్ నికృష్ట రాజకీయాలే కారణమని తెలుసుకుంటే, రాజకీయాలు అప్పట్లోనూ ఇలాగే ఉండేవన్నమాట అనిపిస్తుంది. ఈనాటి యువతరం కోసమే ఆనాటి పరిణామాలను గుదిగుచ్చినట్లు రచయితే స్వయంగా చెప్పారు కూడా.

సమకాలికులు, ఒకప్పుడు ప్రాణ స్నేహితులు అయిన వైఎస్ రాజశేఖరరెడ్డినీ, చంద్రబాబునాయుడినీ రచయిత ప్రతి విషయంలోనూ పోల్చి, చివరకు వైఎస్ దే పైచేయి అని నిరూపిస్తారు. ఇచ్చిన మాటకూ, నమ్మిన పార్టీకి కట్టుబడి ఉండటమే వైఎస్ రాజశేఖరరెడ్డి సిద్ధాంతమైతే, పదవి కోసం పార్టీలు మారడం చంద్రబాబు నైజమని రచయిత అభివర్ణిస్తారు. కాలేజీ రోజులనుంచీ ఈ ఇద్దరు నేతల వైఖరి ఎలా ఉండేదో కళ్లకు కట్టేలా వివరించారు. తన రాజకీయ జీవితంలో వైఎస్ కు రెండుసార్లు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చి చేజారిపోయినా ఆయన పార్టీకి కట్టుబడే ఉన్నారని చెబుతూ చంద్రబాబు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోగానే కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పి, తెలుగుదేశం పార్టీలో చేరిపోయారంటూ విమర్శిస్తారు.

1984లో ఎన్టీఆర్ కు నాదెండ్ల వెన్నుపోటు పొడవడం, 1995లో ఎన్టీఆర్ కు చంద్ర బాబు వెన్నుపోటు పొడవడం రెండూ ఒకటేనంటారు రచయిత. అయితే 1984 లో ఎన్టీఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిని చేసేం దుకు పోరాటం సల్పిన ప్రజాసా మికవాదులు 1995లో మిన్నకుండి పోవడాన్ని రచయిత ఎత్తిచూపుతారు. 1995లో ఎన్టీఆర్ పదవీభ్రష్టుడు కావడానికి ముందు వైస్రాయ్ హెూటల్లో చోటు చేసుకున్న సంఘటనలను రచయిత సవివరంగా రాయడం మెచ్చుకోదగిన విషయం. ఆ సమయంలో ఆంధ్రప్రభలో రిపోర్టర్ గా ఉన్న రచయిత, ఏ రోజుకారోజు వైస్రాయ్ సంఘటనలను కవర్ చేశారు. ఆ సాధికారికతతోటే తొమ్మిది రోజులపాటు జరిగిన సంఘటనలను ఆయన ప్రత్యేకంగా ఓ అధ్యాయంలో వివరించారు. 2019లో విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన జగన్ కూ రచయిత ఎక్కువ మార్కులే వేశారు. అభివృద్ధికీ, సంక్షేమానికీ మధ్య సమతుల్యత పాటిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని వివరించే ప్రయత్నం చేశారు.

ఇతివృత్తం ముగ్గురు నేతలకు సంబంధించినదే అయినా, గత ఏడు దశాబ్దాలలో తెలుగునాట రాజకీయాలలో చోటు చేసుకున్న ప్రముఖ సంఘటనలను గ్రంథస్థం చేసినందుకు రచయిత బహుదా ప్రశంసాపాత్రుడు.

మూడు దారులు , రాజకీయ రణరంగాన భిన్న ధృవాలు , రచన: దేవులపల్లి అమర్, పుటలు 207, వెల రూ. 395, ప్రతులకు రూపా పబ్లికేషన్స్ ప్రైవేటు లిమిటెడ్, 7/16, అన్సారీ రోడ్, ధర్యాగంజ్, న్యూఢిల్లీ-110002. ప్రతులు సంస్థ అన్ని బ్రాంచీలలో, అమేజాన్ లో , మరియు రచయిత నుంచి పొందవచ్చు. రచయిత ఫోన్: 9848048536.

**సమీక్షకుడు:- బి.ఎస్.రామకృష్ణ (బిఎస్ ఆర్). 9866667421**



## పోషకాహార సమృద్ధికి పామ్ ఆయిల్

విటమిన్ ఈ రూపం, టోకోట్రినాల్స్, వాటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. యాంటీఆక్సిడెంట్లు అంటే ఆక్సీకరణం, కాలు ష్యం మరియు రేడియేషన్ వంటి పర్యావరణ కారకాల వల్ల శరీరంలో ఉత్పత్తి అయ్యే హానికరమైన అణువుల వల్ల ఏర్పడే సెల్ డ్యామేజ్ను నిరోధించడం లేదా మందగించడం వంటి సామర్థ్యం గల పదార్థాలు. టోకోట్రినాల్స్ మరియు ఇతర యాంటీ ఆక్సిడెంట్లు గుండె జబ్బులు మరియు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంతో సహా సంభావ్య ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని నమ్ముతారు.పామాయిల్లో కనిపించే టోకోట్రినాల్స్ వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందించవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. అవి గుండెను రక్షించడం, మంటను తగ్గించడం మరియు క్యాన్సర్ను నిరోధించడం వంటి వాటితో సంబంధం కలిగి ఉన్నాయి. ఆక్సీకరణం వల్ల కలిగే నష్టాన్ని ఆపడం ద్వారా టోకోట్రినాల్స్ పనిచేస్తాయి.

ప్రస్తుతం పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ మరియు హోమ్ సైన్స్ విభాగంలో విజిటింగ్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్న అసోసి యేట్ ప్రొఫెసర్ ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్ విభాగంలో, ఉమెన్స్ యూని వర్సిటీ, డాక్టర్ మీనా మెహతా వివరాలు అందిస్తూ... అరచేతిలో ఉండే టోకో ట్రినాల్స్ మరియు యాంటీ ఆక్సిడెంట్ల యొక్క విశేషమైన ఆరోగ్య ప్రయోజనాలను నొక్కి చెప్పింది.

## ఆర్కైవల్ కన్జర్వేటర్ ప్రోగ్రామ్‌లో
# 1000 మంది అభ్యర్థులు నైపుణ్యాభివృద్ధి


న్యూఢిల్లీ, : నైపుణ్యాభివృఎద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ప్రసార వ్యవస్థ మరియు వినోద నైపుణ్యాల సంఘం యంగ్ ఉమెన్ క్రిస్టియన్ అసోసియేషన్ లో - సమలేఖన ఆర్కైవల్ కన్జర్వేటర్ ప్రోగ్రామ్ను ప్రారంభించింది. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని భారత జాతీయ పురావస్తు శాఖ సహకారంతో న్యూఢిల్లీలో. రికార్డుల డిజిటలైజేషన్ను ప్రారంభించడానికి పాత మరియు దెబ్బతిన్న పత్రాలను పునరుద్ధరించడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యం మరియు సాంకేతిక నైపుణ్యాలు కలిగిన 1000 మంది అభ్యర్థులకు ఈ కార్యక్రమం తగినంత భరోసా ఇస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నైపుణ్యాభివృఎద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ కార్యదర్శి అతుల్ కుమార్ తివారీ హాజరయ్యారు. అరుణ్ సింఘాల్, డైరెక్టర్ జనరల్,ఎన్ఏఐ డా. సంజయ్ గార్గ్, డిప్యూటీ డైరెక్టర్, ఎన్ఏఐ మరియు ఈ కార్యక్రమంలో ఎంఈఎస్సీ సిఈఓ మోహిత్ సోనీ కూడా ప్రముఖ వ్యక్తులు. భారత జాతీయ పురావస్తు శాఖ నేతృ ఎత్వంలోని సమగ్ర డిజిటలైజేషన్ ప్రయత్నాల ద్వారా దేశంలోని పౌరులందరికీ సుసంపన్నమైన జాతీయ డాక్యుమెంటరీ వారసత్వాన్ని సులభంగా అందుబాటులో ఉంచడం ఆర్కైవల్ కన్జర్వేటర్ ప్రోగ్రామ్ లక్ష్యం. 90 గంటల సమగ్ర శిక్షణా మాడ్యూల్స్, ప్రాక్టికల్ వరా వ్ల మరియు ప్రయోగాత్మక అనుభవం ద్వారా, పాల్గొనేవారు పునరుద్ధరణ పద్ధతులు, ఆర్కైవల్ ఉత్తమ టెక్నిక్స్, మెటాడేటా నిర్వహణ మరియు డిజిటల్ సంరక్షణ వ్యూహాలలో నైపుణ్యాన్ని పొందుతారు. వద్ద భద్రపరచబడిన 2.25 కోట్ల డేటా యొక్క ఖచ్చితమైన మరమ్మత్తు మరియు పునర్వ్యవస్థీకరణ సులభతరం చేయడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది, ఎక్కువ చారిత్రక అవగాహనను పెంపొందించడం మరియు సమగ్రతను ప్రోత్సహించడం. రెండు సంవత్సరాలలో విస్తృఎతమైన లభ్యత మరియు సుసంపన్నమైన వారసత్వాన్ని సంరక్షించేలా చారిత్రక రికార్డులను డిజిటల్ ఫార్మాట్లుగా మార్చాలని ఈ ప్రోగ్రామ్ మరింత ఆకాంక్షిస్తుంది.



ఈ సందర్భంగా ఎంఎస్డిఈ సెక్రటరీ అతుల్ కుమార్ తివారీ మాట్లాడుతూ, అమృఎత్ కాల్ యొక్క ఈ యుగంలో, చారిత్రక డేటాను సంరక్షించడాన్ని మేము చాలా విలువైనదిగా భావిస్తున్నాము, దాని ప్రాముఖ్యతను భావితరాలకు మాత్రమే కాకుండా ప్రపంచ వేదికపై భారతదేశం యొక్క విశిష్టమైన గతాన్ని ప్రదర్శించడానికి కూడా మేము అర్థం చేసుకున్నాము. ఒక వినూత్న నైపుణ్యం కార్యక్రమంలో తో మా భాగస్వామ్యం ప్రత్యేక రంగాలలో ప్రవీణులైన నిపుణులను ప్రోత్సహించడంలో మా అంకితభావాన్ని ఉదహరిస్తుంది. మేము నైపుణ్యం అభివృఎద్ధికి అపరిమితమైన అవకాశాలను సాధిస్తున్నప్పటికీ, కఠినమైన ప్రమాణాలు మరియు అంచనాలను నిర్వహించడానికి మా నిబద్ధతలో మేము స్థిరంగా ఉంటాము, శ్రేష్ఠత మన దేశం యొక్క పురోగతికి సంబంధించిన విజన్ తో ప్రతిధ్వనిస్తుంది. ప్రోగ్రామ్ ధృఎవీకరించబడిన అభ్యర్థులు కొనసాగుతున్న డిజిటలైజేషన్ ప్రాజెక్టుకు సమర్థవంతంగా సహకరించడానికి, చారిత్రక రికార్డులకు ప్రాప్యతను మెరుగుపరచడానికి మరియు సాంస్కృఎతిక వారసత్వం యొక్క దీర్ఘకాలిక సంరక్షణను నిర్ధారించడానికి బాగా సన్నద్ధమవుతారు. అదనంగా, ఇది రాష్ట్ర-స్థాయి సంస్థలు మరియు సంస్థల్లో యువతకు ఉపాధి అవకాశాలను విస్తృఎతం చేస్తుంది, తద్వారా సమాజానికి పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరుస్తుంది. ఇది డిజిటలైజేషన్ యొక్క పెరుగుతున్న అవసరం మరియు దేశంలోని పురావస్తు రంగంలో పౌరులకు సులభంగా అందుబాటులో ఉంచాలనే ప్రభుత్వ దృఎష్టితో కూడా క్రమపద్ధతిలో చేయబడింది.

భారత జాతీయ పురావస్తు శాఖలో మరియు ఆర్కైవల్ డిజిటలైజేషన్ ప్రయత్నాలలో నిమగ్నమై ఉన్న రాష్ట్ర-స్థాయి సంస్థలలో అభ్యర్థులకు అవసరమైన నైపుణ్యాల సముపార్జన కూడా మెరుగుపడుతుంది. పాల్గొనేవారు పునరుద్ధరణ పద్ధతులు, డాక్యుమెంటేషన్ మరియు నిర్వహణలో మరింత నైపుణ్యాన్ని పొందుతారు, వాటిని ఆర్కైవల్ విభాగంలో విలువైన ఆస్తులుగా ఉంచుతారు. చారిత్రక మరియు విలువైన రికార్డుల సంరక్షణ, పునరుద్ధరణ మరియు నిర్వహణకు ఆర్కైవల్ కన్జర్వేటర్ బాధ్యత వహిస్తారు. ఈ రికార్డులు మాన్యుస్క్రిప్ట్లు, పుస్తకాలు, మ్యాప్లు, ఛాయాచిత్రాలు, ఆడియో రికార్డింగ్లు, డిజిటల్ ఫైల్లు మరియు ఇతర ఆర్కైవల్ మెటీరియల్ల వంటి విస్తృఎత శ్రేణి మెటీరియల్లను కలిగి ఉంటాయి. నైపుణ్యం కలిగిన కన్జర్వేటర్ పత్రాల గుర్తింపు, రికార్డులను నిర్వహించడం మరియు పత్రాల సంరక్షణ మరియు పునరుద్ధరణ పదదతిలో కీలక పాత్ర పోషిస్తారు. సాంకేతికత మరియు సహకారం యొక్క శక్తిని ఉపయోగించడం ద్వారా, భౌగోళిక సరిహద్దులను అధిగమించి, మన సమష్టి చరిత్రపై లోతైన ప్రశంసలతో భావి తరాలను శక్తివంతం చేసే శక్తివంతమైన డిజిటల్ భాండాగారాన్ని రూపొందించాలని భారత జాతీయ పురావస్తు శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. సంబంధిత ప్రమాణాలు మరియు మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండేలా చూసుకుంటూ రికార్డుల సమగ్రత, ప్రామాణికత మరియు భద్రతను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను కూడా ఈ కార్యక్రమం నొక్కి చెబుతుంది.

### హైదరాబాదులో దక్షిణాఫ్రికా పర్యాటకం
## ప్రత్యేక కార్పొరేట్ థింక్ ట్యాంక్ ఆతిథ్యం



హైదరాబాదు : వార్షిక ఇండియా రోడ్ షో 2024 విజయవంతంగా పూర్తి అయిన అరువాత, దక్షిణాఫ్రికా పర్యాటకం తన ప్రోత్సాహక ప్రయాణ ప్రేరేపకము కార్పొరేట్ థింక్ ట్యాంక్, యొక్క మూడవ సంచికను ప్రారంభించింది. ఫిబ్రవరి 2 నాడు ముంబైలో తన అరంగేట్రం తరువాత, ఈ సీరీస్ ఫిబ్రవరి 23, 2024 నాడు ఢిల్లీకి, మార్చ్ 7 న బెంగుళూరుకు మరియు మార్చ్ 15 న చెన్నై చేరుకుంది మరియు మార్చ్ 22, 2024 నాడు హైదరాబాదులో ముగిసింది. ఈ చొరవకు విజయవంతమైన ముగింపుకు గుర్తుగా, పర్యాటక బోర్డు కార్పొరేట్ కొనుగోలుదారులతో 5 నగరాలలో సమావేశాలు నిర్వహించింది. దక్షిణాఫ్రికాలో ఇన్‌బౌండ్ ప్రోత్సాహక ప్రయాణాలకు సహకరించే అతిపెద్ద మార్కెట్లలో భారతదేశము ఒకటి. ఇదివరకటి ఎడిషన్స్ యొక్క విజయాన్ని ప్రదర్శిస్తూ, భారతదేశ వ్యాపారాలకు కార్పొరేట్ ప్రయాణ అవసరాలను అర్థంచేసుకొనుటకు మరియు సులభతరం చేయుటకు కార్పొరేట్ థింక్ ట్యాంక్ కార్యక్రమాలు దక్షిణాఫ్రికా పర్యాటకానికి ఒక ఆవశ్యక వేదికగా నిలిచింది.

ఇటువంటి ఈవెంట్స్ ను ఏర్పాటు చేయడం అనేది పర్యాటక బోర్డు నిర్ణయం తీసుకునేవారితో కనెక్ట్ కావటానికి మరియు తన సంబంధాలను ధృఎఢపరచుకోవటానికి దోహదపడుతుంది. ఎంఎస్. నెలిస్వ ఎన్కాని, హబ్ హెడ్ మిడిల్ ఈస్ట్, ఇండియా మరియు ఈశాన్య-ఆసియా, దక్షిణాఫ్రికా పర్యాటకము చే నేతృఎత్వం వహించబడే కార్పొరేట్ థింక్ ట్యాంక్స్ అత్యధికంగా ఇంటరాక్టివ్ గా ఉండేందుకు మరియు ఆరోగ్యకరమైన స్వేచ్ఛా చర్చలలో పాల్గొనుటకు హాజరయ్యేవారికి ప్రోత్సహించుటకు ఎంచుకోబడ్డాయి. భారతదేశము నుండి అవుట్ బౌండ్ పర్యాటకం వీలైనంత శక్తివంతంగా మరియు సమర్థవంతంగా పనిచేస్తున్న సమయములో, ఇటువంటి సమావేశాలు త్వరిత రీకాల్ కొరకు సరైన పునాదిని ఏర్పాటు చేయడములో సహకరిస్తాయి మరియు సమావేశాలు, ప్రోత్సాహకాలు, సమావేశాలు మరియు ప్రదర్శన ప్రయాణ రంగాలలో పెరుగుతున్న డిమాండ్ పై క్యాపిటలైజ్ చేయడము లక్ష్యంగా కలిగి ఉంటాయి. సమావేశము సమయములో సంభాషణలు, కార్పొరేట్ ప్రయాణీకులకు వసతి కల్పించడం, క్లోస్డ్ డోర్ సమావేశాలు మరయు సెమినార్స్ నుండి ప్రోత్సాహక ప్రయాణాల కొరకు గమ్యస్థానము యొక్క యూఎస్పి వరకు దక్షిణాఫ్రికా యొక్క మౌలికసదుపాయాల నుండి భిన్నమైన అంశాలను ప్రస్తావించాయి. అని వివరించారు.

### నాటక రంగాన్ని విస్తరించడంలో
## బహుభాషా నాటకాల పాత్రలే కీలకం
### ప్రశంసలలో ముంచెత్తిన బహుభాషా నటి స్మితా బన్సల్



'కోరా కాగాజ్,' 'యే మేరీ లైఫ్ హై,' 'ఆశీర్వాద్,' మరియు 'బాలికా వధు' వంటి షోల లో మరపురాని ప్రదర్శనలతో ఖ్యాతి గడించిన స్మితా బన్సాల్ ఇప్పుడు భారతీయ టెలివిజన్లో అత్యంత ప్రజాదరణ పొందిన నటీనటులలో కొందరిలో ఒకటిగా పరిగణించబడుతున్నారు. అయితే, ఆమె కు నాటకరంగంపై కూడా లోతైన ఆసక్తి ఉంది. ఆమె 'హలో జిందగీ' నాటకంతో రచయితగ్రా అరంగేట్రం చేశారు. స్టేజ్ ప్రొడక్షన్ 'హమ్ దో హుమారే వో' మరియు జీ థియేటర్ టెలిప్లే 'చందా హై తు'లో కూడా ఆమె కనిపించారు. అంగవైకల్యం ఉన్న కొడుకును పెంచడంలో దంపతులకు ఎదురయ్యే ఇబ్బందులను వివరించే జయవంత్ దాల్వీ నాటకం ఇప్పుడు తెలుగు, కన్నడ భాషల్లోకి అనువదించబడుతోంది. స్మితా మాట్లాడుతూ మీరు వివిధ భాషలలోని నాటకాలను డబ్ చేస్తే, అవి ఖచ్చితంగా విభిన్న ప్రేక్షకులను ఆకర్షిస్తాయి. బహుభాషా నాటకాలు వస్తున్నాయి. థియేటర్ పరిధిని విస్తరించడంలో అవి కీలక పాత్ర పోషిస్తున్నాయి అని అన్నారు. 'చందా హై తూ'లో, శ్రీమతి శుక్లాగా స్మితా నటించారు. ఈ నాటకం గురించి స్మితా మాట్లాడుతూ 'చందా హై తు' అనేది తల్లిదండ్రులు తమ పిల్లల కోసం చేసే త్యాగాలకు సంబంధించినది. ఇది పేరెంట్హుడ్ యొక్క సవాళ్లు మరియు రివార్డ్లను చాలా సున్నితంగా చెబుతుంది. ఇది దక్షిణాదితో సహా ప్రతిచోటా ప్రేక్షకులతో లోతుగా కనెక్ట్ అవుతుంది అని అన్నారు. థియేటర్ అయినా లేదా స్మాల్ స్క్రీన్ అయినా, స్మితా తనను సవాలు చేసే ఇలాంటి పాత్రలను చేయటానికి ఆసక్తిని కలిగి ఉన్నారు. ఆమె మాట్లాడుతూ నేను ఒక నటి ని. విభిన్న ఫార్మాట్లు మరియు భాషలలో నటించడం నాకు స్ఫూర్తినిస్తుంది .. అని అన్నారు. దివంగత దర్శకుడు నిషికాంత్ కామత్ చిత్రీకరించారు మరియు అతుల్ పర్చురే వేదికపై దర్శకత్వం వహించారు, ఈ టెలిప్లేలో మానవ్ గోహిల్, సంజయ్ బాత్రా, ప్రసాద్ బర్వే మరియు పర్చురే కూడా నటించారు.

### 60 బ్యాంకింగ్ అవుట్‌లెట్ ఆరంభించిన
## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్



దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన హెచ్డిఎఫ్సి బ్యాంక్, ఈ రోజు ఆర్బిఐ నోటిఫైడ్ బ్యాంకింగ్ చేయని గ్రామీణ కేంద్రాల (యుఆర్సిలు) పాన్-ఇండియా అంతటా 60 బిజినెస్ కరస్పాండెంట్ (బిసి) బ్యాంకింగ్ అవుట్లెట్లను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ కొత్త అవుట్లెట్లు హెచ్డిఎఫ్సి బ్యాంక్ యుఆర్సి నెట్వర్క్ ఉనికిని 5,020 అవుట్లెట్లకు పెంచాయి. ముఖ్యంగా, బ్యాంక్ యొక్క ఏజెంట్ నెట్వర్క్లో 34% ఇప్పుడు 10,602 గ్రామాలలో అధికారిక ఆర్థిక ఉత్పత్తులు మరియు సేవలను అందిస్తోంది. సిఎస్సి ఈ జిఓవి సహకారంతో ఈ చొరవ చేపట్టబడింది. సూక్ష్మ వ్యాపారవేత్తలుగా వ్యవహరించే గ్రామ-స్థాయి పారిశ్రామికవేత్తల భౌతిక కేంద్రాల ద్వారా నేరుగా చివరి మైలు వరకు అవసరమైన బ్యాంకింగ్ సేవలను అందించడంలో ఇది సహాయపడుతుంది మరియు తక్కువ ప్రాంతాలలో ఉన్న సంఘాలను శక్తివంతం చేస్తుంది. హెచ్డిఎఫ్సి బ్యాంక్ రిటైల్ బ్రాంచ్ బ్యాంకింగ్-నార్త్, ఈస్ట్ సెంట్రల్, ఎబిసిపి రిటైల్ ఎఫ్ఎక్స్ గ్రూప్ హెడ్ శ్రీమతి స్మితా భగత్ ఈ అభివృఎద్ధి గురించి మాట్లాడుతూ, దేశంలోని మారుమూలలలో కూడా ఆర్థిక చేరికకు హెచ్డిఎఫ్సి బ్యాంక్ చాలా కట్టుబడి ఉంది. మా నెట్వర్క్లో దాదాపు 34% గణనీయమైన భాగం, ఆర్బిఐ నోటిఫైడ్ బ్యాంక్ చేయని గ్రామీణ కేంద్రాల్లో పని చేస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ఏఈపిఎస్ లావాదేవీలు, డిపాజిట్ సేవలు, ప్రభుత్వ-మద్దతుగల బీమా మరియు క్రెడిట్ సౌకర్యాలకు ప్రాప్యత వంటి కీలకమైన ఆర్థిక పరిష్కారాలను అందించడం ద్వారా మేము ఈ సంఘాలను శక్తివంతం చేయడం మరియు ప్రభుత్వ ఆర్థిక చేరిక ఎజెండాకు సహకరించడం లక్ష్యంగా పెట్టుకున్నాము. అని అన్నారు. సిఎస్సి ఎండి సంజయ్ రాకేష్ మాట్లాడుతూ బిసి కేంద్రాలలో విభిన్న శ్రేణి డిజిటల్ ఉత్పత్తులు మరియు సేవలను ప్రవేశపెట్టడాన్ని బ్యాంక్ పరిగణించాలని సూచించడం ద్వారా డిజిటల్ ఆవిష్కరణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ వ్యూహాత్మక చర్య నేరుగా పరివాహక ప్రాంతంలోని వినియోగదారులకు సమగ్ర బ్యాంకింగ్ సేవలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. అదనంగా, స్థానిక కస్టమర్ బేస్కు సంబంధిత ఆర్థిక ఉత్పత్తులు మరియు సేవలను అందించడం ద్వారా హెచ్డిఎఫ్సి బ్యాంక్ మరియు సిఎస్సి భాగస్వామ్యం ద్వారా తమ ఆదాయ సామర్థ్యాన్ని పెంచుకోవాలని యుఆర్ఎల్స్థానాల్లో బిసిలుగా పనిచేస్తున్న విఎస్ఈలకు రాకేష్ సలహా ఇచ్చారు.

## మోహన్ బాబు వర్సిటీలో గూగుల్ సర్టిఫికేషన్ కోర్సులు



తిరుపతి: పద్మశ్రీ డా. ఎం. మోహన్ బాబు దూరదృఎష్టితో 1992లో స్థాపించబడిన మోహన్ బాబు విశ్వవిద్యాలయం, టాటా స్ట్రైవ్ ఎంబియు 32వ వార్షిక దినోత్సవం మరియు డా. ఎం మోహన్ బాబు పుట్టినరోజు సందర్భంగా, ఈ కార్యక్రమాన్ని గౌరవ అతిథులుగా ప్రముఖ సినీ నటులు మోహన్ లాల్ మరియు ముఖేష్ రిషి ఆవిష్కరించారు. 100+ మంది విద్యార్థుల ప్రారంభ బ్యాచ్ని స్వాగతిస్తూ మొదటి కార్యక్రమం వచ్చే నెలలో ప్రారంభమవుతుంది. ఎంబియులో ప్రో-ఛాన్సలర్ విష్ణు మంచు హైలైట్ చేస్తూ, అందరికీ కలుపుకొని మరియు సాధికారతతో కూడిన విద్యా అనుభవాలను అందించాలనే డా. ఎం. మోహన్ బాబు యొక్క ప్రగాఢ నిబద్ధతకు మా వార్షిక దినోత్సవం నిదర్శనం. మేము ఈ మైలురాయిని జరుపుకుంటున్నప్పుడు, జీవితాలను మార్చడానికి అతని అచంచలమైన అంకితభావాన్ని మేము గౌరవిస్తాము. మరియు విద్య ద్వారా రాయలసీమ ప్రాంతానికి ఉజ్వల భవిష్యత్తును సృఎష్టిస్తున్నాము. ఇలాంటి కార్యక్రమాల ద్వారా, ప్రతి వ్యక్తికి విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి మరియు ప్రభావవంతంగా చేయడానికి ప్రయత్నిస్తున్న డా. ఎం మోహన్ బాబు మిషన్ను ప్రతిధ్వనించడంలో మేము స్థిరంగా ఉన్నాము. అనిఅన్నారు.

## హీరో విడా స్కూటీపై క్రేజీ ఆఫర్..
## రూ. 27,000 విలువైన ఫ్రీ సర్వీసెస్



హైదరాబాద్: ఆటో మొబైల్ మార్కెట్లో ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల హవా నడుస్తోంది. ఈ తరుణంలో కంపెనీలు కొనుగోలుదారులకు భారీ డిస్కౌంట్లు ప్రకటిస్తున్నాయి. బైక్లు, కార్లపై ఊహించని ఆఫర్లు ఇస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఫేమ్ 2 సబ్సిడీ మార్చి 31వ తేదీతో ముడియనుంది. ఈ క్రమంలో మోటార్ కంపెనీలు సేల్స్ రాబట్టుకునేందుకు ఆఫర్ల జాతర నడిపిస్తున్నాయి. తాజాగా హీరో విడా కంపెనీ తన స్కూటీపై అదిరిపోయే ఆఫర్ ప్రకటించింది. ఏకంగా ఐదేళ్ల వ్యాలిడిటీ ఇస్తూ సూపర్ ప్యాకేజ్ ఇస్తోంది. హీరో విడా వీ1 ప్రో ఎలక్ట్రిక్ స్కూటీ ఉన్న వాహనదారులు కంపెనీ ప్రకటించిన అడ్వాంటేజ్ ప్యాకేజీకి అర్హులని పేర్కొంది. ఈ అడ్వాంటేజ్ ప్యాకేజీలో రూ. 27,000 విలువైన ప్రయోజనాలు కల్పిస్తోంది. ఇందులో సర్వీస్, స్కూటీ మెయింటెనెన్స్ వంటివి వాహనదారులకు అందుబాటులో ఉంటాయి. అయితే ఈ ప్యాకేజీకి లిమిట్ ను కూడా కంపెనీ ప్రకటించింది. ఏప్రిల్ 31, 2024 వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉండనుంది. హీరో విడా స్కూటర్లలో ఉండే రెండు బ్యాటరీలపై కంపెనీ 5 సంవత్సరాల పాటు ఎక్స్ టెండెడ్ వారంటీని ప్రకటించింది. ఇందులో దేశవ్యాప్తంగా దాదాపు 2000 ఫాస్టెస్ట్ ఛార్జింగ్ పాయింట్లను ఫ్రీ యాక్సెస్ కింద ఈ ప్యాకేజీలో చేర్చింది. అంతేకాదు, ఈ విడా వర్క్ షాప్ లో ఫ్రీ సర్వీస్, ఫ్రీ వర్క్ అందిస్తుంది. అంతేకాదు, వారంలో 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా చేసింది. ముఖ్యంగా ఈ ప్యాకేజీలో వాహన భద్రత, సౌలభ్యం వంటివి అందిస్తుంది.

## పీబీ పార్ట్‌నర్స్ సరళీకృత బీమా ప్రయాణం కోసం మొబైల్ యాప్

బీమా విక్రయాలలో విప్లవాత్మక మార్పుకు పీబీ పార్ట్నర్ అందుబాటులోకి తెచ్చిన ఫిజిటల్ (ఫిజికల్ + డిజిటల్) విధానం భారతదేశ బీమా రంగంలో అగ్రగామిగా ఉన్న పీబీ పార్ట్నర్స్ పరిశ్రమను, ప్రత్యేకించి తక్కువ సేవలు అందుబాటులో ఉండే చిన్న, మధ్యతరహా (టైర్-2 మరియు టైర్-3) నగరాల్లో మార్పు తీసుకువచ్చేందుకు కట్టుబడి ఉంది. మొదటి నుంచి కంపెనీ తన ఏజెంట్ భాగస్వాములు డిజిటల్ పరిష్కరణలను ఉపయోగించి, కాలం చెల్లిన ప్రక్రియలను క్రమబద్ధీకరించడంపై దృఎష్టి సారించింది. కేవలం మూడేళ్లలో, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా, కంపెనీ దేశంలోని అత్యంత మారుమూల ప్రాంతాల్లోని వినియోగదారులకు కూడా తమ సేవల పరిధిని విస్తరించారు. సంప్రదాయ ఏజెంట్ భాగస్వాముల నెట్వర్క్ను, డిజిటల్ పరికరాలతో సజావుగా ఏకీకృఎతం చేయడం ద్వారా, పీబీ పార్ట్నర్స్ సంక్లిష్ట ప్రక్రియల వంటి సాధారణ సవాళ్లను పరిష్కరించింది. అంతేకాకుండా, వారి మొబైల్ యాప్ అంతరాన్ని తగ్గిస్తూ, ఏజెంట్ భాగస్వాములకు సరళీకృఎత బీమా ప్రయాణాన్ని అందిస్తుంది. బీమా పాలసీలను విక్రయించడంలో వారికి వేగవంతమైన అనుభవాన్ని అందిస్తుంది. పీబీ పార్ట్నర్స్ ద్వారా ఫిజిటల్ (ఫిజికల్ + డిజిటల్) విధానాన్ని పరిచయం చేయడం ద్వారా పాలసీని విక్రయించే సంక్లిష్ట ప్రక్రియను సరళం చేస్తుంది. ఈ యాప్ బీమా పరిశ్రమలో గణనీయమైన మార్పును సూచిస్తూ, బీమా విక్రయాలను సరళం చేసేందుకు భౌతిక, డిజిటల్ మూలకాల అంతరాయం లేని మిశ్రమాన్ని పరిచయం చేస్తోంది.




మొబైల్ యాప్ తన ఏజెంట్ భాగస్వాముల అనుభవాన్ని మెరుగుపరచడం, వారు సాఫీగా పని చేసేలా చేయడాన్ని లక్ష్యంగా నిర్దేశించుకుంది. నిర్ణయం తీసుకునేందుకు ఉపయుక్తమైన సమాచారానికి యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్ఫేస్ పీబీ పార్ట్నర్స్ మొబైల్ యాప్ వినియోగదారు -స్నేహపూర్వక ఇంటర్ఫేస్ కాగా, ఆరోగ్యం, జీవితం మరియు మోటారు బీమా విభాగాలలో విభిన్న అవసరాలను పరిష్కరిస్తుంది. వినియోగదారుల విభిన్న అవసరాలకు అనుగుణంగా, బీమా ప్లాన్లను తక్షణమే అంచనా వేసేందుకు, అనుకూలీకరించేందుకు ఏజెంట్ భాగస్వాములను అనుమతిస్తుంది. వారి రోజువారీ కార్యకలాపాలలో ఏజెంట్ భాగస్వాములకు సహాయం చేసేందుకు అనుకూలమైన ట్యాబ్లతో యాప్ అమర్చబడి ఉంటుంది. ఈ ట్యాబ్లలో సెల్, లీడ్స్, బుకింగ్లు మరియు హెల్ప్ ఉండగా, ఇవి ప్రతి ఒక్కటీ ప్రత్యేక ప్రయోజనాన్ని అందిస్తాయి.

సెల్ విభాగంలో, ఏజెంట్ భాగస్వాములు కోట్లను అభ్యర్థించవచ్చు. అయితే, లీడ్స్ విభాగం ఏజెంట్ భాగస్వాములు పొటెన్షియల్ లీడ్లను సమర్థవంతంగా నిర్వహించుకుంటూ, ట్రాక్ చేయడంలో సహాయపడేలా రూపొందించారు. ఇది ఏ అవకాశాన్ని కోల్పోకుండా నిర్ధారిస్తుంది. ఏజెంట్ భాగస్వాములు పనిని సజావుగా కొనసాగించడానికి అనుమతిస్తూ, గతంలో వారు వదిలి పెట్టిన చోటుకు చేర్చుతుంది. బుకింగ్ విభాగంలో, ఏజెంట్ భాగస్వాములు బుక్ చేసిన పాలసీల సమర్థవంతమైన నిర్వహణను నిర్ధారిస్తూ, సమగ్ర పాలసీ డేటాకు యాక్సెస్ను అందిస్తుంది. ఇక్కడ, ఏజెంట్ భాగస్వాములు పాలసీ వివరాలను సమీక్షించుకునేందుకు, సంబంధిత పత్రాలను డౌన్లోడ్ చేసుకునేందుకు, అలాగే ఏవైనా సమస్యలను వెంటనే పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఈ ఫీచర్ ఏజెంట్ భాగస్వాములు అవసరమైన మొత్తం సమాచారాన్ని వారి చేతివేళ్ల కొనలపై ఉండేలా చూస్తుంది. విక్రయాలతో పాటు, ఏజెంట్ భాగస్వాముల పని ఉత్పాదకతను పెంపొందించడంలో పీబీ పార్ట్నర్స్ యాప్ కీలక పాత్ర పోషిస్తుంది. క్రమబద్ధీకరించబడిన కమ్యూనికేషన్ ఛానెల్ అందుబాటులో ఉండడం ద్వారా, ఏజెంట్ భాగస్వాములు సులభంగా యాప్ సహాయంతో తమ సందేహాలను నివృఎత్తి చేసుకోవడం, సహాయం కోరడం, తమ ప్రశ్నలను సంధించడం చేయవచ్చు. ఈ వేగవంతమైన మద్దతు వ్యవస్థ ఏజెంట్ భాగస్వాములకు మద్దతు, విలువైన అనుభూతిని అందిస్తూ, సానుకూల పని విధానానికి దోహదపడుతుంది. పీబీ పార్ట్నర్స్ మొబైల్ యాప్ ముఖ్యంగా భారతదేశంలోని చిన్న పట్టణాలు, నగరాల్లో ఆర్థిక చేరిక మరియు డిజిటల్ సాధికారతను ప్రోత్సహించే బ్రాండ్ భారీ లక్ష్యానికి అనుగుణంగా ఉంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంపై దృఎష్టి సారించడం ద్వారా, బీమాదారులు, ఏజెంట్ భాగస్వాములు, వినియోగదారులను అనుసంధానం చేయాలని పీబీ పార్ట్నర్స్ యోచిస్తోంది. దీన్ని వినియోగించే ప్రతి ఒక్కరికీ విన్-విన్ పరిస్థితిని సృఎష్టిస్తుంది. భారతదేశం వ్యాప్తంగా బీమాను మరింత జనాదరణ పొందేలా చేయడమే కంపెనీ లక్ష్యం.. దేశంలోని ప్రతి మూలకు పీబీ పార్ట్నర్స్ విస్తరణ దాని ఉనికిని విస్తరించడంతో పాటు మైక్రో-ఎంటర్ప్యానర్లను కూడా సృఎష్టించింది. ఈ యాప్ పీబీ పార్ట్నర్స్ పాయింట్ ఆఫ్ సేల్ పర్సన్ () విభాగాన్ని మరింత బలోపేతం చేస్తుంది. స్వతంత్ర ఏజెంట్ భాగస్వాముల ద్వారా అత్యుత్తమ కస్టమర్ అనుభవాన్ని అందిస్తుంది. ఏజెంట్ భాగస్వాములు తమ పాత్రల్లో విజయం సాధించేందుకు అవసరమైన సాధనాలు, వనరులతో సాధికారత కల్పించేలా మొబైల్ యాప్ను రూపొందించారు. భారతదేశంలోని ప్రముఖ బీమా సంస్థల నుంచి అత్యుత్తమ బీమా ప్లాన్లను సులభంగా సరిపోల్చేందుకు, ఎంచుకునేందుకు ఏజెంట్ భాగస్వాములను ఈ యాప్ అనుమతిస్తుంది. ఇది ఎప్పుడైనా, ఎక్కడైనా పని చేసే సౌలభ్యాన్ని అందిస్తుంది. ముఖ్యంగా ఏజెంట్ భాగస్వాములు వారి మొత్తం బీమా వ్యాపారాన్ని వారి అదుపులో, జేబులో ఉంచుకునేందుకు అనుమతిస్తుంది.

## కెఎల్ఎం సర్కిల్ వద్ద పాడైన సహజవాయువు పైపులైన్

తిరుపతి, : తిరుపతి జిల్లా లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్కు అధీకృఎత సంస్థ ఏజిపి ప్రథమ్ సంస్థ వేసిన సహజ వాయువు పైప్లైన్, తిరుపతి-చిత్తూరు రోడ్డు సమీపంలో కెఎల్ఎం సర్కిల్ వద్ద ఇటీవల వంతెన నిర్మాణ పనుల సమయంలో పాడైంది. ఈ 125 ఎంఎం మీడియం డెన్సిటీ పాలిథిలిన్ సహజ వాయువు పైప్లైన్ మౌలిక సదుపాయాన్ని సంబంధిత ప్రభుత్వ అధికారుల నుండి తగిన ధ్రువీకరణ మరియు అనుమతులతో ఏర్పాటు చేయడం జరిగింది, ఇది 220 ఎల్సి-7 ఎంఏ జిప్ రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన మెకానికల్ ఎక్స్కవేటర్ పనుల కారణంగా తీవ్రంగా దెబ్బతింది. పైప్లైన్లో ఏర్పడిన నష్టాన్ని పునరుద్ధరించడానికి ఏజిపి ప్రథమ్ సంస్థ వేగవంతంగా స్పందించటం తో పాటుగా ఈ ప్రాంతంలో గ్యాస్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించింది. ఇరు పక్షాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆన్-గ్రౌండ్ వర్క్ చేయడానికి, ఏజిపి ప్రథమ్ సంస్థ బ్రిడ్జి కాంట్రాక్టర్తో కలిసి మార్చి 14, 2024న జాయింట్ సైట్ సర్వే నిర్వహించి, వేసిన పైప్లైన్ మార్గాన్ని చూపించారు.

## పసిడి తగ్గినా, వెండి దూకుడు
### - తెలుగు రాష్ట్రాల్లో ఈ రోజు బంగారం, వెండి ధరలు ఇవి



యూఎస్ డాలర్ వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపడంతో అంతర్జాతీయ మార్కెట్లో రికార్డ్ స్థాయి నుంచి గోల్డ్ రేటు దిగి వస్తోంది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,167 డాలర్ల వద్ద ఉంది. ఈ రోజు, మన దేశంలో 10 గ్రాముల ఆర్నమెంట్ బంగారం (22 కేరెట్లు) ధర 100 రూపాయలు, స్వచ్ఛమైన పసిడి (24 కేరెట్లు) ధర 110 రూపాయలు, 18 కేరెట్ల గోల్డ్ రేటు 80 రూపాయల చొప్పున తగ్గాయి. కిలో వెండి రేటు రూ 1,000 పెరిగింది.

**తెలంగాణలో బంగారం, వెండి ధరలు**

హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ 61,250 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర ఛ 66,820 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర రూ 50,190 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్లో రూ 80,500 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది.

**ఆంధ్రప్రదేశ్లో బంగారం, వెండి ధరలు**

విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర రూ 61,250 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర రూ 66,820 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర రూ 50,190 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర రూ 80,500 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.

**దేశంలోని వివిధ నగరాల్లో పసిడి ధరలు**

చెన్నైలో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర రూ 61,850 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ 67,470 కి చేరింది. కోయంబత్తూరులోనూ ఇదే రేటు అమల్లో ఉంది.

ముంబయిలో ( 22 క్యారెట్ల బంగారం ధర రూ 61,250 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ 66,820 కి చేరింది. పుణెలోనూ ఇదే రేటు అమల్లో ఉంది.

దిల్లీలో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర రూ 61,400 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ 66,970 గా నమోదైంది. జైపూర్, లక్నవూలోనూ ఇదే రేటు అమల్లో ఉంది. కోల్కతా 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర రూ 61,250 గా, 24 క్యారెట్ల బంగారం ధర రూ 66,820 గా ఉంది. నాగ్పూర్లోనూ ఇదే రేటు అమల్లో ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర రూ 61,250 గా, 24 క్యారెట్ల బంగారం ధర రూ 66,820 గా ఉంది. మైసూరులోనూ ఇదే రేటు అమల్లో ఉంది.

కేరళలో ( ) 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర రూ 61,250 గా, 24 క్యారెట్ల బంగారం ధర రూ 66,820 గా ఉంది. భువనేశ్వర్లోనూ ఇదే రేటు అమల్లో ఉంది.

### ఈవీలతో సిద్ధమవుతున్న
# వాహన తయారీ సంస్థలు

డిల్లీ: దేశీయ వాహన తయారీ సంస్థలు వివిధ రకాల విద్యుత్తు వాహనాలను ( ) మార్కెట్లోకి తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. స్వచ్ఛ ఇంధన వాహనాలకు ప్రభుత్వం నుంచీ దన్ను లభిస్తోంది. ఇటీవలే కేంద్రం ఇ-మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ 2024ను తీసుకొచ్చింది. 2024 ఏప్రిల్ నుంచి 4 నెలల కోసం రూ.500 కోట్లు కేటాయించింది. ఈ క్రమంలో డిమాండ్కు అనుగుణంగా మారుతీ సుజుకీ, హ్యుందాయ్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్ వంటి సంస్థలు కొత్త మోడళ్లను సిద్ధం చేస్తున్నాయి. మహీంద్రా నుంచి ఐదు.. 2025 జనవరి నుంచి వచ్చే కొన్నేళ్లలో ఐదు కొత్త విద్యుత్తు వాహనాలను విడుదల చేయనున్నట్లు మహీంద్రా అండ్ మహీంద్రా ( ) సీఈఓ నలినీకాంత్ గొల్లగుంట తెలిపారు. ఈ ఎస్యూవీలను మహీంద్రా ప్లాట్ఫామ్పై రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఈవీ రంగంలో అగ్రస్థానంలో ఉండాలనే దీర్ఘకాల లక్ష్యంలో భాగంగానే వీటిని తీసుకొస్తున్నామన్నారు. 2027 నాటికి తమ పోర్ట్ఫోలియోలో 20-30 శాతం విద్యుత్తు వాహనాలే ఉండేలా ప్రణాళికలు రచిస్తున్నామని తెలిపారు.



**ఎనిమిదేళ్లలో ఆరు మారుతీ ఈవీలు..**

ఈవీల్లో మారుతీ సుజుకీ ( ) పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోందని కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (కార్పొరేట్ వ్యవహారాలు) రాహుల్ భారతీ వెల్లడించారు. 2024-25లో 550 కిలోమీటర్ల రేంజ్తో ఓ కారును విడుదల చేయనున్నట్లు తెలిపారు. అలా వచ్చే 7-8 ఏళ్లలో ఆరు రకాల ఈవీలను తీసుకొస్తామని చెప్పారు. అయితే, కర్బన రహిత రవాణా కోసం కేవలం ఈవీలే కాకుండా హైబ్రిడ్-ఎలక్ట్రిక్, సీఎన్జీ, బయో-సీఎన్జీ, ఇథనాల్ ఫ్లెక్స్ ఫ్యుయెల్.. వంటి సాంకేతికతలతోనూ వాహనాలు రావాల్సి ఉందన్నారు. వాటన్నింటిపై మారుతీ సుజుకీ పనిచేస్తోందని తెలిపారు.

**ఈవీల్లో హ్యుందాయ్ భారీ పెట్టుబడులు..**

తమ కంపెనీ వచ్చే పదేళ్లలో తమిళనాడులో రూ.26,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుందని హ్యుందాయ్ () వెల్లడించింది. అందులో భాగంగానే ఓ బ్యాటరీ తయారీ సంస్థను సైతం ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ సీఓఓ తరుణ్ గార్గ్ వెల్లడించారు. ప్రభుత్వం నుంచి లభిస్తున్న మద్దతు నేపథ్యంలో దేశీయ రవాణాలో త్వరలో ఈవీల వాటా పెరగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హ్యుందాయ్ ఇప్పటికే దేశంలో కోనా, అయోనిక్-5 ఈవీలను విక్రయిస్తోన్న విషయం తెలిసిందే.

**2026కు 10 హ్యుందాయ్ ఈవీలు..**

2026 నాటికి భారత్లో 10 విద్యుత్తు వాహనాలను విడుదల చేస్తామని టాటా మోటార్స్ ( ) అధికార ప్రతినిధి వెల్లడించారు. ఈ ఏడాది కర్వ్, హ్యారియర్ సహా నాలుగు మోడళ్లను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.

**లగ్జరీ కార్లలోనూ..**

లగ్జరీ కార్ల సంస్థలు సైతం ఈవీలను తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి. మెర్సిడెస్ బెంజ్ 2024లో 12 కార్ల మోడల్స్ను విడుదల చేయనుంది. వీటిలో మూడు ఈవీలేనని కంపెనీ అధికార ప్రతినిధి వెల్లడించారు. మరోవైపు ఆడీ ఇండియా ఇప్పటికే దేశంలో నాలుగు రకాల ఈవీలను విక్రయిస్తోంది. 2030 నాటికి తమ విక్రయాల్లో 50 శాతం విద్యుత్తు వాహనాల వాటా ఉండాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది.

సూర్య
హైదరాబాద్
సోమవారం
25 మార్చి 2024


# మెసేజింగ్ యాప్ నుంచే మాస్కోదాడి కుట్ర

మాస్కో: రష్యా రాజధాని మాస్కోలోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాలులో దాడి చేసిన ముష్కరులను కేవలం మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ నుంచే నడిపించినట్లు గుర్తించారు. నిందితులను బంధించినట్లు ఇప్పటికే రష్యా ప్రకటించింది. తమకు డబ్బులు, ఆయుధాలు ఇచ్చిన వారెవరో తెలియదని వారు చెబుతున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలను జాతీయ టీవీ చానెళ్లు ప్రసారం చేశాయి. నలుగురు నిందితులు, వారు వాడిన కారును చూపాయి. వీరిని బ్రియాన్స్క పశ్చిమ ప్రాంతంలో ఖట్సన్ అనే గ్రామం వద్ద రష్యా ప్రత్యేక దళాలు అరెస్ట చేశాయి. రాత్ర వేళ చిత్రీకరించిన ఈ దృశ్యాల్లో దళాలు ఒక వ్యక్తిని ప్రశ్నిస్తుండగా.. రష్యా యాసలో అతడు మాట్లాడుతున్నట్లు ఉన్నాయి. వీరంతా తజికిస్థాన్కు చెందిన వారని రష్యా ఎంపీ ఒకరు పేర్కొన్నారు. కింద కూర్చొని ఉన్న ఓ నిందితుడు మాట్లాడుతూ డబ్బుల కోసమే ప్రజలపై కాల్పులు జరిపాను అని చెబుతున్నట్లు స్పష్టంగా ఉంది. కొందరు 5 లక్షల రూబుళ్లను ఆఫర్ చేసినట్లు పేర్కొన్నాడు. అంతేకాదు.. వీటిల్లో సగం మొత్తం ఇప్పటికే స్వీకరించి ఓ బ్యాంక్ ఖాతాలో వేసినట్లు గుర్తించారు. తమను సంప్రదించి డీల్ కుదుర్చుకొని డబ్బు, ఆయుధాలు సరఫరా చేసినవారు ఎవరో తెలియదని పేర్లు చెప్పలేదని.. కేవలం టెలిగ్రామ్ యాప్ నుంచే సంప్రదించినట్లు వెల్లడించాడు. దాడి అనంతరం ఆయుధాలను రోడ్డుపక్కన పారేసినట్లు మరో దుండగుడు తెలిపాడు. ఇక నిందితులపై దళాలు దాడి చేస్తున్న వీడియోలు కూడా బయటకు వచ్చాయి. తమ దళాలు ఎఫ్ఎస్బీతో కలిసి నిందితులను అరెస్టు చేసినట్లు చెచెన్ నాయకుడు రంజాన్ కదిరోవ్ పేర్కొన్నాడు.

మాస్కోపై జరిగిన దాడిలో ఇప్పటి వరకు దాదావు 133 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మొత్తం 11 మంది అనుమానితులను అదుపులోకి తీసుకొన్నారు. ఈ దాడికి ఇస్లామిక్ స్టేట్ ఇప్పటికే బాధ్యత స్వీకరించింది. తాము మిషిన్గన్లు, బాంబులు, కత్తులతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పేర్కొంది.



# రాష్ట్రపతిపై సుప్రీంకోర్టులో పిటిషన్

● కేరళ సర్కార్ సంచలన నిర్ణయం..
● సభ ఆమోదించిన బిల్లులురాష్ట్రపతి పరిశీలనకు పంపిన గవర్నర్
● కారణాలు లేకుండా బిల్లులను రాష్ట్రపతి జాప్యం చేస్తున్నారని ఆరోపణలు
● పలు బిల్లులను నిలుపుదల చేయడంపై విజయన్ సర్కార్ అభ్యంతరం
● కేంద్ర-రాష్ట్ర సంబంధాలతో ముడి పడక పోయినా రాజ్యాంగ విరుద్ధ చర్యలు



త్రివేంద్రం.. కేరళ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. బిల్లులను ఆమోదించకుండా జాప్యం చేస్తున్నారంటూ పినరయి విజయన్ సర్కార్ ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ క్రమంలో గవర్నర్ అరిఫ్ మహ్మద్ఖాన్, రాష్ట్రపతి ముర్ముపై సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను ఆమోదించకుండా తమ వద్ద పెట్టుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని అందులో ప్రస్తావించారు. ఇది ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధ చర్యగా ప్రకటించాలని అందులో కోరింది.

కేరళ శాసనసభ నాలుగు బిల్లులను ఆమోదించింది. వాటిలో యూనివర్సిటీ చట్టాల బిల్లులకు సంబంధించి నాలుగు, మరో మూడు బిల్లులను కూడా ఆమోదించి గవర్నర్ వద్దకు పంపింది. వాటిపై సంతకం పెట్టకుండా రాష్ట్రపతి పరిశీలనకు పంపారు. దీన్ని విజయన్ సర్కార్ తప్పుబట్టింది. ఎలాంటి కారణాలు లేకుండా బిల్లులను రాష్ట్రపతి జాప్యం చేయడాన్ని ఆరోపించింది. ఈ బిల్లులను నిలువుదల చేయడంపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. అధికరణ 32 ప్రకారం గవర్నర్ ఆరిఫ్ఖాన్ చర్యలను తప్పుబట్టింది విజయన్ సర్కార్. బిల్లులోని అంశాలు కేంద్ర-రాష్ట్ర సంబంధాలతో ముడిపడి లేకపోయినా వాటిని రాష్ట్రపతికి పంపడాన్ని ప్రశ్నించింది. ఈ తరహా చర్యలు రాజ్యాంగ విరుద్ధమని అభిప్రాయపడింది. కేంద్రాన్ని, రాష్ట్రపతి కార్యదర్శిని, గవర్నర్ను, ఆయన అదనపు కార్యదర్శిని ప్రతివాదులుగా చేర్చింది.

అంతకుముందు బిల్లులపై నెలల తరబడి గవర్నర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని ప్రశ్నిస్తూ గతంలో కేరళ సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గతేడాది నవంబర్ 20న సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేయడంతో బిల్లులను గవర్నర్.. రాష్ట్రపతికి పంపారు. అదేనెల 29న ప్రభుత్వ పిటిషన్ను విచారించిన కోర్టు.. గవర్నర్ చర్యలను తప్పుబట్టింది. ఈ క్రమంలో గతనెల 29న మూడు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. మరో నాలుగు బిల్లులపై నిర్ణయం తీసుకోలేదు. ఇందుకు కారణాలు తెలపాలని పిటిషన్లో కేరళ సర్కార్ పేర్కొంది. బిల్లులన్నీ రాష్ట్ర పరిధికి సంబంధించినవని, వీటిని ఆపడమంటే సమాఖ్య వ్యవస్థకు నష్టం కలిగించడమేనని ప్రస్తావించింది.

చాన్నాళ్లుగా గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ఖాన్- విజయన్ సర్కార్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. కొద్ది రోజుల కిందట కేరళలోని ఓ యూనివర్సిటీకి గవర్నర్ వెళ్లినప్పుడు అక్కడ ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు అడ్డుకుంటున్నారు. అంతేకాదు ఆయన కాన్వాయ్ని అడ్డుకుని నిరసన తెలిపారు. గవర్నర్ ఎక్కడికి వెళ్లినా ఇలాంటి నిరసనలే ఎదురవుతున్నాయి. ఓసారైతే గవర్నర్ తన కాన్వాయ్ దిగి ఓ హోటల్ వద్ద నిరసన తెలిపిన ఘటనలూ లేకపోలేదు.

# జైలు నుంచి కేజ్రీ పాలన..

## సీఎం హెూదాలో తొలి ఆదేశాలు!



న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టయిన సీఎం అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచి పాలన మొదలుపెట్టారు. అరెస్టయిన తర్వాత తొలిసారి ముఖ్యమంత్రి హోదాలో ఆదేశాలు జారీ చేశారు. జల మంత్రిత్వ శాఖకు నోట్ ద్వారా ఆదేశించారని పార్టీ వర్గాలు వెల్లడించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ఢిల్లీ ఆర్థిక మంత్రి అతిశి ఆదివారం నిర్వహించనున్న మీడియా సమావేశంలో వెల్లడించనున్నారు.కాగా, లిక్కర్ పాలసీ కేసులో ఈ నెల 21న కేజ్రీవాల్ అరెస్టయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన ఈడీ కస్టడీలో ఉన్నారు. కోర్టు ఆయనకు మార్చి 29 వరకు కస్టడీ విధించింది. అయితే కేజ్రీవాల్ అరెస్టయినప్పటి నుంచి అవసరమైతే తమ నాయకుడు జైలు నుంచే సీఎంగా బాధ్యతలు నిర్వహిస్తారని ఆప్ నేతలు ప్రకటిస్తూ వస్తున్నారు. ఇదే విషయాన్ని తాము ఇప్పటికే చెప్పామని మంత్రి అతిశి అన్నారు. జైలు నుంచి పాలన సాగించడాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఆయన దోషిగా నిర్ధారణ కాలేదని, అందువల్ల ఆయన ఢిల్లీ సీఎంగానే కొనసాగుతారని చెప్పారు.

# కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే : మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 16 కార్పొరేషన్లు ఏర్పాటు చరిత్రాత్మక నిర్ణయం, ఇందిరమ్మ స్ఫూర్తి పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం, మంత్రిమండలి లో 16 కార్పొరేషన్లు ప్రకటించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, శాసనసభ మంత్రి మండలి లో ఉన్న మంత్రులందరికి అందరికీ, ప్రిన్సిపల్ సెక్రెటరీలకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తు జూబ్లీహిల్స్ లోని ఎంపీ, ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఉన్న ఫారెస్ట్, ఎన్విరాన్మెంట్, ఎండోమెంట్ శాఖల మంత్రివర్యులు కొండ సురేఖ మురళి నివాసంలోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, మేడ్చల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, వారితోపాటు సందీప్ వివేక్, బాణాల వెంకటేష్, అవినాష్, సంతోష్, చారి, నర్సి, విజయమ్మ, జయమ్మ, లక్ష్మి, రమ, పవన్, శ్రీకాంత్, బాబు టింకు తదితరులు పాల్గొన్నారు.

# రాంలీలా మైదాన్లో ఇండియా కూటమి మహార్యాలీ



ఢిల్లీ: లోక్సభ ఎన్నికలకు ముందు ప్రతిపక్షాల ఐక్యత, బలాన్ని ప్రదర్శించే లక్ష్యంతో ఇండియా కూటమి మార్చి 31న ఢిల్లీలోని రాంలీలా మైదాన్లో 'మహా

● కేజ్రీవాల్కు మద్దతుగా నిలవనున్న నేతలు ● ఇండియా కూటమి ప్రతిపక్షాల ఐక్యత, బలాన్ని ప్రదర్శించే లక్ష్యం ● మార్చి 31న 'మహా ర్యాలీ' నిర్వహిస్తామని ఢిల్లీ మంత్రి గోపాల్ రాయ్ ప్రకటన

ర్యాలీ' నిర్వహించనుందని ఢిల్లీ మంత్రి గోపాల్ రాయ్ ఆదివారం తెలిపారు. లిక్కర్ స్కాంలో సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. బీజేపీ నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని.. మార్చి 31 ఉదయం 10 గంటలకు జరిపే ర్యాలీలో పాల్గొనాలని రాయ్ దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. 'కేజ్రీవాల్ను అరెస్ట్ చేసిన తీరును దేశ వ్యాప్తంగా రాజ్యాంగాన్ని ప్రేమించే, గౌరవించే వారందరూ వ్యతిరేకిస్తున్నారు. ఇది కేవలం కేజ్రీవాల్ గురించి మాత్రమే కాదు. మొత్తం ప్రతిపక్షాన్ని తుడిచిపెట్టడానికి మోదీ కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తున్నారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నారు. అమ్ముడుపోవడానికి, తలవంచడానికి సిద్ధంగా లేని వారిపై కేసులు నమోదు చేసి.. జైళ్లో వేస్తున్నారు. ఈ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని బలోపేతం చేయడానికి, విస్తరించడానికి రాంలీలా మైదాన్లో ర్యాలీ నిర్వహించనున్నాం. ఇది ఇండియా కూటమి మహా ర్యాలీ అవుతుంది. ఢిల్లీ ప్రజలే కాదు దేశ ప్రజలందరూ.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే వారు రాంలీలా మైదానానికి రావాలని విన్నవిస్తున్నాంఅని రాయ్ అన్నారు. 'మహా ర్యాలీ' కేజ్రీవాల్ను రక్షించడానికి కాదు, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి అని ఢిల్లీ మంత్రి అతిషి అన్నారు. ఇండియా కూటమి రాంలీలా మైదానంలో 'మహా ర్యాలీ'ని నిర్వహిస్తోంది. ఇది అరవింద్ కేజ్రీవాల్ను రక్షించడానికి కాదు, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి. బీజేపీ ప్రతిపక్షంపై ఏకపక్ష దాడులు చేస్తోంది అని ఆమె అన్నారు.

# ఎన్నాళ్లీ వెట్టి చాకిరి

● కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి
● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో ఎంత కాలం వెట్టి చాకిరి చేయించుకుంటారని, వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివిధ ప్రభుత్వ శాఖలలో ముఖ్యంగా యూనివర్సిటీలలో విద్యాశాఖ, వైద్య, ఆరోగ్యశాఖ, వ్యవసాయ శాఖ, దేవాదాయ ధర్మదయ శాఖ, మున్సిపల్ కార్పొరేషన్లు, బీసీ/ఎస్సీ/ఎస్టీ సంక్షేమ శాఖలలో పనిచేస్తున్న ఒక లక్ష 50 వేలమంది కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అన్నారు. ఆదివారం బీసీ భవన్ లోసంఘం జాతీయ కన్వీనర్ సమన్వయం చేసిన కాంట్రాక్ట్/ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ గత రెండు నెలలుగా యూనివర్సిటీ మున్సిపల్, వైద్య - ఆరోగ్యశాఖలోని ఉద్యోగులు, మత్స్య శాఖ, విద్యాశాఖలోని సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు పెద్ద ఎత్తులో ఆందోళన చేస్తున్నారు. వీరి ఉద్యమాలకు ముఖ్య మంత్రి స్పందించాలని కోరారు. తాత్కాలిక ఉద్యోగులకు కూడా రెగ్యులర్ ఉద్యోగులకు యుండే అన్నీ అర్హతలు యున్నవి. వీరు పర్మనెంట్ చేయడానికి అన్నీ అర్హతలు యున్నవి. పోస్టుకు తగు విద్యార్హత యుంది. నోటిఫికేషన్ ద్వారా మెరిట్ కమ్ రోస్టర్ ద్వారా ఎంపిక చేశారు. వేరే ఉద్యోగాలను వదులుకొని వచ్చారు. ఈ ఉద్యోగాల చెరి అంకిత భావంతో పని చేస్తున్నందున వేరే ఉద్యోగంలోకి వెళ్లలేదు. వేరే ఉద్యోగ పోటీ పరీక్షలలో పాల్గొనే సమయం లేదు. 10 నుండి 17 సంవత్సరాలుగా ఇదే ఉద్యోగంలో పని చేస్తున్నారు. అపార అనుభవం సంపాదించారు. వేరే ఉద్యోగానికి వెళ్లడానికి ఉద్యోగ గరిష్ఠ వయోపరిమితి దాటి పోయింది. అన్నీ అంశాలను పరిగణలోకి తీసుకొని వీరిని పర్మినెంట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక ఉద్యోగుల ఉద్యోగాలకు రెగ్యులర్ ఉద్యోగాలకు ఉండే విధంగా అన్ని అర్హతలు ఉంటే పర్మనెంట్ చేయాలని సుప్రీంకోర్టు రాజస్థాన్ కేసులో తీర్పు చెప్పింది. అలాగే సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కూడా సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. ఈ తీర్పును అమలు చేయాలని కోరారు. దేశంలో అనేక రాష్ట్రాలలో ముఖ్యంగా తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాలలో అక్కడి ప్రభుత్వాలు కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేశారని అదే తరహాలో మన రాష్ట్రంలో పెర్మనెంట్ చేయాలని కోరారు. రోజు, రోజు ఉద్యమాల పెద్ద ఎత్తున లేస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చొరవ తీసుకోవాలని ఒక విధాన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సమావేశానికి రమేష్, గవ్వల భరత్, నీల వెంకటేష్, సుధాకర్ , వెంకటేష్, నందగోపాల్, రామ్మోహన్ జి, ఉదయ్ నేత, మోదీ రాందేవ్, నిఖిల్, వంశీ, బురన్న, శంకరయ్య, శివ ముదిరాజు, మణిమ్మ, మంగమ్మ, జ్యోతి, వాణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో గిరిజన ఓట్లు కీలకం

## పార్లమెంటరీ నియోజకవర్గాల కాంగ్రెస్ సమన్వయకర్తల సమావేశంలో బెల్లయ్య నాయక్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఆదివారం గాంధీ భవన్లో ఆదివాసి కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ, తెలంగాణ ఇన్చార్జ్ దీపా దాస్ మున్సి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవడం కోసం గిరిజనులను ఎన్నికలలో పూర్తిగా భాగస్వాములను చేసి ఎక్కువ ఓట్లు కాంగ్రెస్ పార్టీకి పడేటట్లు చేయడం ఎలా? అనే అంశంపై చర్చ జరిగింది. 17 పార్లమెంట్ నియోజకవర్గాల కోఆర్డినేటర్లు హాజరై వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు. వారి నియోజకవర్గాల్లో వాళ్లు ఇప్పటికే చేసిన ప్రయత్నాలను సమావేశానికి తెలియజేశారు. ఈ సమావేశంలో దీపాదాస్ మున్షి మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి నియోజకవర్గంలో కార్యకర్తల సమావేశాలను, తండా స్థాయి నాయకుల సమావేశాలను, అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా నిర్వహిస్తూ పార్లమెంట్ స్థాయిలో భారీ బహిరంగ సభను గిరిజనులతో ఏర్పాటు చేయాలని తెలియజేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనుల సహకారంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిందని, పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడం కొరకు గిరిజనులు ప్రధాన పాత్ర పోషించాలని కోరారు. మీకు ఏ సమస్య ఉన్నా పార్టీ నాయకత్వం చూసుకుంటుందని అందరితో సమన్వయంగా పని చేయాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం గిరిజనులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ రకంగా నైతే అత్యధిక గిరిజన ఓట్లు కాంగ్రెస్ పార్టీకి పడేటట్లు చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలో తీసుకురావడంలో కీలక పాత్ర పోషించినరో అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి, మరియు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారు చెబుతున్నట్టుగా 13 నుంచి 14 స్థానాలు గెలిచేటట్లుగా అందులో ప్రధాన భూమిక గిరిజనులది కావాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైస్ చైర్మన్ ఆర్ రఘు నాయక్ గారు రాష్ట్ర కో ఆర్డినేటర్లు గణేష్ నాయక్ గారు, బిక్షపతి నాయక్ గారు జిల్లాల అధ్యక్షులు హాజరై తమ సందేశాలను వినిపించారు.

# ఉల్టా..పల్టా

● పిల్లి పులైంది..పులి పిల్లైంది
● తెలంగాణలో మారుతున్న రాజకీయ సమీకరణలు
● కమలం-హస్తం మధ్య నలిగిపోతున్న గులాబీ దళం
● ఆసక్తికరంగా మారిన తెలంగాణ రాజకీయం



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. తొలి దశ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. నాలుగో విడతలో తెలంగాణలో 17 లోక్సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు పూర్త వంద రోజులు మాత్రమే గడిచాయి. మూడు నెలల కాలంలో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోయాయి. పులి పిల్లైంది..పిల్లి పులైంది అనే సామెతను గుర్తుచేస్తోంది తెలంగాణ రాజకీయం. అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ బలమైన రాజకీయ శక్తిగా ఉంది. ఆ పార్టీని ఢీకొట్టడమంటే సాధారణమైన విషయంకాదు. ఎత్తులకు పైఎత్తులు వేయాల్సిందే. కానీ కేవలం మూడు నెలల్లోనే సీన్ మొత్తం రివర్స్ అయింది. అధికారం పోయిన తర్వాత బీఆర్ఎస్ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. అధినేత నమ్ముకున్న వ్యక్తులే పార్టీని వీడి ఇతర పార్టీలో చేరిపోతున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్లో చేరేందుకు ఆసక్తి చూపించే వాళ్లంతా.. ప్రస్తుతం ఎప్పుడు పార్టీ వీడి వెళ్లిపోదామా..? అని ఆలోచిస్తున్న పరిస్థితి నెలకొంది. రాజకీయాలు ఎప్పుడూ ఒకేలా ఉండవని ఎందుకంటారో తెలంగాణలో పరిస్థితులు చూసి అర్థం చేసుకోవచ్చు .ఓవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, మరోవైపు రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ఆడుతున్న పొలిటికల్ గేమ్లో కారు పార్టీ ఇరుక్కుంది. బయటకు ఎలా రావాలో గులాబీ బాస్కు అర్థం కావడం లేదనే చర్చ జరుగుతోంది. ఓ వైపు గత కేసీఆర్ పాలనలో అక్రమాలపై విచారణలు, మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత అరెస్ట్తో బీఆర్ఎస్ విలవిలలాడుతోంది. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ వ్యవహరించిన తీరు చూసిన తెలంగాణ ప్రజలు ప్రస్తుత పరిస్థితులు చూసి అయ్యో పాపం అనే పరిస్థితులు కనిపించడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ భజన చేసిన నాయకులు.. ప్రస్తుతం ఆ పార్టీని వీడి బీజేపీ, కాంగ్రెస్లో చేరిపోతున్నారు. ఐదేళ్లపాటు బీఆర్ఎస్కు మళ్లీ అధికారం వచ్చే అవకాశం లేదు. ఐదేళ్ల తర్వాత రాజకీయం ఎలా ఉంటుందోనని.. నాయకులంతా సేఫ్ జోన్ కోసం అధికారంలో ఉన్న పార్టీల్లో చేరిపోతున్నారు. లోక్సభ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక బీఆర్ఎస్కు కష్టంగా మారింది. గతంలో బీఆర్ఎస్ టికెట్ కోసం పోటీపడే పరిస్థితి నుంచి.. ప్లీజ్ ఎన్నికల్లో పోటీ చేయండనే స్థాయికి చేరుకుంది. కొంతమంది సిట్టింగ్ ఎంపీలకు మళ్లీ పార్టీ టికెట్ ఇస్తుందని తెలిసినా.. ఇక్కడ ఉంటే గెలవలేమనే అంచనాతో.. ఎన్నికలకు ముందే బీజేపీ, కాంగ్రెస్లో చేరి టికెట్లు తెచ్చుకున్నారు.

# స్వచ్ఛంద సంస్థలు సమాజానికి ఉపయోగపడాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: స్వచ్ఛంద సంస్థలు సమాజానికి ఉపయోగపడాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మధుయాష్కి అన్నారు. ఆదివారం హైదరాబాదులో గంజి పరివార్ సేవా ట్రస్ట్ ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమం గంజి శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కర్నాటి గార్డెన్స్ వనస్థలిపురం,హైదరాబాదులో నిర్వహించిన ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ ఇంచార్జ్ మధు యాష్కి మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ లు హాజరైయ్యారు. రెండు సంవత్సరాల నుండి ట్రస్ట్ అనేక సామాజిక కార్యక్రమాలు, సామాజిక సేవలు, విద్యా వైద్య పరంగా పేదవారికి సేవా చేసే మార్గంలో వెళ్తున్న ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంజి శ్రీనివాస్ గారికి అభినందనలు తెలిపారు. మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థిగా నాకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించినందుకు అభినందనలు. నేను ఇప్పుడు ఎంపీ ఎన్నికల పోటీలో ఉన్నందున నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పద్మశాలి బంధువులను కోరడం జరిగింది. పేదవారికి ఎల్లవేళలా నావంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. గీత నేతకు ఉన్న సన్నిహితం చాలా దగ్గర, ట్రస్ట్ చాలా అద్భుతమైన సేవా కార్యక్రమాలు చేస్తూ సంగటితంగా మారటం సంతోషం. నావంతు సహాయం ఎప్పుడు ఉంటుందని మధుయాష్కిగౌడ్ చెప్పారు. నేటి సమాజంలో శ్రీనివాస్ లాంటి వారు చాలా ఉండటం తక్కువ, లేని దానిని సృష్టించి సమూహంగా మార్చి అనేక సేవలు చేయటం చాలా సంతోషమని, శ్రీనివాస్ ను రెండవసారి కూడా ఏకగ్రీవంగా అధ్యక్షులు గా సభ్యుల తీర్మానించటంతో శాలువా, గజమాలతో సభ్యుల సమక్షంలో సన్మానించారు. ఇంటి పేరును సార్ధకత చేసినందుకు ట్రస్ట్ కమిటీ వారిని అభినందించారు రాపోలు ఆనందభాస్కర్ గారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గంజి భాగ్యలక్ష్మి గారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న పరిణామాలకు భిన్నంగా జీవితం సాగించాలని, మహిళలు రాజకీయంగా చైతన్యం కావాలని మహిళలకు మోటివేషన్ చేశారు.చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళీదర్ చేనేత కార్మికుల పలు సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదించడం జరుగుతున్నదని అన్నారు. అనేక రకాలుగా అవార్డు పొందిన వారికి గౌరవంగా సన్మానించారు. నిరుపేద చేనేత కార్మికుడైన గంజి యాదగిరి పరడా గ్రామవాసికి సహాయ నిమ్మితం 40 వేల రూపాయల వ్యయంతో గాలి పంప్ మిషన్ కొనుగోలుకై ట్రస్ట్ చెక్ ను ఇవ్వటం జరిగింది. శివ జ్యోష్ణ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, కోశాధికారి గంజి వెంకటేష్, ఉపాధ్యక్షులుగంజి స్వామినాథం, గంజి మారుతి,గంజి కృష్ణయ్య, గౌరవ సలహాదారులు గంజి నాగేశ్వరరావు, గంజి సుదర్శన్, గంజి ప్రసాద్, గంజి సంతోష్,సందీప్, సహాయ కోశాధికారి గంజి గోవర్ధన్, సాయహ కార్యదర్శి గంజి శ్రీనివాస్ రావు, చండీశ్వర్, సుదర్శన్, రాజేందర్, రామకృష్ణ, వేణు, రవి, వెంకటేష్, రమేష్, వెంకన్న,రామదాసు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


# సికింద్రాబాద్ ఎంపీ సీటు ఏ పార్టీది?

● కిషన్రెడ్డి ఓడిపోతే మరో ఉప ఎన్నిక ఖాయం ● ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్న పద్మారావు, దానం నాగేందర్లు ● ఇద్దరిలో ఎవరు గెలిచినా మరో ఉప ఎన్నిక




తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణలో 17 లోక్సభ స్థానాలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి మే-13న ఎన్నికలు జరగనున్నాయి. పార్లమెంట్ స్థానాల్లో అభ్యర్థుల ఎంపికను రాజకీయ పార్టీలు దాదావు పూర్తి చేశాయి. రెండు, మూడు నియోజకవర్గాలు మినహా మిగిలిన చోట్ల ప్రధాన పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి. వీటిలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ఏకైక నియోజకవర్గం సికింద్రాబాద్. ప్రస్తుతం ఇక్కడి నుంచి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఎంపీగా ఉన్నారు. ఆయన కేంద్రమంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇక్కడి నుంచి బీఆర్ఎస్, కాంగ్రెస్ కూడా తమ అభ్యర్థులను ప్రకటించింది. కాంగ్రెస్ నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పోటీ చేస్తుండగా.. బీఆర్ఎస్ నుంచి సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ పోటీలో ఉన్నారు. సికింద్రాబాద్ నుంచి నాలుగు సార్లు పద్మారావు గౌడ్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దానం నాగేందర్ ఖైరతాబాద్ నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఇటీవల దానం నాగేందర్ బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్లో చేరి సికింద్రాబాద్ ఎంపీ టికెట్ దక్కించుకున్నారు. ఇక్కడి నుంచి బీఆర్ఎస్, కాంగ్రెస్ తరవున ఇద్దరు ఎమ్మెల్యేలు పోటీ పడుతున్నారు. సికింద్రాబాద్ లోక్సభ నియోజకవర్గంలో 2014, 2019 ఎన్నికల్లో బీజేపీనే గెలుస్తూ వస్తోంది. దీంతో ఆ పార్టీకి చెక్ పెట్టేందుకు బలమైన అభ్యర్థులను బరిలోకి దింపాలని రెండు పార్టీలు భావించాయి. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా ఉన్న పద్మారావు గౌడ్ను పోటీకి దింపితే విజయం సాధించవచ్చనే అంచనాతో బీఆర్ఎస్ ఎంపిక చేసిందనే వార్తలు గుప్పుమంటున్నాయ్. మరోవైపు మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్.. కిషన్రెడ్డి గట్టిపోటీ ఇవ్వగలరనే ఉద్దేశంతో కాంగ్రెస్ ఎంపిక చేసిందనే వాదన ఉంది. మరోవైపు కిషన్రెడ్డిని గెలిపించడానికే రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయనే రాజకీయ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఇద్దరూ ఓడిపోయినా ప్రత్యేకంగా వారికి వచ్చిన నష్టం ఏమీలేదు. వారి ఎమ్మెల్యే పదవులు వారికి ఉంటాయి. ఎంపీగా గెలిస్తేనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఏదేమైనా కేంద్రమంత్రి వర్సెస్ ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య పోటీ రసవత్తరం కానుంది. సికింద్రాబాద్లో బీఆర్ఎస్ లేదా కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే వారి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. దీంతో ఒక అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక వస్తుంది. గతంలో కిషన్రెడ్డి అంబర్పేటలో ఎమ్మెల్యేగా ఓడిపోయిన తర్వాత సికింద్రాబాద్ ఎంపీగా గెలిచారు. ఇప్పుడు ఎమ్మెల్యేలుగా ఉన్న ఈ ఇద్దరూ లోక్సభ ఎన్నికల్లో ఎలాంటి పోటీ ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. ప్రజల తీర్పు ఎలా ఉంటుందనేది జూన్-04న తేలిపోనుంది

## తెలంగాణ ప్రజలకు గుత్తా హెూలీ శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు . పచ్చని చిగురులతో కొత్తదనం సంతరించుకుని, వినూత్నంగా వునఃప్రారంభమయ్యే ప్రకృతి కాలచక్రానికి హోళీ పండుగ స్వాగతం పలుకుతుందని ఆయన అన్నారు. హోళీ పండుగ నేపథ్యంలో పల్లెలన్నీ వెన్నెల నవరాత్రుల్లో సాగే చిన్నారుల జాజిరి ఆటా పాటలతో, కోలాటాల చప్పుల్లతో ఉత్తేజం వెల్లివిరుస్తుందని ఆయన చెప్పారు . ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హోళీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.



# లోకేశ్ వాహనాలనే తనఖీ చేయాలన్న ఆదేశాలు ఏమైనా ఉన్నాయా?

## ఏపీలో మార్చి 16 నుంచి ఎన్నికల కోడ్ అమలు

మూడ్రోజుల వ్యవధిలో లోకేశ్ వాహనాలను నాలుగుసార్లు తనిఖీ చేశారు లోకేశ్ ను ప్రత్యేకంగా టార్గెట్ చేసినట్టుందనన్న అచ్చెన్న మండి పాటు విజయవాడ.. ఏపీలో మార్చి 16 నుంచి ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. రాష్ట్రంలో ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన అనంతరం, గత మూడు రోజుల్లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కాన్వాయ్ ని పోలీసులు నాలుగుసార్లు తనిఖీ చేశారు. దీనిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో స్పందించారు.

ఎన్నికల కోడ్ కారణంగానే తనిఖీలు చేస్తున్నామని పోలీసులు చెబుతున్నారని, కానీ లోకేశ్ వాహనాలనే తనిఖీ చేయాలని ఏమైనా ఆదేశాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. పదే పదే తనిఖీ చేయడం చూస్తుంటే లోకేశ్ ను ప్రత్యేకంగా టార్గెట్ చేసినట్టు అర్థమవుతోందని అన్నారు. మార్చి 20న ఉదయం 8 గంటలకు, మార్చి 23న ఉదయం 8 గంటలకు, ఇవాళ ఉండవల్లి కరకట్ట వద్ద ఉదయం 8.10 గంటలకు, సాయంత్రం 5 గంటలకు లోకేశ్ కాన్వాయ్ ఆపిన పోలీసులు తనిఖీలు చేశారని అచ్చెన్నాయుడు వివరించారు. వైసీపీ ముఖ్య నేతల కాన్వాయ్ లు ఎందుకు తనిఖీలు చేయడంలేదని నిలదీశారు.

ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఇప్పటికీ జగన్ బొమ్మలు మంగళగిరిలో ఉన్నా ఎందుకు తొలగించలేదని ప్రశ్నించారు. మంగళగిరి పోలీసులు తాడేపల్లి ఆదేశాల ప్రకారం నడుచుకోవడం మానుకోవాలని అచ్చెన్నాయుడు హితవు పలికారు.

## తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతోనే

# తనిఖీల పేరుతో ఇబ్బందులు

- వైసిపి నేతల వేధింపులతోనే చేనేత కుటుంబం ఆత్మహత్య
- మీ బిడ్డలా నన్ను ఆశీర్వదించండి
- మంగళగిరి రూపురేఖలు మారుస్తా
- నియోజకవర్గ రచ్చబండ సభల్లో యువనేత లోకేష్



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్నికల నిబంధనల పేరుతో ఈ రోజు రెండుసార్లు నా వాహనాన్ని తనిఖీ చేశారని, మూడు రోజుల్లో నాలుగు సార్లు తనిఖీ చేశారు, తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతోనే పోలీసులు తనను ఇబ్బంది పెడుతున్నారని నారా లోకేష్ మండిపడ్డారు. పోలీసులు ఫేమస్ అయ్యేందుకో, లేక రెడ్ బుక్ లో ఎక్కాలనో నా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ వాహనాలు తనిఖీ చేసిఉంటే కనీసం గంజాయి అయినా దొరికేది. ఆళ్ల రామకృష్ణారెడ్డి వాహనం తనిఖీ చేసి ఉంటే ఆయన తీసిన సినిమా టేప్ లైనా దొరికేవని ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరు జగన్ కాలనీ, మంగళగిరి 23వవార్డు అంబేద్కర్ బొమ్మ సెంటర్, నులకపేట క్వారీ ఏరియాల్లో నిర్వహించిన రచ్చబండ సభల్లో యువనేత పాల్గొన్నారు. తొలుత ఇటీవల వైసిపినేతల మోసం కారణంగా ఆత్మహత్య చేసుకున్న రాజంపేట నియోజకవర్గం కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు, పద్మావతి, వారి కుమార్తె వినయలకు లోకేష్ నివాళులర్పించారు.

అనంతరం రచ్చబండ సభల్లో లోకేష్ మాట్లాడుతూ జగన్ పాలనలో ఎస్సీ, బీసీ, మైనార్టీలపై దాడులు పెరిగాయి. కడప జిల్లాలో చేనేత కుటుంబం ఆత్మహత్య చేసుకునేందుకు వైకాపా నేతలే కారణం. సుబ్బారావుకు ఉన్న మూడెకరాల భూమిని వైకాపా ఎమ్మెల్యే అనుచరులు తమ పేరు మీద మార్చుకున్నారు. దీనిపై పోరాడి చివరకు ఆత్మహత్య చేసుకున్నారు. ఇది తట్టుకోలేక భార్య, కూతురు కూడా ఆత్మహత్యకు పాల్పడ్డారు. ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్యను చంపితే వారి కుటుంబాన్ని ఆదుకున్నాం. నేడు చేనేత కుటుంబం ఆత్మహత్యకు పాల్పడ్డా కనీసం జగన్ రెడ్డి పరామర్శించలేదు, పరిహారం ఇవ్వలేదు. వీరా బిసిల గురించి మాట్లాడేది, టీడీపీని విమర్శించేది?

దళితులు, మైనారిటీలన్నా జగన్ కు చిన్నచూపే : దళితులంటే కూడా జగన్ రెడ్డికి చిన్నచూపే. దళిత డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేసిన వ్యక్తి వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు. అలాంటి వారిని జగన్ రెడ్డి తన పక్కనే కూర్చోబెట్టుకుని సమీక్షలు చేస్తున్నారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబాన్నివేధించడంతో సామూహిక ఆత్మహత్యకు పాల్పడ్డారు. మిస్బా అనే బాలిక ఆత్మహత్యకు వైసీపీ నేతలే కారణం. నర్సరావుపేటలో వక్ఫ్ భూములను కాపాడుకునేందుకు పోరాటం చేసిన ఇబ్రహీంను దారుణంగా చంపారు. టీడీపీ పాలనలో ఏనాడూ ఎస్సీ, బీసీ, మైనార్టీలపై దాడులు జరగలేదు. రేవు జగన్ ముఠా మనవీధికి వస్తారు, మన కుటుంబం దగ్గరకు వస్తారు. నందం సుబ్బయ్య చావుకు కారణమైన ఎమ్మెల్యేపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? మిస్బా, సలాం కుటుంబం ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు లేవు. గత అయిదేళ్లుగా ఒక పథకం ప్రకారమే ఎస్సీ, ఎస్టీ, బిసిలపై వరుసదాడులు కొనసాగుతున్నాయి.


మంగళగిరిలో ఐదుసార్లు గెలిచినోళ్లు ఏం చేశారు? : మంగళగిరిలో రెండు కుటుంబాలను 5సార్లు గెలిపించారు, వారు మంగళగిరికి చేసిందేమిటి, నేను గత ఎన్నికల్లో మంగళగిరిలో ఓడిపోయినా 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆర్కే తాడేపల్లిలో జగన్ నివాసం వద్ద పేదవారు నివసించకూడదని ఇళ్లు పీకేశారు. ఇప్పటం, ఆత్మకూరులో కూడా ఇల్లు కూల్చేశారు. ఆత్మకూరులో ఇళ్ల కూల్చివేతను మేం అడ్డుకున్నాం. ఇప్పుడు కరకట్ట కమలహాసన్ ఓటుకూడా ఇక్కడ లేకుండా వేరేచోటకు మార్పించుకున్నారు. ప్రజలు ఒక్క ఛాన్స్ మాయలో పడి మోసపోయారు. కరెంట్ ఛార్జీలు 9సార్లు పెంచారు, ఆర్టీసీ ఛార్జీలు 3సార్లు పెంచారు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచారు. నేను 3,132 కి.మీల పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకున్నా. రాబోయే ఎన్నికల్లో నన్ను గెలిపించండి. మంగళగిరి రూపురేఖలు మార్చాలన్నదే నా లక్ష్యం. నన్ను ఆశీర్వదించండి. దేశం మొత్తం మంగళగిరి వైపు చూసేలా అభివృద్ధి చేస్తా. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, పేదవారికి ఇళ్లు నిర్మిస్తాం. జగన్ కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేస్తాం. తాడేపల్లిలో జగన్ ఇంటి సమీపంలో ఇళ్లు కూల్చేసిన 200 కుటుంబాలకు ఇప్పటికీ నష్టపరిహారం ఇవ్వలేదు. 30 కుటుంబాలకు ఇప్పటికీ ఇళ్లు కట్టించి ఇవ్వలేదు. నేను 5,350 ఓట్లతో ఓడిపోయాను, 53,500 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించండి. పేదవారికి ఇళ్లు నిర్మించి ఇస్తాం. దేవుడు నాకు మంగళగిరి ప్రజలకు సేవచేసే అవకాశం ఇచ్చారు. నేనుచేసిన మంచి కార్యక్రమాలు చూసి నన్ను గెలిపించండి. చంద్రబాబుతో దెబ్బలాడి నిధులు తెచ్చి మంగళగిరిని అభివృద్ధి చేసే బాధ్యత నాది.

లోకేష్ వద్ద మంగళగిరి ప్రజల విన్నపాలు : జగన్ కాలనీ వాసులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. తాడేపల్లిలో కష్టపడి ఇళ్లు కొనుగోలు చేస్తే అక్రమంగా కూల్చేశారని, ఇప్పటివరకు ఇళ్లు నిర్మించి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుచేసి జగన్ కాలనీలో ఇళ్లు నిర్మించుకున్నామని, ఆదుకోవాలని కోరారు. రోడ్లు లేవని, వీధిలైట్లు ఏర్పాటుచేయాలని, తాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రి సౌకర్యం కూడా కల్పించాలన్నారు. రాత్రి 8 దాటితే జగన్ కాలనీకి వచ్చేందుకు సౌకర్యాలు లేవని, మహిళలు రావాలంటే తాగుబోతుల సమస్య తీవ్రంగా ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మంగళగిరి 23వ వార్డు వాసులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు.

ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రుణాలు అందించాలని కోరారు. స్మశానాన్ని అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలు పరిష్కరిస్తానని, ఎస్సీ కార్పోరేషన్ కు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. నులకపేట క్వారీ ఏరియా వాసులు సమస్యలను విన్నవిస్తూ ఎసైన్డ్, కొండప్రాంతంలో నివసించే వారికి పట్టాలు ఇప్పించాలి. రోడ్లు, డ్రైనేజి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అధికారంలోకి వచ్చాక పట్టాలు ఇప్పించే బాధ్యత నాది. నియోజకవర్గంలో అన్ని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని లోకేష్ భరోసా ఇచ్చారు.

# 27 నుంచి చంద్రబాబు 'ప్రజాగళం'

- రోజుకు 3 నుంచి 4 నియోజకవర్గాల్లో సభలు, రోడ్ షోలు
- ఇతర రాష్ట్రాలతో పోటీ పడేలా ఏపీని అభివృద్ధి చేస్తామని సంకేతాలు
- టీడీపీ - బీజేపీ - జనసేన కూటమిదే కచ్చితంగా విజయమన్న జనసేనాని



అమరావతి : ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ప్రధాన పార్టీలన్నీ ప్రచార ప్రణాళికలు ముమ్మరం చేశాయి. టీడీపీ అధినేత చంద్రబాబు 27 నుంచి 'ప్రజాగళం' పేరిట ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ నెల 31 వరకూ వివిధ సభలు, రోడ్ షోలు, నియోజకవర్గాల పర్యటనల్లో ఆయన పాల్గొననున్నారు. రోజుకు 3 నుంచి 4 నియోజకవర్గాల్లో సభలు, రోడ్ షోలు, పర్యటన సాగేలా షెడ్యూల్ రూపొందించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నెల 27న పలమనేరు, నగరి, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల్లో చంద్రబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. 28న రాప్తాడు, శింగనమల, కదిరి.. 29న కర్నూలు, శ్రీశైలం, నందికొట్కూరు.. 30న మైదుకూరు, ప్రొద్దుటూరు, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహిస్తారు. 31న కావలి, మార్కాపురం, సంతనూతలపాడు, ఒంగోలులో చంద్రబాబు పర్యటన ఉండనుంది. అనంతరం సోమ, మంగళవారాల్లో ఆయన తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటించనున్నారు. మరోవైపు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సైతం ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. నియోజకవర్గాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు. ఆదివారం తాడేపల్లిలోని ఓ అపార్ట్ మెంట్ వాసులతో ముఖాముఖి నిర్వహించారు. ఇతర రాష్ట్రాలతో పోటీ పడేలా ఏపీని అభివృద్ధి చేస్తామన్నారు. జనసేనాని పవన్ కల్యాణ్ సైతం ఎన్నికల ప్రచారానికి సిద్ధం అవుతున్నారు. ఆయన పిఠాపురం నుంచి బరిలో నిలవగా.. అక్కడి నుంచే ఎలక్షన్ క్యాంపెయిన్ కు శ్రీకారం చుట్టనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. వారాహి వాహనం నుంచి పవన్ ప్రచారం చేస్తారని.. పిఠాపురం కేంద్రంగానే రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపింది. శక్తిపీఠం కొలువైన స్థలం.. శ్రీపాద వల్లభుడు జన్మించిన ప్రాంతం నుంచే ఎన్నికల శంఖారావానికి ప్రచారం ప్రారంభించాలని పవన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆయన పార్టీ నేతలతో కీలక సమావేశం నిర్వహించి వారికి దిశా నిర్దేశం చేశారు. పవన్ కల్యాణ్ 3 రోజులు పిఠాపురంలోనే ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పురుహూతికా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారాహి వాహనం నుంచి ఎలక్షన్ క్యాంపెయిన్ ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గ నాయకులు, పార్టీ శ్రేణులతో ఆయన భేటీ కానున్నారు. కాగా, పవన్ కల్యాణ్ తాను పిఠాపురం నుంచే ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని ఇటీవల ప్రకటించారు. ప్రస్తుతానికి ఎంపీగా పోటీ చేసే ఆలోచన తనకు లేదని స్పష్టం చేశారు.

**విజయం మనదే:** వచ్చే ఎన్నికల సమరంలో టీడీపీ - బీజేపీ - జనసేన కూటమిదే కచ్చితంగా విజయమని పవన్ కల్యాణ్ పునరుద్ఘాటించారు. 'నేను పిఠాపురంలో పోటీ చేస్తుండడంతో వైసీపీ ఎన్నో పన్నాగాలు పన్నుతోంది. జనసేన శ్రేణులు ప్రతీ దశలోనూ అప్రమత్తంగా ఉండాలి. ఈ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించబోతున్నాయి. పిఠాపురం నుంచే ఎన్నికల శంఖారావం పూరిస్తున్నాం. ఎన్నికల కోడ్, ఈసీ నిబంధనలు పాటించడంపైనా జనసైనికులు పూర్తి అవగాహనతో ఉండాలి.' అని జనసేనాని స్పష్టం చేశారు.



## మీడియా కమిషన్‌ను

# ఏర్పాటు చేయాలి

### నారా లోకేష్‌ను కలిసి విన్నవించిన ఏపీయూడబ్ల్యూజె ప్రతినిధుల బృందం


విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని వర్కింగ్ జర్నలిస్టులకు వేతన సవరణ కోసం వేజ్ బోర్డు ను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స ప్రతినిధి బృందం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆ పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేష్ ను విన్నవించింది. మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతి, దేశవ్యాప్త జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం ను పురస్కరించుకుని ఉండవల్లి లోని నివాసంలో నారా లోకేష్ ను ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వినతి పత్రం ద్వారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. దేశంలో వర్కింగ్ జర్నలిస్టులు కోరుతున్న విధంగా మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. జర్నలిస్టులు మీడియా సంస్థల భద్రతకు జాతీయస్థాయిలో ఒక చట్టం తీసుకురావాలని పేర్కొన్నారు. వర్కింగ్

జర్నలిస్టులకు వేతన సవరణ కోసం వేజ్ బోర్డును ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. అన్ని రాజకీయ పార్టీల తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఆయా డిమాండ్ల పరిష్కారానికి హామీని ఇస్తూ, ఆయా అంశాలను చేర్చాలని తెలిపారు. డిమాండ్లకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్,



ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి భక్తవత్సలం, ఐజేయు సభ్యులు ఓ మార్కండేయులు, ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు జొన్న రాజేష్, ఎలక్ట్రానిక్ మీడియా గుంటూరు జిల్లా అధ్యక్షులు సునీల్ సందీప్, ఏపియుడబ్ల్యూజె నాయకులు కె.రమేష్ కుమార్, ఏపియుడబ్ల్యూజే మంగళగిరి నియోజకవర్గ నాయకులు జొన్నా వెంకటేష్, బి సాంబశివరావు (సాంబ) తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఎన్డీఏ కూటమికి మద్దతిస్తాం



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును ఆదివారం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కలిశారు. ఎస్సీ వర్గీకరణ, మాదిగలకు రాజకీయ ప్రాధాన్యతపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. 35 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని చంద్రబాబుకి మందకృష్ణ అంజేశారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఏపీలో ఎన్డీఏ కూటమికి మద్దతు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. మాదిగల ఆకాంక్షలను చంద్రబాబు ముందు పెట్టామని.. తెలుగుదేశం - బీజేపీ - జనసేన కూటమి రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక మొదటి ప్రాధాన్యతలో అవన్నీ నెరవేరుస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. కూటమి అధికారంలోకి రాగానే తొలి అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణకు అనుకూలంగా బిల్లు పెడతామని చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. వర్గీకరణ విషయంలో సీఎం జగన్ మాదిగలను మోసం చేశారని మండిపడ్డారు. సుప్రీంకోర్టులో వర్గీకరణ విచారణ సందర్భంగా వైసీపీ ప్రభుత్వం కనీసం లాయర్ను కూడా పెట్టలేదని చెప్పారు. మాదిగల సంక్షేమాన్ని జగన్ గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. ఎన్డీఏ కూటమికి తాము మద్దతు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. చంద్రబాబు ఆ హామీ ఇచ్చారు : మాదిగలంతా నిద్రాహారాలు మాని కూటమి గెలువు కోసం పనిచేస్తారని అన్నారు. ఈనెల 30వ తేదీన గుంటూరులో ఎన్నికల ప్రచార సరళిపై రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామస్థాయి నుంచి ఇంటింటికీ కూటమి గెలువు కోసం ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. కేంద్రంలో మోడీపై ఏపీలో చంద్రబాబుపై తమకు నమ్మకం ఉందన్నారు. మాదిగలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. 29 రిజర్వుడు సీట్లలో మాదిగలకు జగన్ కేవలం పది స్థానాలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. టీడీపీ తరపున మాదిగలకు 14 సీట్లు కేటాయించారని తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా విజ్ఞప్తి చేస్తున్నానని, ఆయన పోటీ చేసే రిజర్వుడు స్థానాలు మూడిట్లో ఒకటి మాదిగలకు ఇవ్వాలని కోరారు. గతంలో రాజ్యసభ స్థానం టీడీపీ నేత వర్ల రామయ్యకి చేజారిందని, ఈసారి కచ్చితంగా ఆయనకి ఇవ్వాలని కోరారు. ఎన్డీఏ కూటమి గెలువు మాదిగల గెలువుగా భావిస్తామని మందకృష్ణ మాదిగ అన్నారు.

# జనసేన అభ్యర్థులు వీళ్లే

### ఒకేసారి 18 మంది.. అభ్యర్థుల జాబితా ప్రకటించిన జనసేన

అమరావతి: పొత్తులు- ఎత్తులు ఒకవైపు.. పార్టీ గెలువు మరోవైపు.. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలపై జనసేన స్పెషల్ ఫోకస్ పెట్టింది. పోటీ చేసే అన్ని స్థానాల్లో విజయమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తోంది. టీడీపీ, బీజేపీతో పొత్తుల్లో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ సీట్లు దక్కాయి. ఇందులో భాగంగా విడతల వారీగా జనసేన తమ అభ్యర్థులను ప్రకటిస్తున్నారు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్. పొత్తులో భాగంగా కోనసీమ జిల్లాలోని పి.గన్నవరం, ఏలూరు జిల్లాలోని పోలవరం అసెంబ్లీ నియోజకవర్గాలను జనసేనకు కేటాయించారు. ఈ రెండు స్థానాలు జనసేన అభ్యర్థులను ఖరారు చేసింది. పి.గన్నవరం నియోజకవర్గం నుంచి గిడ్డి సత్యనారాయణ, పోలవరం నియోజకవర్గం నుంచి చిర్రి బాలరాజు పేర్లను ప్రకటించింది జనసేన. 18 నియోజకవర్గాల అభ్యర్థుల జాబితాను జనసేన పార్టీ విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలలోకి వెళితే....

1. పిఠాపురం – పవన్ కల్యాణ్ 2. నెల్లిమర్ల – లోకం మాధవి 3. అనకాపల్లి – కొణతాల రామకృష్ణ 4. కాకినాడ రూరల్ – పంతం నానాజీ, 5. రాజానగరం– బత్తుల బలరామకృష్ణ 6. తెనాలి – నాదెండ్ల మనోహర్, 7. నిడదవోలు – కందుల దుర్గేశ్ 8. పెందుర్తి – పంచకర్ల రమేష్ బాబు, 9. యలమంచిలి – సుందరపు విజయ్ కుమార్, 10. పి.గన్నవరం – గిడ్డి సత్యనారాయణ 11. రాజోలు – దేవ వరప్రసాద్ 12. తాడేపల్లిగూడెం – బొలిశెట్టి శ్రీనివాస్ 13. భీమవరం – పులపర్తి ఆంజనేయులు, 14. నరసాపురం – బొమ్మిడి నాయకర్ 15. ఉంగుటూరు – పత్సమట్ల ధర్మరాజు 16. పోలవరం – చిర్రి బాలరాజు 17. తిరుపతి – ఆరణి శ్రీనివాసులు, 18. రైల్వే కోడూరు – డా.యనమల భాస్కర రావు.

# బీజేపీ ఎంపీ అభ్యర్థుల జాబితా విడుదల

## తెలుగు రాష్ట్రాలలో వీరికే ఛాన్స్


న్యూఢిల్లీ ... లోక్ సభ ఎన్నికలకు సంబంధించి బీజేపీ ఐదో జాబితాను విడుదల చేసింది. తెలుగు రాష్ట్రాల్లో ఏపీకి సంబంధించి రాజమండ్రి – పురంధేశ్వరి, అనకాపల్లి – సీఎం రమేశ్, అరకు – కొత్తపల్లి గీత, రాజంపేట – కిరణ్ కుమార్ రెడ్డి, తిరుపతి – వరప్రసాద్, నరసాపురం – శ్రీనివాస్ వర్మకు టికెట్లు కేటాయించారు. తెలంగాణలోని ఖమ్మం ఎంపీ స్థానాన్ని తాండ్ర వినోద్ రావు, వరంగల్ సీటును ఆరూరి రమేశ్ కు కేటాయించారు.

# జనసేనకు మాజీ మేయర్ సరోజ రాజీనామా

కాకినాడ: జనసేనకు మాజీ మేయర్ పోలసపల్లి సరోజ రాజీనామా చేశారు. పార్టీలో అందరి డబ్బు వాడుకున్న పంతం నానాజీకి సీటు ఇచ్చారంటూ ఆమె మండిపడ్డారు. జనసేన అనేది రెసిడెన్షియల్ కాలేజీ లాంటిందని.. ఒక కార్పోరేట్ ఆఫీస్లా నడువుతున్నారంటూ ధ్వజమెత్తారు. జనసేనలో మహిళలకు విలువ లేదు. నాదెండ్ల మనోహర్ టీడీపీకి కోవర్ట్. నాదెండ్ల మనోహర్, హరిప్రసాద్, చక్రవర్తి వంటి నేతలతో మేము చాలా ఇబ్బందిపడ్డాం. బీసీలకు కూడా జనసేనలో విలువ లేదు. జనసేనలో బీసీలు ఇప్పటికైనా మేల్కోవాలని సరోజ అన్నారు.

# భారత్‌లో విలీనం కానున్న పీవోకే

### భారత రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్



న్యూఢిల్లీ : భారత్లో పాక్ ఆక్రమిత కశ్మీర్ త్వరలోనే వీలీనం కాబోతోందని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. పీవోకే ఎప్పటికైనా భారత్ లోనే విలీనం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలు కూడా భారత్ లోనే తాము విలీనం కావాలనుకుంటున్నట్లు తెలిపారని ఆయన అన్నారు. భారత్ లో విలీనం కావాలని పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు స్వయంగా డిమాండ్ చేస్తున్నారని భారత రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. త్వరలోనే అది సాధ్యం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అక్కడి ప్రజల నుంచి భారత్ లో కలవాలని డిమాండ్లు వస్తునందున దాన్ని బలవంతంగా ఆక్రమించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ విషయాన్ని తాను గతంలో కూడా చెప్పినట్లు గుర్తిచేశారు. ఇటీవలే పాక్ ప్రధాని షెబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలకు గాను రాజ్ నాథ్ సింగ్ బదులిచ్చారు. సైనికులతో పాటుగా హోలీ వేడుకలు జరుపుకుంటున్న రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పీవోకేపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన్ను కాశ్మీర్ పై పాక్ ప్రధాని చేసిన వ్యాఖ్యలకు గాను మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు.

కశ్మీర్ ను పాక్ వాళ్లు ఎప్పుడైనా స్వాధీనం చేసుకోగలరా అని ప్రశ్నించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించి వారు ఆందోళన చెందాల్సి అవసరం ఉందన్నారు. అక్కడ దాడి చేసి ఆక్రమించుకోవాల్సిన అవసరం ఉండదని ఏడాదిన్నర కిందటే తాను చెప్పానన్నారు. అక్కడి ప్రజలే స్వయంగా భారత్ లో విలీనం కావాలని డిమాండ్లు చేస్తున్నారని అన్నారు. పీవోకేపై భారత్ ప్రభుత్వం ఏమైన ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోందా అని ప్రశ్నకు కూడా ఆయనకు ఎదురైంది. ఈ విషయంలో ఇంతకంటే ఎక్కువ చెప్పలేనని అన్నారు. భారత్ ఏ దేశంపైనా దాడి చేయదని.. అలా దాడికి పాల్పడి ఇతర దేశాలకు చెందిన భూమిని ఆక్రమించుకోదని తేల్చి చెప్పారు. ఎవరైనా భారత్ పై దాడిచేస్తే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. పీవోకే విషయం గతంలోనూ, ప్రస్తుతం అదే జరుగుతోందన్నారు. లద్దాఖ్ లోని లేహ్ సైనిక స్థావరం వద్ద రాజ్ నాథ్ సింగ్ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.

# బాజాప్తా కొన్నా

### భూ కబ్జా కేసుపై మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ వివరణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: తనపై వచ్చిన భూ కబ్జా ఆరోపణలు, నమోదైన కేసు విషయంపై బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆదివారం నాడు ఇక్కడ స్పందించారు. తాను ఎలాంటి ఆక్రమణకు పాల్పడలేదని స్పష్టం చేశారు. కాగా, నకిలీ పత్రాలు సృష్టించి భూకబ్జాకు పాల్పడిన వ్యవహారంలో బీఆర్ఎస్ నేత జోగినపల్లి సంతోష్ కుమార్పై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలోనే సంతోష్ కుమార్ స్పందిస్తూ వివరణ ఇచ్చారు.షేక్పేటలోని సర్వే నంబర్ 129/54లో ఉన్న 904 చదరవు గజాల ఇంటి స్థలం నేను శ్యాంసుందర్ ఫుల్జాల్ (తండ్రి పివి హన్మంతరావు ) అనే వ్యక్తి నుంచి 2016లో (సేల్ డీడ్ నంబర్ 5917/2016. 11 నవంబర్ 2016) పూర్తి చట్టబద్ధంగా కొనుగోలు చేశాను. రూ. 3 కోట్ల 81 లక్షల 50 వేలు చెల్లించి, బాజాప్తా సేల్ డీడ్ ద్వారా, రిజిస్ట్రేషన్ శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు చేశాను. కాబట్టి ఫోర్జరీ అనే మాటకు తావులేదు . అది వాస్తవం కాదు . ఎనిమిది సంవత్సరాలుగా ఎలాంటి న్యాయవివాదం తలెత్తలేదు. నన్ను ఎవరూ సంప్రదించలేదు' అని సంతోష్ కుమార్ పేర్కొన్నారు.

అంతేగాక, 'నాకు ఇంటి స్థలాన్ని అమ్మిన శ్యాంసుందర్ ఆ భూమిని 1992లో సేల్ డీడ్ నంబర్ 1888/1992 ద్వారా కొనుగోలు చేశారు. అప్పటినుంచి ఎలాంటి న్యాయవివాదాలు లేవని ఆయన నాకు స్పష్టంగా తెలియజేశారు. అంటే దాదావు 32 ఏళ్లుగా ఆ భూమిపై ఎలాంటి న్యాయవివాదాలు లేవు' అని సంతోష్ కుమార్ తెలిపారు.

'నేను కొనుగోలు చేసిన తర్వాత ఆ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు. శ్యాంసుందర్, అంతకన్నా ముందు వాళ్లు చేపట్టిన నిర్మాణాలే కొనసాగుతున్నాయి. ఆ స్థలం గడిచిన 32 సంవత్సరాలుగా నాకు అమ్మిన వ్యక్తి, నా ఆధీనంలోనే ఉన్నది . ఒకవేళ ఏమైనా న్యాయపరమైన అంశాలు ఉంటే ముందుగా నాకు లీగల్ నోటీసు ఇవ్వాలి. వివరణ అడగాలి. కానీ అలాంటివేమీ లేకుండా నేరుగా పోలీస్ స్టేషన్లో ఫోర్జరీ చేశామని ఫిర్యాదు చేశారు. వివాదాస్పద ఇంటి స్థలం 1350 గజాలు అని పోలీసులు, మీడియా పేర్కొంటున్నారు. కానీ నేను కొన్నది 904 గజాల ఇంటి స్థలం అని గమనించగలరు అని సంతోష్ కుమార్ పేర్కొన్నారు.

దీనిని బట్టి ఇది కేవలం రాజకీయ దురుద్దేశంతో నమోదు చేసిన కేసు అని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. నేను బాజాప్తా డబ్బులు పెట్టి కొన్న ఆస్తిపై అనవసర నిందలు వేస్తూ.. ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారు. నేను ఎలాంటి కబ్జాలకు పాల్పడలేదు. నేను కొనుగోలు చేసిన భూమిపై ఎవరైనా విచారణ చేసుకోవచ్చు. నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. న్యాయపరంగా ఎదుర్కోవడానికి నేను సిద్ధంగా ఉన్నాను. 32 సంవత్సరాలుగా లేని వివాదం కొత్తగా ఇప్పుడు ఎందుకు తెర మీదికి వచ్చిందో సులభంగా అర్థం చేసుకోవచ్చు. మా పార్టీపై, నాపై రాజకీయ కక్షతో బురద జల్లాలని చూస్తే సహించేది లేదు. తప్పుడు ఆరోపణలు చేసి వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించాలని చూస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటానుఅంటూ సంతోష్ కుమార్ పేర్కొన్నారు.

# ఆనందోత్సాహాల రంగేళి హోలీ



హెూలీఅంటే ప్రపంచానికి రంగుల పండుగే కావచ్చు. కానీ భారతీయుల దృష్టిలోఅంతకంటే ఎక్కువే! ఎన్నెన్నో రంగులు.. అన్నింటా అందాలు.. జీవితం కూడా అలాగే ఉండాలనే అనందం. సుఖదుఃఖాల సంగమంలో కష్టా సుఖాలు కలగలిసే ఉంటాయి. కాసేపైనా అన్ని మరిచిపోయి సంతోషంగా ఉండే పర్వదినం రంగుల పండుగ హెూలీ. రకరకాల రంగులు చల్లుకొని, ఉల్లాసంగా జరుపుకునే రంగుల కేళీ అనందమయం కావడానికి ఇరు తెలుగు రాష్ట్రాలు సిద్ధమయ్యాయి. ఆధ్మాత్మికంగానూ, భౌతికంగానూ భారతీయుల జీవనవిధానానికి హెూళీ ఓ రంగులప్రతీక. అందుకనే వారు హెూళీని ఇలామాత్రమే జరుపుకోవాలి అని నిశ్చయించుకోలేదు. ఒకో ప్రాంతంవారురంగులతో ఆడుకునేందుకు ఒక్కో తీరున హెూళీ ఆచారాన్ని సాగిస్తుంటారు. కలర్‌ఫుల్ రంగుల తో ఇప్పుడు మార్కెట్ కళకళలాడుతోంది. ఫెస్టివల్ ఆఫ్ కలర్స్‌గా జరుపుకోవడానికి యువతీ యు వకులు మహిళలు, పిల్లలు, సందడిగా జరుపుకోవడానికి ఎదురుచూస్తుంటే డీజేల మోతలో యువతీ యువకులు నృత్యాలు చేస్తూ తమదైన లోకంలో మునిగిపోతారు. పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజు వసంత కాలంలో ఈ పండుగను జరు పుకుంటారు. అందుకే వసంతోత్సవంగా కూ డా చెప్పుకుంటారు. మరిన్ని వివరాలలోకి వెళితే....

హెూలీ అనగానే రంగుల మేళవింపు గు ర్తుకు వస్తాయి. గతంలో సహజ రంగులతో హెూలీ అడేవారు. వాటితో ప్రమాదం ఉం డదు. పకృతిలో లభించే వెజిటెబుల్స్, అకులు, పూలతో తయారుచేసిన రంగులతో చర్మ రంగు నిగారించడమే కాకుండా రుతువులు మారడంతో వచ్చే దుష్ప్రభావాన్ని నివారిస్తాయి. ఎలాంటి ప్రభావమూ చూపని పు వ్వుల సువాసనలను అస్వాదిస్తూ హెూలీని అడుకోవడం మంచిది. మారుతున్న కాలంలో మార్కెట్‌లోకి రసాయన రంగులు చేరడంతో వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉ ంది. రం గుల్లో లోహలు, అమ్లాలు, అల్కలైట్, గాజుపోడి, నలుపు రంగులో అక్సైడ్, అకుపచ్చ రంగులో కాపార్ సల్ఫైట్, ఎరుపు రంగులో మెర్క్యురీ సల్ఫేట్, వీటితో పాటు, చాక్‌పౌడర్, సిల్కాన్ వంటివి ఉంటాయి. ఇవి చల్లడంతో చర్మ వ్యాధులు, కళ్లలో పడితే కన్నులు ఎర్రబారడం, గరగర వస్తాయి. చూపు తగ్గిపోయే ప్రమాదముంది.

## హెూలీ కథ

రాక్షసులకు రాజైన హిరణ్యకశిపుడు, చాలా కాలం తపస్సు చేసి, "పగలు-రాత్రిగాని,ఇంటి లోపల-బయటగాని, భూమిపైన- ఆకాశంలోగాని, మనుషులు-జంతువులతోగాని, అస్త్రాలు-శస్త్రాలతోగాని చావు లేకుండా వరాన్ని పొందాడు. దానితో అతడికి దు హంకారం పెరిగి, స్వర్గం మీద, భూమి మీద దాడి చేసి దేవుళ్ళని పూజించవద్దని తననే పూజించాలని ఆజ్ఞాపించాడు కాని, హిరణ్యకశిపుడి కుమారుడు ప్రహ్లాదుడు గొప్ప విష్ణు భక్తుడు. తండ్రి ఎన్నిసార్లు బెదిరించినా ప్రహ్లాదుడు విష్ణువుని ప్రార్థించడం మానలేదు. హిరణ్యకశ్యపుడు తన కొడుకును చంపాలని ఎన్నో విధాలుగా ప్రయత్నించి విఫలుడయ్యాడు. చివరిగా, ప్రహ్లాదుడిని మంటల నుంచి రక్షించే శాలువాని ధరించిన తన సోదరి 'హెూలిక' ఒడిలో చితిలో కూర్చోవాలని ఆజ్ఞాపించాడు, ప్రహ్లాదుడు తన తండ్రి ఆదేశాలను వెంటనే అంగీకరించి, తనను రక్షించమని విష్ణువుని వేడుకున్నాడు. మంటలు మొదలవగానే అందరూ చూస్తుండగా హెూలిక శాలువా ఎగిరి పోయి ప్రహ్లాదుడి మీద పడి అతడిని రక్షించింది. హెూలిక మంటల్లో దహనం అయిపోయింది. అప్పటి నుంచి హెూలీ పండుగని జరుపుకుంటున్నారు.



## కాముడి-పున్నమి-దహనం

సతీ వియోగంతో తపస్సులోవున్న శివుడికి, హిమవంతుడి కుమార్తె పార్వతినిచ్చి దేవతలు వివాహం చెయ్యాలని అనుకుని శివుడికి తపోభంగం కలిగించడానికి మన్మథుడ్ని పంపించారు. మన్మథుడు పూలబాణంతో శివుడి మనసుని పెళ్లివైపు మరల్చాడు. తపోభంగం కలిగించిన మన్మథుడ్ని తన మూడవ నేత్రంతో భస్మంచేస్తాడు శివుడు. పతీ వియోగభారంతో మన్మథుడి భార్య రతీదేవి ప్రార్థన విని శివుడు అనుగ్రహించి మమథుడికి ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి రోజున శరీరం లేకుండా మానసికంగా బ్రతికే వరాన్ని ప్రసాదిస్తాడు. కాముడు తిరిగి బ్రతికిన రోజు కనుక కాముడి పున్నమి అని కాముడి దహనం అని పిలుస్తారు.

## డోలికోత్సవము

పాల్గుణ శుద్ధ పౌర్ణమి నాడే వెన్నదొంగ అయిన కృష్ణుడ్ని ఊయలలో (డోలికలో) వేసారట. అందుకే దీనిని డోలికోత్సవం అని పిలుస్తారు. ఈ పండుగను శ్రీకృష్ణుడి నగరమైన మధురలో 16 రోజులు పాటు ఎంతో వైభవంగా నిర్వహించారు అని అంటారు. ఎక్కడో ఈశాన్యంలోని మణిపూర్లో ఉన్నా, ఖండాలు దాటుకుని ఏ అమెరికాలో ఉన్నా.... హెూలీనాడు రంగు చేతపట్టని భారతీయుడు ఉండదు. ఇందులో ఒకో ప్రాంతానిదీ ఒకో ప్రత్యేకత. ఒకరి మీద ఒకరు రంగులు చల్లుకోవడం ప్రపంచంలో బహుశా మన హెూలీ సందర్భంలో మాత్రమే కనిపిస్తుంది. కానీ జీవితాన్ని రంగులమయం చేసుకునే ప్రయత్నం మాత్రం చాలా దేశాల్లో ఉంది...



## హెూలీ భోగి మంటలు

హిరణ్యకశిపుడి చెల్లెలైన హెూలిక అనే రాక్షసి దహనానికి సంకేతంగా హెూలీ భోగిమంటలని వేస్తారు. విజయదశమి రోజున రావణుడిని ప్రతిమని దహనం చేసినట్లే ఈ పండుగ రోజు కూడా ప్రతిమను దహనం చేస్తారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో రాక్షసుల పరాక్రమం హెూలిక దహనంతో అంతం అయిందని దీని అర్థం. ఇప్పటికి కూడా కొన్ని ప్రాంతాల్లో కర్రలను కుప్పగా పోగు చేసి ప్రజలు ఎక్కువగా తిరిగే కూడళ్ళలో లేదా వీధి చివరలో ప్రతిమలను దహనం చేస్తున్నారు. సంప్రదాయ పరమైన పూజలు పూర్తిచేసిన తరువాత మంటలకు ప్రదక్షిణలు చేస్తారు.

## టమాటాల పండుగ

స్పెయిన్‌లోని వలెన్సియాన్ నగరంలో ఏటా ఈ పండుగ చేసుకుంటారు. ఆగస్టు చివరి బుధవారం జరుపుకొనే ఈ పండుగలో ఒకరి మీద ఒకరు టమోటాలు విసురుకుంటారు. 1945 నుంచి మొదలైన ఈ పండుగ రాన్రానూ ప్రచారాన్ని అందుకుంటోంది. నిజానికి ఈ సంప్రదాయం ఎలా మొదలైందో ఎవరికీ తెలియదు. కొందరు కుర్రకారు టమాటాలతో కొట్టుకున్న గొడవ ఇలా మారిందనీ, ఓ టమాటా లారీ బోల్తా పడటంతో ఈ సంప్రదాయం మొదలైందనీ, ఊళ్లో కౌన్సిల్ సభ్యుల మీద కోపం వచ్చిన పౌరులు టమాటాలను విసరడంతో ఈ ఆచారానికి పునాది ఏర్పడిందనీ రకరకాల వాదనలు ఉన్నాయి. కారణం ఏదైనా ఆ రోజు సంబరం మాత్రం అంబరాన్ని అంటుతుంది. ఆ సందర్భంగా ఎవ్వరికీ ఎలాంటి గాయం జరగకుండా చాలా నియమాలనూ పాటించాల్సి ఉంటుంది.

## ఒకటే రంగు

నెదర్లాండ్ రాజుగారైనా విలియం అలగ్జాండర్ పుట్టినరోజు సందర్భంగా ఆ దేశంలో జరుపుకొనే సంబరాలే '%ఖశీఅఱఅస్త్రంఝుస్త్ర%'. ఈ రోజున నెదర్లాండ్స్ యావత్తూ ఆ దేశపు రంగైన నారింజరంగుతో నిండిపోతుంది. గోడల మీద నారింజ రంగు కనిపిస్తుంది. జనమంతా నారింజరంగు బట్టలు వేసుకుని తిరుగుతారు. ఆఖరికి జుట్టుకి కూడా నారింజ రంగు వేసుకుంటారు.

## ద్రాక్ష ఎరుపులో

మందుప్రియులందరి నోరూరేలాంటి ఓ పండుగ ఉంది. అదే స్పెయిన్‌లో జరిగే 'హారో వైన్ ఫెస్టివల్'. ఏటా జూన్ 29న ఆ దేశంలోని క్రైస్తవ సన్యాసి శాన్ పెడ్రో' జ్ఞాపకార్థం ఈ పండుగ జరుగుతుంది. హారో అనే ఊరిలో జరిగే ఈ పండుగలో ఊరి జనమంతా ఉదయం నుంచే ద్రాక్షసారాయి నిండిన పాత్రలతో బయల్దేరతారు. దారిలో తమకు ఎదురుపడినవారందరి మీదా ఈ సారాయిని ఒంపుతూ ముందుకుసాగుతారు. సాయంత్రం అయ్యేసరికి ఊరంతా ద్రాక్షమయంగా మారిపోతుందన్నమాట. ఇక ద్రాక్షసారాని ఒంపుకోవడమే కాదు... దానిని తాగడంలో కూడా బోలెడు పోటీలు జరుగుతాయి.

## నారింజ యుద్ధం

ఇటలీలోని ఇవ్రియా అనే పట్నంలో జరిగే పండుగ ఇది. దీని మూలాలు ఎప్పుడో 13వ శతాబ్దంలో ఉన్నాయని చెబతారు. అప్పట్లో రాజవంశానికి చెందిన వ్యక్తి, ఓ పల్లెటూరి పిల్లని బలాత్కారం చేయబోయాడట. దానికి తిప్పికొట్టిన ఆ అమ్మాయి, ఏకంగా ఆ వ్యక్తి తలని నరికేసిందని చెబుతారు. అంతేకాదు! విషయం తెలుసుకున్న పౌరులంతా కలిసి రాజవంశం మీద తిరగబడ్డారట. ఆనాటి ప్రతిఘటనకు గుర్తుగా ఇవ్రియావాసులు నారింజపండ్లని ఒకరిమీద ఒకరికి విసురుకుంటారు.

## రసాయన రంగులు ప్రమాదకరం

ఆధునిక కాలంలో హెూలీ రోజున లెడ్ ఆక్సైడ్, అల్యూమీనియం బ్రోమైడ్, మెర్క్యూరీ సల్ఫైట్, ప్రూసియన్ బ్లూ, కాపర్ సల్ఫేట్ లాంటి పలు ప్రమాదకర రసాయన రంగులను వాడడంతో క్యాన్సర్, చర్మవ్యాధులు, నేత్ర ఎలర్జీ, అస్తమా, శరీర వివర్ణం, సాధారణ వ్యాధులు కలుగుతున్నాయి. హెూలీ రంగు తయారీలో క్రోమియం, కాడ్మియం, నికెల్, కాపర్, మెర్క్యూరీ, జింక్, ఐరన్, సిలికా, ఆజ్‌బెస్టాస్ లాంటి రసాయన ఘటకాలు వాడతారు. వీటి వల్ల పలు రకాలైన శ్వాసకోశ, లివర్, కిడ్నీ, న్యుమోనియా, ఎముకల జబ్బు, నాజీ మండల, గర్భంలో శిశు లోపం లాంటి అనారోగ్యాలు కలుగుతాయి. సాధారణ పసుపు, కుంకుమ, నిమ్మ, గులాల్ లాంటి రంగులను నీటిలో కలుపుకొని హెూలీ పండుగను జోరుగా, హుషారుగా, ఆరోగ్యంగా, సామూహికంగా జరుపుకుందాం. చెడును మంటలకు అర్పించి మంచిని మనసులలో నింపుకుందాం.

శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్



## వివిధ ప్రాంతాలలో హెూళీ ఇలా..

**లాఠ్మార్ హెూలీ :** ఉత్తర్ప్రదేశ్లో జరిగే హెూలీ మిగతా దేశానికి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఇక్కడ శ్రీకృష్ణుని జీవితంతో ముడిపడిన మధుర, బృందావన్ వంటి ప్రాంతాలన్నింటినీ కలిపి వ్రజభూమిగా పిలుస్తారు. ఈ వ్రజభూమిలో హెూలీ లాఠ్మార్ పేరుతో జరుగుతుంది. అలనాడు శ్రీకృష్ణుడు, రాధాదేవితో కలిసి హెూలీ ఆడేందుకు ఆమె పుట్టిల్లయిన బర్సానాకు చేరుకున్నాడట. తనని ఆటపట్టిస్తున్న కృష్ణుని ఎదుర్కొనేందుకు రాధాదేవి లాఠీతో కృష్ణుని వెంటపడిందట. ఆ సంఘటనను గుర్తుచేసుకుంటూ ఈ వ్రజభూమిలో మగవారేమో ఆడవారి మీద రంగులు చల్లే ప్రయత్నం చేయడం, ఆడవారేమో ఆ ఆకతాయితనాన్ని ఎదుర్కొనేందుకు లాఠీలు ఝుళిపించడం చేస్తుంటారు.

**షిమోగా :** గోవాలో సంప్రదాయంగా జరుపుకొనే వసంత ఉత్సవం 'షిమోగా'. హెూలీ పౌర్ణమికి ఐదు రోజుల ముందునుంచే మొదలయ్యే ఈ పండుగకు హెూలీ ఓ ముగింపునిస్తుంది. ఇందులో భాగంగా ఊరూరా తమ చరిత్రను గుర్తుచేసుకునేలా సంప్రదాయ నృత్యాలు సాగుతాయి. డప్పు వాయించేవాళ్లు ఇంటింటికీ తిరుగుతూ భిక్షమెత్తుకుంటారు. గ్రామదేవతలకు బలులు సాగుతాయి. గుళ్లలో ప్రత్యేక పూజలను నిర్వహిస్తారు. హెూలీనాటికి షిమోగా పండుగ పతాకస్థాయిని చేరుకుంటుంది. స్థానికులతో కలిసి ఈ పండుగను చేసుకునేందుకు వేలమంది విదేశీయులు వస్తారు. ఈ పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రభుత్వం కూడా పెరేడ్లు నిర్వహిస్తుంటుంది.

**కుమౌనీ హెూలీ :** ఎక్కడన్నా పండుగ ఒకరోజు జరుగుతుంది, రెండు రోజులు జరుగుతుంది... ఇంకా మాట్లాడితే పదిరోజులు జరుగుతుంది. కానీ కుమౌనీ హెూలీని దాదాపు 40 రోజుల పాటు జరుపుకుంటారు. వసంత పంచమి రోజున మొదలవుతుంది వీరి హెూలీ పండుగ. అందులో బోలెడు రకాలు, ఆచారాలు ఇమిడి ఉంటాయి. ఉదాహరణకు 'బైఠకీ హెూలీ'లో సంగీతకారులు ఒకచోటకు చేరి కొన్ని ప్రత్యేక రాగాలను ఆలపిస్తారు. వీటిని వినేందుకు జనం గ్రామగ్రామంలోనూ ఒకచోటకి చేరతారు. ఇలా సంగీతాన్ని కూర్చుని వినే అవకాశం కల్పిస్తుంది కాబట్టి దీనికి బైఠకీ హెూలీ అని పేరు వచ్చింది. ఇక ఈ హెూలీ సమయంలో సంప్రదాయ ఖాదీ వస్త్రాలను ధరిస్తారు కాబట్టి 'ఖాదీ హెూలీ' అని పిలుచుకుంటారు. ఈ సమయంలోనే మహిళలు ప్రత్యేకించి ఒక చోట చేరి గీతాలను ఆలపిస్తారు. ఆ సందర్భాన్ని 'మహిళా హెూలీ' అంటారు.
ఫాల్గుణ పౌర్ణమి నాటి హెూలీ ఘట్టానికి రంగులు చల్లుకునేందుకు ఈ నలభై రోజుల నుంచీ కూడా చెట్టూపుట్టా తిరుగుతారు. అక్కడ వేర్వేరు రంగు పూలను సేకరించి, పొడిచేసి సిద్ధంగా ఉ ంచుకుంటారు. హెూలీ ముందు రోజు... హెూళిక అనే రాక్షసి మంటల నుంచి ప్రహ్లాదుడు తప్పించుకోవడాన్ని గుర్తుచేసుకుంటూనే మంటలు వేసుకుంటారు. హెూలీకి ముందే ఇంత హడావుడి ఉంటుందంటే, ఇక హెూలీనాడు ఎంత సంబరం సాగుతుందో చెప్పేదేముంది!

**హెూళా మొహల్లా :** పంజాబులో హెూలీ మరునాడు జరుపుకొనే ఈ పండుగలో సిక్కులు తమ యుద్ధవిద్యలను ప్రదర్శిస్తారు. సిక్కులలోని యుద్ధనైపుణ్యాలను మెరుగుపరిచేందుకు సాక్షాత్తూ వారి గురువైన గోవింద్ సింగ్ ఏర్పరిచిన సంప్రదాయం ఇది. హెూలీ మర్నాడే ఈ ఆచారాన్ని మొదలుపెట్టడం వెనుక ఆయన ఉద్దేశం ఏమైనప్పటికీ... పంజాబువాసులు అటు హెూలీనీ, ఇటు హెూళా మొహల్లాను కూడా ఘనంగా జరుపుకుంటారు. ఇంతేనా! గుజరాత్లో హెూలీ సందర్భంగా ఉట్టి కొడతారు, ఒడిషాలో రాధాకృష్ణులను ఊరేగించి వారికి రంగులను అర్పిస్తారు, పశ్చిమబెంగాల్లో దీనిని డోలీ పూర్ణిమ పేరుతో ఓ సంగీతోత్సవంగా నిర్వహిస్తారు. ఇలా చెప్పుకొంటూ పోతే ప్రతి రాష్ట్రంలోనూ హెూలీకి ఒకో ప్రత్యేకత కనిపిస్తుంది. రంగుల ప్రపంచం అన్నా, ఆ ప్రపంచంలో లయబద్ధంగా జీవించడం అన్నా భారతీయులకు ఎంత ఇష్టమో హెూలీ తెలియచేస్తుంటుంది.

## రంగుల ఎంపిక- జాగ్రత్తలు

పూర్వం ఈ పండుగకు ఉపయోగించే రంగులను సంప్రదాయబద్ధంగా తయారుచేసేవారు. ఇవి కళ్ళలోకి పోయినా పెద్దగా హాని కలిగించేవి కావు. అయితే ఇప్పుడు లభించే రంగుల్లో హానికరమైన రసాయనాలు, విషపూరితమైన పదార్థాలు కలుపుతున్నారు. ఇవి శరీరం మీద పడి వెంటనే చర్మం ఎర్రబారడం, దద్దుర్లు రావడం, తిమ్మిరి తదితర బాధలు కలుగుతున్నాయి. ఈ రంగులు కళ్ళలో పడితే పాక్షికంగా లేదా శాశ్వతంగా కంటిచూపు పోయే ప్రమాదం ఉంది. అందుకే రంగుల ఎంపిక విషయంలో కొద్దిపాటి జాగ్రత్తలు పాటించాలి. ఆనందానికి ప్రతీకగా జరుపుకునే హెూలీ విషాదం కాకుండా కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మంచిది. రంగులు చల్లుకుంటూ వాహనాలమీద స్పీడుగా వెళ్ళడం మంచిది కాదు. అదేవిధంగా రోడ్డుమీద కనిపించే అపరిచితులపై కూడా రంగులు చల్లకూడదు. రంగులు పూయించుకోవడం అంటే కొందరు ఇష్టపడరు. అలాంటి వారి జోలికి వెళ్ళకూడదు. వారికి బలవంతంగా రంగులు పూసే కార్యక్రమానికి స్వస్తి పలకండి. వయోవృద్ధులు, పేషంట్ల మీద రంగులు చల్లడానికి ప్రయత్నించకండి. అలాగే ఐదు సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లల మీద కూడా రంగులు చల్లకూడదు.





# ఐపీఎల్‌తోనే నాకు గుర్తింపు

- ఐపీఎల్ లేకుంటే బరోడాలోనే ఉండేవాడినని ఎమోషనల్
- ఎక్స్ వేదికగా హార్దిక్ పాండ్యా వీడియో షేర్

ఐపీఎల్ 2024లో నేడు (ఆదివారం) మరో ఉత్కంఠ భరితమైన మ్యాచ్ జరగనుంది. అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ తలపడబోతున్నాయి. ఈ ఏడాది టోర్నీలో ఇరు జట్లకు ఇదే తొలి మ్యాచ్ కానుంది. ఈ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ నయా కెప్టెన్ హార్దిక్ పాండ్యా సోషల్ మీడియా వేదికగా ఆసక్తికరంగా స్పందించాడు. 10వ ఐపీఎల్ సీజన్ ఆడుతున్న సందర్భంగా నా ఎదుగుదల, నా ప్రయాణంలో దక్కిన ప్రతిదానికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎల్లప్పుడూ నా హృదయంలో ఉండే జట్టులోకి తిరిగి వచ్చినందుకు ధన్యవాదాలు అని హార్దిక్ పాండ్యా పేర్కొన్నాడు. ఐపీఎల్ తనకు అన్నీ ఇచ్చిందని, ఐపీఎల్ తనకు గుర్తింపు ఇచ్చిందని అన్నాడు.ఐపీఎల్ లేకుంటే తాను బరోడాలోనే ఉండేవాడినని, హార్దిక్ పాండ్యా ఇలా ఉండేవాడు కాదని వ్యాఖ్యానించాడు. మరో హార్దిక్ ఎవరో జట్టులో ఉండేవాడని ముంబై కెప్టెన్ అన్నాడు. ఈ మేరకు ఎక్స్‌లో ఆసక్తికర వీడియోను షేర్ చేశాడు. కాగా ప్రస్తుతం టీమిండియా స్టార్ ఆల్ రౌండర్గా హార్దిక్ పాండ్యా ఐపీఎల్ ద్వారా వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. 2015లో కేవలం రూ.10 లక్షలతో ముంబై ఇండియన్స్ కొనుగోలు చేసింది.

# రాజస్థాన్ ఘన విజయం

## పూరన్ పోరాటం వృథా..





ఐపీఎల్ 17వ సీజన్లో రాజస్థాన్ రాయల్స్ ఘనంగా బోణీ కొట్టింది. జైపూర్ వేదికగా ఆదివారం లక్నో సూపర్ జెయింట్స్తో జరిగిన మ్యాచ్లో రాజస్థాన్ 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆర్ఆర్ ఆల్రౌండ్ షోతో అదరగొట్టింది. తొలుత రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 193 పరుగులు చేసింది. సంజు శాంసన్ (82; 52 బంతుల్లో) సూపర్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. రియాన్ పరాగ్ (43; 29 బంతుల్లో) ఆకట్టుకున్నాడు. యశస్వీ జైస్వాల్ (24; 12 బంతుల్లో), ధ్రువ్ జురెల్ (20; 12 బంతుల్లో) ఫర్వాలేదనిపించారు. అనంతరం ఛేదనకు దిగిన లక్నో సూపర్ జెయింట్స్ 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 173 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (64; 41 బంతుల్లో) , కేఎల్ రాహుల్ (58; 44 బంతుల్లో) పోరాడారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్కు శుభారంభం దక్కలేదు. 11 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ట్రెంట్ బౌల్ట్ (2/35), బర్గర్ ధాటికి డికాక్ (4; 5 బంతుల్లో), దేవదత్ పడిక్కల్ (0; 3 బంతుల్లో), ఆయుష్ బదోని (1; 5 బంతుల్లో) వరుసగా పెవిలియన్కు చేరారు. దీపక్ హుడా (26; 13 బంతుల్లో) దూకుడుగా ఆడటంతో లక్నో పవర్ప్లేలో 47 పరుగులు చేసింది. కానీ దీపక్ ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన పూరన్తో కలిసి రాహుల్ జాగ్రత్తగా ఆడటంతో లక్నో 10 ఓవర్లకు 76/4 స్కోరు మాత్రమే చేసింది. అనంతరం రాహుల్, పూరన్ పూనకం వచ్చినట్లు విరుచుకుపడ్డారు. తర్వాత మూడు ఓవర్లలో 46 పరుగులు సాధించి మ్యాచ్ను తమ వైపుకు లాకున్నారు. ఈ క్రమంలో కేఎల్ రాహుల్ 35



బంతుల్లో 50 హాఫ్ సెంచరీ సాధించాడు. అయితే సందీప్ శర్మ రాజస్థాన్ రాయల్స్ను తిరిగి పోటీలోకి తెచ్చాడు. కట్టుదిట్టంగా బౌలింగ్ చేస్తూ రాహుల్ను 17వ ఓవర్లో ఔట్ చేశాడు. మరోవైపు పూరన్ తన పోరాటం కొనసాగించాడు. 30 బంతుల్లో అర్ధశతకాన్ని బాదాడు. కానీ జట్టును విజయతీరాలకు చేర్చలేకపోయాడు.

**శాంసన్ మాస్ ఇన్నింగ్స్:** అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన రాజస్థాన్ రాయల్స్కు శుభారంభం దక్కలేదు. జోస్ బట్లర్ (11; 9 బంతుల్లో) ఆదిలోనే ఔటయ్యాడు. కేఎల్ రాహుల్ సూపర్ డైవ్ క్యాచ్కు వెనుదిరిగాడు. వికెట్ పడినా రాజస్థాన్ దూకుడుగానే బ్యాటింగ్ చేసింది. వన్డౌన్లో వచ్చిన శాంసన్తో కలిసి యశస్వీ జైస్వాల్ (24; 12 బంతుల్లో) బౌండరీల మోత మోగించాడు.

అయిదో ఓవర్లో జైస్వాల్ ఔటైనప్పటికీ ఆర్ఆర్ పవర్ప్లేలో 54 పరుగులు చేసింది. కాగా, నాలుగో స్థానంలో వచ్చిన రియాన్ పరాగ్ తో కలిసి శాంసన్ ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. నాలుగో వికెట్కు 93 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ క్రమంలో 33 బంతుల్లో శాంసన్ హాఫ్ సెంచరీ సాధించాడు. శాంసన్కు తోడుగా రియాన్ కూడా దూకుడు పెంచడంతో పరుగులు పోటెత్తాయి. అయితే భారీ షాట్ ఆడటానికి ప్రయత్నించి పరాగ్ ఔటయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన హెట్మెయిర్ (5; 7 బంతుల్లో)ను కూడా లక్నో వెంటనే ఔట్ చేసి తిరిగి పోటీలోకి వచ్చింది. కానీ యువ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ (20; 12 బంతుల్లో)తో కలిసి సంజు శాంసన్ స్కోరు బోర్డు ముందుకు నడిపించాడు. శాంసన్ మూడు ఫోర్లు, ఆరు సిక్సర్లు బాదాడు. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లలో నవీనుల్ హక్ రెండు వికెట్లు, మోహ్సిన్, రవి బిష్ణోయ్ ఒక్క వికెట్ తీశారు. కృనాల్ పాండ్య నాలుగు ఓవర్లు వేసి 19 పరుగులే ఇచ్చాడు.



## చరిత్ర సృష్టించిన సంజూ శాంసన్

రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలోనే వరుసగా ఐదు సీజన్లలో ఓపెనింగ్ మ్యాచ్ల్లో 50 ప్లస్ రన్స్ చేసిన తొలి బ్యాటర్గా నిలిచాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా ఆదివారం లక్నో సూపర్ జెయింట్స్తో జరిగిన మ్యాచ్లో సంజూ శాంసన్ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్లో విధ్వంసకర బ్యాటింగ్తో చెలరేగిన సంజూ శాంసన్(52 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్లతో 82 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు. 2020 నుంచి సంజూ శాంసన్ ప్రతీ సీజన్ తొలి మ్యాచ్లో 50 ప్లస్ రన్స్ చేశాడు. ఐపీఎల్ 2020 సీజన్ తొలి మ్యాచ్లో 74 పరుగులు చేసిన సంజూ శాంసన్..

2021 ఫస్ట్ మ్యాచ్లో(119) సెంచరీ నమోదు చేశాడు. ఐపీఎల్ 2022 సీజన్ తొలి మ్యాచ్లో 55, ఐపీఎల్ 2023 సీజన్లో 55 రన్స్, తాజా సీజన్లో 82 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఐపీఎల్ చరిత్రలోనే మరే బ్యాటర్ కూడా ఈ ఫీట్ సాధించలేదు. లక్నో సూపర్ జెయింట్స్తో మ్యాచ్లో సంజూ శాంసన్ సూపర్ బ్యాటింగ్తో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 193 పరుగులు చేసింది. రియాన్ పరాగ్( 29 బంతుల్లో ఫోర్, 3 సిక్స్లతో 43) పర్వాలేదనిపించాడు. లక్నో బౌలర్లలో మోహసిన్ ఖాన్, రవి బిష్ణోయ్ తలో వికెట్ తీయగా.. నవీన్ ఉల్ హక్ రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన లక్నో సూపర్ జెయింట్స్ 12 ఓవర్లలో 4 వికెట్లకు 102 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్, నికోలస్ పూరన్ పోరాడుతున్నారు.

# రూ. 24.75 కోట్ల ఆటగాడి చెత్త రికార్డ్!



కోల్కతా నైట్రైడర్స్ స్టార్ పేసర్, ఆస్ట్రేలియా క్రికెటర్ మిచెల్ స్టార్క్ చెత్త రికార్డ్ నమోదు చేశాడు. ఐపీఎల్ చరిత్రలోనే రూ. 24.75 కోట్ల అత్యధిక ధర పలికిన ఈ ఆసీస్ స్టార్.. తొలి మ్యాచ్లోనే తీవ్రంగా నిరాశ పరిచాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా సన్రైజర్స్ హైదరాబాద్తో శనివారం జరిగిన మ్యాచ్లో 4 ఓవర్లు బౌలింగ్ చేసిన స్టార్క్.. ఒక్క వికెట్ కూడా తీయకుండా 53 పరుగులు సమర్పించుకున్నాడు.

ఐపీఎల్ చరిత్రలోనే మిచెల్ స్టార్క్.. ఓ స్పెల్లో 50 ప్లస్ రన్స్ ఇచ్చుకోవడం ఇదే తొలిసారి. తొలి మూడు ఓవర్లలో 27 పరుగులే ఇచ్చిన స్టార్క్..తన ఆఖరి ఓవర్లో హెన్రీచ్ క్లాసెన్ ధాటికి 26 పరుగులు సమర్పించుకున్నాడు. అతను వేసిన 19వ ఓవర్లో క్లాసెన్ వరుసగా మూడు సిక్సు బాదాడు. షెహ్బాజ్ అహ్మద్ మరో సిక్సర్ బాదగా.. స్టార్క్ ఓ వైడ్ వేసాడు. క్లాసెన్ ఓ సింగిల్ తీయడంతో ఈ ఓవర్లో మొత్తం 26 పరుగులు వచ్చాయి.

చివరి ఓవర్లో హర్షిత్ రాణా కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో కేకేఆర్ 4 పరుగులతో విజయం సాధించింది. లేకుంటే ఈ మ్యాచ్లో సన్రైజర్స్ గెలిచి ఉంటే స్టార్క్ మరిన్ని విమర్శలు ఎదుర్కొనేవాడు. అతని వల్లే కేకేఆర్ ఓడిపోయిందనే అప్రతిష్టను మూటగట్టుకునేవాడు. ఆఖరి ఓవర్లో హర్షిత్ రాణా.. కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి షెహ్బాజ్ అహ్మద్తో పాటు క్లాసెన్ను ఔట్ చేయడంతో కేకేఆర్ చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్లో హెన్రీచ్ క్లాసెన్(29 బంతుల్లో 8 సిక్సతో 63) కనబర్చిన అసాధారణ పోరాటం వృాఎథా అయ్యింది.

# సన్‌రైజర్స్ ఓటమికి కారణం హర్షిత్

కోల్కతా నైట్ రైడర్స్తో జరిగిన మ్యాచ్లో సన్రైజర్స్ ఓటమికి గల కారణాలను దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ విశ్లేషించాడు. ట్విటర్ వేదికగా తన అభిప్రాయాలు వెల్లడించాడు. ఆఖరి బంతి వరకు హోరాహోరీగా సాగిన ఎస్ఆర్హెచ్-కేకేఆర్ మ్యాచ్ను ఆస్వాదించినట్లు తెలిపాడు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా శనివారం జరిగిన మ్యాచ్లో హైదరాబాద్పై కోల్కతా నాలుగు పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 208 పరుగులు చేసింది. రసెల్ (64; 25 బంతుల్లో) మూడు ఫోర్లు, ఏడు సిక్సర్లతో విధ్వంసం సృష్టించాడు. సాల్ట్ (54; 40 బంతుల్లో) అర్ధశతకం సాధించాడు. రింకూ సింగ్ (23; 15 బంతుల్లో) ఫర్వాలేదనిపించాడు. అయితే ఓ దశలో కోల్కతా 14 ఓవర్లకు 119/6 స్కోరు మాత్రమే సాధించింది. కానీ ఆ తర్వాత రసెల్ తన ఊచకోతతో ఇన్నింగ్స్ స్వరూపాన్ని మార్చాడు. అనంతరం ఛేదనలో సన్రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో ఏడు వికెట్లు



కోల్పోయి 204 పరుగులు చేసింది. హెన్రిచ్ క్లాసెన్ (63; 29 బంతుల్లో) గొప్ప పోరాటం వృథాగా మారింది.జోరు మీదున్న క్లాసెన్ను ఆఖరి ఓవర్లో హర్షిత్ రాణా ఔట్ చేసి హైదరాబాద్ను దెబ్బకొట్టాడు. క్లాసెన్ ఊహకు అందకుండా యార్కర్కు బదులుగా హర్షిత్ స్లో డెలివరీని సంధించి సన్రైజర్స్ ఓటమికి కారణమయ్యాడని సచిన్ తెలిపాడు. "రసెల్, క్లాసెన్ అద్భుతమైన బ్యాటింగ్కు మనం సాక్ష్యులుగా నిలిచాం. తొలుత సాల్ట్ ఛార్జ్ను తీసుకున్నాడు. ఆ తర్వాత రసెల్ గొప్ప పవర్ హిట్టింగ్ చేశాడు. మరోవైపు హెన్రిచ్ క్లాసెన్ సన్రైజర్స్ హైదరాబాద్ను విజయతీరాలకు దగ్గరగా చేర్చాడు. కానీ హర్షిత్ రాణా ఆఖరి ఓవర్లో సాహసోపేతమైన బౌలింగ్తో మ్యాచ్ను ముగించాడు. కుదురుకున్న క్లాసెన్కు, ఆ దశలో యార్కర్కు బదులుగా స్లో బంతిని విసిరాడు. ఇది క్లాసెన్కు ఆశ్చర్యం కలిగించి ఉండవచ్చు" అని సచిన్ ట్వీట్ చేశాడు. చివరి ఓవర్లో ఎస్ఆర్హెచ్కు 13 పరుగులు అవసరమవ్వగా తొలి బంతిని క్లాసెన్ సిక్సర్ బాదాడు. కానీ ఆ తర్వాతి అయిదు బంతుల్లో హర్షిత్ రెండు పరుగులే ఇచ్చి రెండు వికెట్లు తీశాడు.

## 11.50 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన

# అల్జారీ జోసెఫ్‌పై వేటు?

ఐపీఎల్ 2024 సీజన్ను ఓటమితో ప్రారంభించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) మరో ఆసక్తికరపోరుకు సిద్ధమైంది. సొంత మైదానంలో సోమవారం సాయంత్రం జరిగే మ్యాచ్లో పంజాబ్ కింగ్స్తో అమీతుమీ తేల్చుకోనుంది. తమ అభిమానుల సమక్షంలో విజయం సాధించాలని ఫాఫ్ డుప్లెసిస్ సారథ్యంలోని ఆర్సీబీ పట్టుదలతో ఉంది. చెన్నై సూపర్ కింగ్స్తో జరిగిన సీజన్ ఓపెనర్లో ఆర్సీబీ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. పేలవ బ్యాటింగ్తో పాటు చెత్త బౌలింగ్ ఆ జట్టు పతనాన్ని శాసించింది. ఈ క్రమంలోనే టీమ్కాంబినేషన్లో స్వల్ప మార్పులు చేయడంపై ఆర్సీబీ మేనేజ్మెంట్ ఫోకస్ పెట్టింది. తొలి మ్యాచ్లో ఓపెనర్లుగా బరిలోకి దిగిన కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్ శుభారంభం అందించారు.

బ్యాటింగ్లో మార్పుల్లేవ్ : డుప్లెసిస్ ధాటిగా ఆడగా కోహ్లీ యాంకర్ రోల్ పోషించాడు. వేగం పెంచే



క్రమంలో రహానే స్టన్నింగ్ క్యాచ్కు వెనుదిరిగాడు. సొంత మైదానంలోనైనా భారీ ఇన్నింగ్స్ ఆడాలని కోహ్లీ భావిస్తున్నాడు. ఫస్ట్ మ్యాచ్లో రజత్ పటీదార్, గ్లేన్ మ్యాక్స్వెల్ డకౌటయ్యారు. ఈ ఇద్దరి వైఫల్యం ఆర్సీబీ ఓటమిని శాసించింది. బౌలింగ్లో పర్వాలేదనిపించిన కామెరూన్ గ్రీన్.. బ్యాటింగ్లో రాణించాల్సి ఉంది. వికెట్ కీపర్ అనూజ్ రావత్, ఇంపాక్ట్ ప్లేయర్ దినేశ్ కార్తీక్ సంచలన బ్యాటింగ్తో ఆకట్టుకున్నారు. స్పిన్నర్లు కర్ణ్ శర్మ, మయాంక్ దగర్ కూడా పర్వాలేదనిపించారు. కానీ పేసర్లు మహమ్మద్ సిరాజ్, అల్జారీ జోసెఫ్, యశ్ దయాల్లు దారుణంగా విఫలమయ్యారు.

ఒక బౌలర్పై వేటు: వీరికి మరో అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది. అయితే ఆర్సీబీ పిచ్ బ్యాటింగ్కు అనుకూలంగా ఉండనున్న నేపథ్యంలో రూ. 11.50 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన అల్జారీ జోసెఫ్ స్థానంలో లాకీ ఫెర్గూసన్ లేదా రీస్ టోప్లీని బరిలోకి దించే అవకాశం ఉంది. ఈ ఒక్కటి మినహా జట్టులో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చు. యశ్ దయాల్ ఇంపాక్ట్ బౌలర్గా బరిలోకి దిగవచ్చు.

# రస్సెల్ వల్లే గెలవాల్సిన మ్యాచ్ ఓడాం

ఆండ్రూ రస్సెల్ విధ్వంసకర బ్యాటింగ్తో పాటు దురదృష్టం తమ ఓటమిని శాసించిందని సన్రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తెలిపాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా శనివారం కోల్కతా నైట్రైడర్స్తో ఉత్కంఠగా సాగిన మ్యాచ్లో సన్రైజర్స్ హైదరాబాద్ 4 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన కమిన్స్.. బ్యాటింగ్, బౌలింగ్లో మెరుగైన ప్రదర్శన చేసినా.. అదృాఎష్టం కలిసిరాలేదన్నాడు. 'ఇది చాలా క్లోజ్ గేమ్. క్రికెట్లోనే అత్యద్భుతమైన మ్యాచ్. దురదృాఎష్టవశాత్తు ఫలితం మాకు అనుకూలంగా రాలేదు. ఈ మ్యాచ్లో చాలా వరకు మేం అద్భుతంగా బౌలింగ్ చేశాం. కానీ రస్సెల్ తనదైన శైలిలో చెలరేగాడు.

రస్సెల్గా అతను ఏం చేయగలడో అదే చేశాడు. ఓవరాల్గా ఈ మ్యాచ్లో మేం మెరుగైన ప్రదర్శనే చేశాం. మా ప్రణాళికలను కట్టుదిట్టంగా అమలు చేసే ప్రయత్నం చేశాం. కానీ రస్సెల్ వంటి బ్యాటర్కు బౌలింగ్ చేయడం చాలా కష్టం. అతను కొన్ని అద్భుతమైన షాట్స్ ఆడాడు. మేం కూడా కొన్ని మెరుగైన బంతులు వేయాల్సింది. రస్సెల్లా సెటిల్ అయిన బ్యాటర్కు బౌలింగ్ చేయడం క్రికెట్లోనే చాలా కష్టమైన పని. క్లాసెన్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. షెహ్బాజ్ కూడా అతనికి సహకరించాడు. ఈ ఇద్దరూ మా జట్టును విజయం ముంగిట నిలబెట్టారు.



దురదృాఎష్టవశాత్తు మాకు విజయం దక్కలేదు. ఈ మ్యాచ్లో మేం వుంజుకోవాల్సిన అన్ని దశల్లో మెరుగైన ప్రదర్శనే చేశాం. అత్యుత్తమ జట్టు అయిన కేకేఆర్కు వారి సొంత మైదానంలో గట్టి పోటీనిచ్చాం. ఈ మ్యాచ్లో ఓడినా చాలా సానుకూలంశాలు లభించాయి. టాస్ గెలవడం కూడా కలిసొచ్చింది.'అని కమిన్స్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్లో హెన్రీచ్ క్లాసెన్(29 బంతుల్లో 8 సిక్సతో 63) కనబర్చిన అసాధారణ పోరాటం వృాథా అయ్యింది. చివరి ఐదు బంతుల్లో 7 పరుగులు చేయలేకపోయింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన కేకేఆర్.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 208 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఆండ్రూ రస్సెల్(25 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్సతో 64 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్ చెలరేగాడు. అనంతరం సన్రైజర్స్ హైదరాబాద్.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 204 పరుగులే చేసి ఓటమిపాలైంది.

# ఏకేనాపి సువృక్షేణ పుష్పితేన సుగన్ధినా

ఏకేనాపి సువృక్షేణ పుష్పితేన సుగన్ధినా వాసితం తద్వనం సర్వం సువుత్రేణ కులం యథా ఉద్యానవనమంతా అనేక రకాలైన చెట్లతో నిండియున్నప్పటికీ అందులో ఏదేని ఒక చెట్టు సుగంధ సువాసన భరితమైన పుష్పాలతో విరబూసినచో, ఆ సుగంధ సుమనోహరమైన సువాసనలు ఆ వనమంతా వ్యాపించి ఆ పరిసర ప్రాంతమంతటినీ ఆహ్లాదపరచే వాతావరణాన్ని కలుగజేస్తుంది. వనములో ఉన్న జనులకి, వాహ్యాళికి వచ్చిన వారందరికీ కూడా మనోల్లాసాన్ని, ఉత్తేజాన్ని కలగ జేస్తుంది. తెలివితేటలు, సత్ప్రవర్తన, ధర్మ పరాయణత్వము, పరోపకార బుద్ధి కలిగిన సకల విద్యాపారంగతుడు అయినట్టి, సర్వలక్షణ శోభితుడైనట్టి సుపుత్రుడు కలిగినచో ఆ కుటుంబము అంతా ఎంతగా శోభించునో ఎంతగా వృద్ధి చెందునో, ఆ వంశానికి ఎంత పేరు ప్రఖ్యాతులు వస్తాయో అదే విధముగా సుగంధ పరిమళ భరితమైన ఒక్క పుష్పించిన చెట్టు వలన వనమంతా ఆహ్లాద భరితమౌతుంది. ఆ వనములో సంచరించే వారందరికీ మనోల్లాసాన్ని కలిగిస్తుంది.

సినిమా, రెండు సినిమాలతో ఆపేయడం లేదు. వారికి సినిమా తీసే శక్తి ఉంది కాబట్టి వరసగా సినిమాలు చేసేస్తున్నారు. అంటే ఆయా హీరోలు నిర్మాతలుగా వ్యవహరించకపోయినా వారి ఇన్ఫ్లుయెన్స్తో నిర్మాతలు వారి కొడుకులతో సినిమాలు చేస్తున్నారు. అలా వరసగా సినిమాలు చేసి ఆ హీరో ఫేస్ని ప్రేక్షకులకు బాగా అలవాటు చేసేస్తున్నారు., ఈ హీరోలకు బ్యాక్గ్రౌండ్ ఉంది కాబట్టి స్టార్ హీరోలు కాగలిగారు

సినీ పరిశ్రమలో ఒకే కుటుంబం నుంచి చాలా మంది హీరోలు రావడం కొత్తేమి కాదు. సినిమా పరిశ్రమ మొదలు నుంచి ఉన్నదే. ఒకే ఫ్యామిలీ నుంచి హీరోలు వస్తూనే ఉన్నారు. వాళ్ళకి వారసులు వస్తున్నారు. ఎక్కువగా వారసులు అంటే కొడుకులే వస్తారు. ఇప్పటికే చాలా మంది స్టార్ హీరోల కొడుకులు హీరోలుగా వచ్చారు. కాని ఇటీవల అల్లుళ్ళు వారసులుగా వస్తున్నారు. కొంతమంది స్టార్స్ అల్లుళ్ళు ఇప్పటికే ఇండస్ట్రీలో నిలదొక్కుకుంటే మరి కొంతమంది ఇప్పుడిప్పుడే ఎంట్రీ ఇస్తున్నారు.

తెలుగు ఇండస్ట్రీలో ఇప్పటికే చాలా మంది వారసులు ఉన్నారు. హీరోలు, నిర్మాతల తనయులు కూడా ఇప్పుడు హీరోలవుతున్నారు. అయితే అందులో కొందరు ఫుల్ సక్సెస్తో రన్ అవుతుంటే.. కొందరు మాత్రం వెనుకంజులోనే ఉంటున్నారు. సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద బొక్క





బోర్లా పడ్డాయి. ఆకట్టుకునే అందం, ఫిజిక్, నటన ఉన్నా కథల ఎంపిక విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ప్రయత్నాలూ విఫలం అయ్యాయి.

మంచు మోహన్ బాబు నట వారసుడి ఇండస్ట్రీకి పరిచయం అయిన మనోజ్. మనోజ్ బాల్యంలో తన పదోయేటనే మేజర్ చంద్రకాంత్ సినిమాలో నటించాడు. 2004లో దొంగ దొంగది సినిమాతో తెలుగు సినీ ప్రపంచానికి కథానాయకుడిగా పరిచయమయ్యాడు. కెరీర్ స్టార్టింగ్లో మంచి సినిమాలతో ఆకట్టుకున్న తరువాత తన ఫాం కోల్పోయాడు. వరుస ఫ్లాప్లు పలకరించటంతో సినిమాలకు గ్యాప్ ఇచ్చాడు. ఇక ప్రస్తుతం మళ్లీ అదే జోష్తో మంచు మనోజ్ సినిమాల్లో ఎంట్రీ ఇస్తున్నట్లు తెలుస్తోంది.

డైలాగ్కింగ్గా నటుడు సాయి కుమార్కు మంచి పేరుంది. అయితే హీరోగా మాత్రం నిలదొక్కు కోలేక పోయాడు. పోలీస్ స్టోరీ మినహా సాయి కుమార్కు అచ్చొచ్చిన సినిమాలేవీ లేవు. దీంతో క్యారెక్టర్ ఆర్టిస్టా సెటిలయి పోయాడు. తన కోరిక ఎలాగూ తీరలేదు కాబట్టి తన కొడుకు ఆదిని హీరోగా నిలబెట్టి గర్వ పడాలని ఆశ పడ్డాడు. హీరోగా తీర్చి దిద్దాడు. అనుకున్నట్లుగానే ఆది 'ప్రేమ కావాలి సినిమాలో అదర గొట్టాడు. ఆ సినిమా మంచి విజయం సాధించినా ఆదికి మాత్రం మళ్లీ సినిమా అవకాశాలు రావడం లేదు.



టాలెంట్ ఉన్నప్పటికీ ఆది అగ్రహీరో కొడుకు కాక పోవడమే ఇందుకు కారణం సినిమా హిట్టయినా పెద్దగా డబ్బులు రావనేది నిర్మాతల ఆలోచన కాబోలు. ఈ విషయం గమనించిన సాయికుమార్ స్వయంగా రంగంలోకి దిగి ఆదికి అవకాశాలు వెతికి పెట్టే పనిలో పడ్డాడు. ఇండ్రస్ట్రీలో అందరితో పరిచయాలు ఉండ టంతో ప్రతి ఒక్కరికి కలిసి ఆదికి అవకాశం ఇప్పించాలని అడుగు తున్నాడట. పాపం సాయి కుమార్ తన కెరీర్ ను డెవలప్ చేసుకోవడానికి కూడా ఇలాంటి పడరాని పాట్లు పడలేదేమో..?



తొలి సినిమా నుంచి స్టార్ డైరెక్టర్ల డైరెక్షన్ లో నటించేలా జాగ్రత్తలు తీసుకుంటూ ఆ సినిమాల కథ, కథనం విషయంలో నాగ్ జాగ్రత్తలు తీసుకుని ఉంటే చైతన్య, అఖిల్ లకు



ఈపాటికి పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు వచ్చేదని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. నాగచైతన్య, అఖిల్ ఖాతాలలో ఇప్పటికీ సరైన ఇండస్ట్రీ హిట్ లేదు. కెరీర్ పరంగా మంచి సక్సెస్ ను అందుకోవడం కోసం ఈ హీరోలు పడుతున్న కష్టం అంతాఇంతా కాదు. నాగ్ ఇప్పటికైనా కొడుకుల కెరీర్ పై ఫోకస్ పెట్టాల్సి ఉంది. చాలామంది యంగ్ హీరోలు వరుస విజయాలు అందుకుంటుండగా నాగచైతన్య, అఖిల్ లకు మాత్రం తమ స్థాయికి తగ్గ విజయాలు దక్కడం లేదు.



చాన్నాళ్లుగా బ్రేక్ కోసం ప్రయత్నిస్తున్నాడు బ్రహ్మానందం తనయుడు రాజా గౌతమ్. కానీ ఇప్పటివరకు సరైన విజయం అందుకో లేకపోయాడు. కనీసం నలుగురు గుర్తించే సినిమా కూడా చేయలేకపోయాడు. దీంతో బాగా సినిమాలు తగ్గించి చేసిన ఈ నటుడు, ఇప్పుడు మరో ప్రయత్నం చేస్తున్నాడు.



వారసత్వం వారసులకి సత్తువ నిస్తోందెమో కాని వారిని సినీ ప రి శ్ర మ ం అదరించాలంటే వారి స్వయంకృాఎషి కూడా అవసరం. నటనా నైపుణ్యం కమర్షియల్ సినిమాని కావల్సిన మెళుకువలు నేర్చుకుంటూ తమని తాము న టు లు గా నిరూపించుకోవాలి. కష్టపడి పనిచేయ్యాలి. వారి కంటూ గుర్తింపు తెచ్చుకోవాలి. అలా గుర్తింపు తెచ్చుకున్న రాంచరణ్, మహేష్ బాబు, అల్లు అర్జున్, ఎన్టీఆర్, పాన్ ఇండియా స్థాయిలో అంతర్జాతీయ వేదికలపైన మెరుస్తున్నారు మన్ననపొందుతున్నారు.

## దర్శకుడికి షాక్ ఇచ్చిన బన్నీ



అల్లు అర్జున్ ప్రస్తుతం చేస్తున్న పుష్ప 2 తర్వాత అట్లీ దర్శకత్వంలో ఒక సినిమా చేయబోతున్నట్లుగా వార్తలు వచ్చాయి. మెగా కాంపౌండ్ నుంచి కూడా అట్లీ సినిమా గురించిన వార్తలు వచ్చాయి. ఈ ఏడాది చివర్లో ప్రారంభం అవ్వాల్సిన అల్లు అర్జున్ – అట్లీ సినిమా ఎప్పుడు ఉంటుంది అనే విషయంలో క్లారిటీ లేకుండా ఉంది. ఇటీవల అల్లు అర్జున్ ను కలిసి అట్లీ కథ చెప్పడం జరిగిందట. ఆ కథను బన్నీ సున్నితంగా తిరస్కరించి మరో కథ తో రావాలని చెప్పాడట. దాదాపు మూడు నెలల పాటు వర్క్ చేసి రెడీ చేసిన కథ ను అల్లు అర్జున్ వద్దు అనడంతో అట్లీ డైలమాలో పడ్డాడు. ఎలాంటి కథను బన్నీకి రాయాలో అర్థం కాక అట్లీ జుట్టు పీక్కుంటున్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. మరో వైపు పుష్ప 2 సినిమా తో పాటు పుష్ప 3 పై బన్నీ చాలా సీరియస్ గా ఉన్నాడు. మూడో పార్ట్ కూడా పూర్తి అయిన తర్వాతే ఇతర సినిమాల గురించి ఆలోచిస్తే బాగుంటుందని బన్నీ భావిస్తున్నాడనే ప్రచారం కూడా జరుగుతోంది. బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ తో జవాన్ సినిమాను రూపొందించి వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించిన అట్లీ కథను తిరష్కరించిన అల్లు అర్జున్ తన తదుపరి సినిమాను ఎవరితో చేస్తాడా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆ మధ్య సందీప్ వంగ తో పాటు త్రివిక్రమ్ సినిమా లను బన్నీ ప్రకటించాడు.



## చిరుత బ్యూటీ ఎంపీగా పోటీ

రానున్న లోక్సభ ఎన్నికలు గ్లామర్ రంగు పులుముకుంటున్నాయి. తాజా సమాచారం మేరకు 'చిరుత' బ్యూటీ నేహా శర్మ రాజకీయాల్లోకి ప్రవేశించే అవకాశం ఉందని మీడియాలో కథనాలొచ్చాయి. ఆ మేరకు నేహా శర్మ తండ్రి కాంగ్రెస్ నాయకుడు అజయ్ శర్మ ఒక సమావేశంలో తన కుమార్తె రాజకీయారంగేటన్ని కన్ఫామ్ చేసారు. బీహార్లో భాగల్పూర్ ఎమ్మెల్యే శర్మ మాట్లాడుతూ–"మహాఘట్బంధన్ సీట్ల పంపకంపై చర్చల తర్వాత తమ పార్టీ ఈ స్థానం నుండి పోటీ చేస్తే, తన కుమార్తెకు ఈ నియోజకవర్గం నుండి టిక్కెట్ వచ్చే అవకాశం ఉంద"ని అన్నారు. "కాంగ్రెస్కి భాగల్పూర్ నియోజకవర్గం కావాలి.. అది మా కంచుకోట.. సీట్ల పంపకాల ఏర్పాటుపై చర్చలు జరుగుతున్నాయి. మాకు ఈ సీటు వస్తే, ఎవరు పోటీ చేయాలనేది పార్టీ హైకమాండ్పై ఆధారపడి ఉంది. పార్టీ నన్ను అడిగితే నేను పోటీ చేస్తాను లేదా బహుశా నా కుమార్తె నేహా శర్మ ఈ నియోజకవర్గం నుండి పోటీ చేయవచ్చు. వేచి చూడాల్సిందే" అని ఎమ్మెల్యే అజయ్ శర్మ అన్నారు. ఎన్డిఎతో పోరాడే భారత కూటమి అవకాశాలపైనా, కాంగ్రెస్ విజయంపైనా తనకు నమ్మకం ఉందని బీహార్లో బిజెపిని తుడిచిపెడతామని శర్మ అన్నారు. బీహార్లో భారత కూటమి సీట్ల పంపకాల ప్రకటన ఈ వారంలో ఉంటుందని రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు, బీహార్ మాజీ ఉప ముఖ్య మంత్రి తేజస్వి యాదవ్ అన్నారు. ముంబైలో జరిగిన ఆప్ ఇండియా బ్లాక్ ర్యాలీకి హాజరైన తర్వాత మార్చి 18న పాట్నాకు తిరిగి వచ్చిన యాదవ్, మహాగత్బంధన్ మిత్రపక్షాల మధ్య సీట్ల పంపకం కొన్ని రోజుల్లో నిర్ణయమవుతుందని చెప్పారు.



ఆయేషాఖాన్

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.